# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,157 | పేజీలు -12 | ఆదివారం - 05 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## పర్యావరణ పరిరక్షణ దిశగా

# అభివృద్ధి చేస్తాం

### ప్రపంచానికి సరితూగే విధానాలు.. మానవ వనరులే బలం

- ★ భారత్‌లో పత్తి ఉత్పత్తి, నాణ్యతలో అగ్రగామిగా తెలంగాణ
- ★ 2047 నాటికి దక్షిణాసియా వస్త్ర పరిశ్రమ రాజధానిగా తెలంగాణ
- ★ ఇక్కడ వస్త్రోత్పత్తి పరిశ్రమ కాదు.. మనకు ఒక జీవనాధారం



హైదరాబాద్: 'భారత్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పత్తి ఉత్పత్తి, నాణ్యతలోనూ తెలంగాణ అగ్రగామిగా ఉంది. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ప్రపంచస్థాయిలో పేరొందిన సంస్థలు దుస్తుల తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేశాయి. నైపుణ్యం, సంకల్పం, అత్యుత్తమ మానవ వనరులు, ప్రపంచానికి సరితూగే విధానాలతోపాటు వస్త్ర పరిశ్రమపై తెలంగాణకు దూరదృష్టి కూడా ఉంది. తెలంగాణ పత్తి చేల నుంచి లండన్, న్యూయార్క్, పారిస్, మిలాన్, టోక్యో, దుబాయ్ ఫ్యాషన్ షోల వరకు అనేక అంశాల్లో మేం కలిసి పనిచేస్తున్నాం.


హైదరాబాద్ భారతదేశానికి మాత్రమే కాదు..ప్రపంచానికి కూడా సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతూ హాలీవుడ్ స్థాయికి చేరింది. టాలీవుడ్, బాలీవుడ్ ఇప్పటికే హైదరాబాద్‌ను తమ నిర్మాణ కేంద్రంగా ఉపయోగిస్తున్నాయి. సినిమా రంగం ద్వారా కూడా ఫ్యాషన్ రంగాన్ని ప్రోత్సహిస్తాం. పెట్టుబడులతో వచ్చే వారికి మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, ఇతర మిగతా.. 2లో



2లో

## కర్ణాటకలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.. సైనిక్ స్కూల్ ప్రారంభం..

- తెలుగువారికి అండగా ఉంటామన్న లోకేశ్
- ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.. తెలుగు వారికి అండగా ఉంటామని భరోసా
- 'చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన క్లిష్ట సమయంలో సింధనూరు, రాయచూర్‌లోని తెలుగు ప్రజలు మాకు అండగా నిలిచారు
- మీ రుణం తీర్చుకునేందుకే ఇక్కడికి వచ్చాను. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుంది"



2లో

## 28 జిల్లాలతో ఏపీ కొత్త మ్యాప్...!

- గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఏపీ, వైఎస్ జగన్ హయాంలో 26 జిల్లాలుగా మారింది
- పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర పటంలో మార్పులు చేసిన ప్రభుత్వం
- 28 జిల్లాలతో కూడిన నూతన మ్యాప్‌ను ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ అధికారికంగా విడుదల
- ఈ మ్యాప్‌లో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం
- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం



2లో

## అబద్దాలు చెప్పడంలో రేవంత్‌కు ఆస్కార్: బండి సంజయ్

- తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని స్పష్టం
- ఆరు గ్యారంటీలపై చర్చలు సిద్ధమా అని బండి సంజయ్ సవాల్
- 'సెంట్రల్ యూనివర్సిటీలో అరాచకం చేశారు
- అలా ఇక్కడ చేయవద్దు. నెమళ్లు, పక్షులు, ఉన్నాయి పర్యావరణాన్ని రక్షించాలి

## బీఆర్ఎస్‌దే విజయం..

### క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా

- మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా
- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీఆర్ఎస్ కైవసం
- క్యాతనపల్లి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ దూరంగా ఉంది
- బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు




మంచిర్యాల: తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఘన విజయం దక్కింది. మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగిరింది. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. మిగతా.. 2లో

## టెక్ దిగ్గజ సంస్థ 'డెల్'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన ఇరాన్





2లో

- ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్ కార్ప్ ఈ మేరకు సంచలన ప్రకటన విడుదల
- అమెరికా ఐటీ సంస్థలు ఆ దేశానికి గూఢచారులుగా పనిచేస్తున్నాయి

## గీత దాటితే సస్పెన్షన్ తప్పదు

### ఎమ్మెల్యే అరవిందబాబుపై చంద్రబాబు సీరియస్


- రాజకీయాల్లో సుదీర్ఘ కాలం ఉండాలనుకుంటున్నారా? లేక ఒక్కసారే ఎమ్మెల్యేలుగా మిగిలిపోవాలనుకుంటున్నారా? మీరే తేల్చుకోవాలి" అంటూ వార్నింగ్
- ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు
- మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత కార్యాలయాల నుంచి ఫోన్లు వచ్చినా ఎమ్మెల్యే తన పంతం వీడకపోవడం చర్చనీయాంశమైంది
- వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ గౌరవాన్ని పణంగా పెట్టేది లేదు



అమరావతి: పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యవహారశైలిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. మిగతా.. 2లో

## చంద్రుడికి చేరువగా ఆర్టెమిస్-2..

### భూమి అద్భుత చిత్రాలు పంపిన వ్యోమగాములు



- సుమారు 50 ఏళ్ల తర్వాత తొలిసారిగా చంద్రుడి వైపు వెళుతున్న వ్యోమగాములు
- నాసా విడుదల చేసిన చిత్రాలలో ఓరియన్ క్యాప్సూల్ కిటికీ నుంచి వంపు తిరిగిన భూమి అంచు
- చిత్రంలో తెల్లటి మేఘాలతో కప్పబడిన సముద్రాలు, ఆకుపచ్చని అరోరాతో మెరుస్తున్న పూర్తి భూగోళం అద్భుతం

## ఉత్తరాది విద్యార్థులు తమిళం, తెలుగు నేర్చుకుంటారా?

### కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ

- : కేంద్రాన్ని ప్రశ్నించిన సీఎం స్టాలిన్
- 2026-27 విద్యా సంవత్సరం నుంచి 6వ తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానాన్ని అమలు చేయాలి
- ఇది రాజకీయ ప్రేరేపిత చర్య అని, దేశ భాషా వైవిధ్యానికి తూట్లు పొడిచే ప్రయత్నం
- "ఇది సాధారణ విద్యా సంస్కరణ కాదు. భారతీయ భాషలను ప్రోత్సహిస్తున్నామనే ముసుగులో హిందీని రుద్దేందుకు జరుగుతున్న ఆందోళనకర ప్రయత్నం



తమిళనాడు: కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి 6వ తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానాన్ని అమలు చేయాలన్న ప్రతిపాదనపై ఆయన మండిపడ్డారు. మిగతా.. 2లో

## భారత్‌కు రావాల్సిన ఇరాన్ ఆయిల్ ట్యాంకర్ చైనాకు... క్లారిటీ ఇచ్చిన కేంద్రం



2లో

- చైనాకు మళ్లిందనే వార్తా కథనాలు, సోషల్ మీడియా పోస్టులు వాస్తవ విరుద్ధం"
- భారత్ 40కి పైగా దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది

## అమరావతి పనుల్లో వేగం పెంచండి..

# గడువులో రాజీ లేదు

### "రాజధాని నిర్మాణం అనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్ కాదు

- ★ ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉండొచ్చు, కానీ ఒక రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు"
- ★ రూ.57,821 కోట్ల విలువైన పనుల పురోగతిని ముఖ్యమంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు
- ★ ప్రస్తుతం రాజధానిలో 20 వేల మంది కార్మికులు, నిపుణులు
- ★ ఈ బృహత్కార్యంలో పాలుపంచుకుంటున్న మీరంతా చరిత్రలో భాగస్వాములు అవుతున్నారు



అమరావతి: అమరావతి రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో రాజధాని నిర్మాణ పనులపై మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ మిగతా.. 2లో



2లో

## హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి హెలికాప్టర్ యాత్ర.. 9 నుంచి ప్రారంభం

- సోమశిల మీదుగా సాగే ఈ యాత్రలో కృష్ణానది, నల్లమల అడవుల అందాలను గగనతలం నుంచి వీక్షించే అద్భుత అవకాశం
- సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణ పర్యాటక శాఖ ప్రణాళికలు సిద్ధం
- ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో భాగంగానే ఈ హెలీ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు
- బెల్-407 మోడల్ హెలికాప్టర్‌ను ఈ యాత్ర కోసం వినియోగించనున్నారు

## భారత్‌కు రావాల్సిన ఇరాన్ ఆయిల్ ట్యాంకర్ చైనాకు... క్లారిటీ ఇచ్చిన కేంద్రం

ఢిల్లీ: భారత్‌కు రావాల్సిన ఇరాన్ ముడి చమురు నౌక ఒకటి చెల్లింపుల సమస్యల కారణంగా చైనాకు మళ్లిందంటూ మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేలా ఉందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖఒక ప్రకటనలో స్పష్టం చేసింది. "భారత్‌లోని వాడినార్‌కు రావాల్సిన ఇరాన్ ముడి చమురు నౌక 'చెల్లింపు సమస్యల' కారణంగా చైనాకు మళ్లిందనే వార్తా కథనాలు, సోషల్ మీడియా పోస్టులు వాస్తవ విరుద్ధం" అని మంత్రిత్వ శాఖ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. భారత్ 40కి పైగా దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటుందని, వాణిజ్యపరమైన అవసరాలను బట్టి ఏ దేశం నుంచైనా చమురును కొనుగోలు చేసే పూర్తి స్వేచ్ఛ భారత కంపెనీలకు ఉందని వివరించింది. అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న 'పింగ్ షున్' అనే ఇరాన్ నౌక గుజరాత్‌లోని వాడినార్‌కు బదులుగా చైనాలోని డాంగింగ్‌కు వెళ్లినట్లు షిప్ ట్రాకింగ్ డేటాలో కనిపించడంతో ఈ ఊహాగానాలు మొదలయ్యాయి. చెల్లింపు నిబంధనలు కఠినతరం కావడం వల్లే ఈ మళ్లింపు జరిగి ఉండవచ్చని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అయితే, ఈ వాదనలను కేంద్రం తోసిపుచ్చింది. చమురు వాణిజ్యం ఎలా పనిచేస్తుందో విస్మరించి ఈ ఆరోపణలు చేస్తున్నారని తెలిపింది. "బిల్స్ ఆఫ్ లాడింగ్ (రవాణా పత్రాలు)లో కొన్నిసార్లు సూచనాప్రాయంగా మాత్రమే గమ్యస్థానాలను పేర్కొంటారు. వాణిజ్యపరమైన ప్రయోజనాలు, కార్యాచరణ సౌలభ్యం కోసం సముద్ర ప్రయాణంలో ఉన్న నౌకలు గమ్యస్థానాలను మార్చుకోవడం సాధారణం" అని మంత్రిత్వ శాఖ వివరించింది. ఇదే సమయంలో ఇరాన్ నుంచి ఎల్పీజీ సరఫరాపై వస్తున్న కథనాలను కూడా ప్రభుత్వం ఖండించింది. ఇరాన్‌కు చెందిన 'సీ బర్డ్' అనే నౌక సుమారు 44 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో ఏప్రిల్‌ఈ నెల 2న మంగళూరుకు చేరుకుందని, ప్రస్తుతం సరుకును అన్‌లోడ్ చేస్తోందని ధ్రువీకరించింది. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, రాబోయే నెలలకు అవసరమైన ముడి చమురును ఇరాన్‌తో సహా వివిధ దేశాల నుంచి భారత రిఫైనరీలు ఇప్పటికే భద్రపరుచుకున్నాయని, సరఫరాపై ఎటువంటి ఆందోళన అవసరం లేదని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## టెక్ దిగ్గజ సంస్థ 'డెల్'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన ఇరాన్

ఢిల్లీ: అమెరికాకు చెందిన మల్టీనేషనల్ కంపెనీ డెల్‌ను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్ ఈ మేరకు సంచలన ప్రకటన విడుదల చేస్తూ... అమెరికా ఐటీ సంస్థలు ఆ దేశానికి గూఢచారులుగా పనిచేస్తున్నాయని ఆరోపించింది. ఇరాన్ ప్రకటనపై డెల్ వెంటనే స్పందించింది. తమ ఉద్యోగుల రక్షణే ప్రథమ కర్తవ్యంగా భావిస్తూ అంతర్గత మెమో జారీ చేసింది. ఉద్యోగులెవరూ ఇరాన్ కు వెళ్లవద్దని, అక్కడ ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించింది. ఇరాన్ సంస్థలు లేదా ఆ దేశ వ్యక్తులతో ఎలాంటి ప్రత్యక్ష, పరోక్ష వ్యాపార లావాదేవీలు పెట్టుకోవద్దని కఠిన ఆదేశాలు జారీ చేసింది. కంపెనీ డేటా, నెట్‌వర్క్ భద్రతపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని తన ఐటీ విభాగాలను హెచ్చరించింది. అమెరికా-ఇరాన్ ఘర్షణ ఇప్పుడు క్షిపణుల నుంచి గ్లోబల్ టెక్నాలజీ, ఫైనాన్స్ సంస్థల వైపు మళ్లినట్టుగా కనిపిస్తోంది. అమెరికాకు చెందిన 18 ప్రముఖ కంపెనీలు తమ హిట్ లిస్టులో ఉన్నాయని ఐఆర్జీసీ తన టెలిగ్రామ్ ఛానల్ ద్వారా స్పష్టం చేసింది. ఈ ఐటీ సంస్థలన్నీ అమెరికా నిఘా వర్గాలకు సమాచారాన్ని చేరవేస్తున్నాయని ఆరోపించింది.

## చంద్రుడికి చేరువగా ఆర్టెమిస్-2.. భూమి అద్భుత చిత్రాలు పంపిన వ్యోమగాములు

ఢిల్లీ: అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్-2 యాత్ర విజయవంతంగా సాగుతోంది. సుమారు 50 ఏళ్ల తర్వాత తొలిసారిగా చంద్రుడి వైపు వెళుతున్న వ్యోమగాములు, అంతరిక్షం నుంచి మన భూమికి సంబంధించిన అద్భుతమైన చిత్రాలను పంపించారు. ఓరియన్ క్యాప్సూల్ కిటికీ నుంచి కమాండర్ రీడ్ వైస్‌మన్ ఈ ఫొటోలను తీశారు. నాసా విడుదల చేసిన చిత్రాలలో ఓరియన్ క్యాప్సూల్ కిటికీ నుంచి వంపు తిరిగిన భూమి అంచు స్పష్టంగా కనిపించింది. మరో చిత్రంలో తెల్లటి మేఘాలతో కప్పబడిన సముద్రాలు, ఆకుపచ్చని అరోరాతో మెరుస్తున్న పూర్తి భూగోళం అద్భుతంగా దర్శనమిచ్చింది. భూమిపై రాత్రి, పగలును వేరుచేసే 'టెర్మినేటర్' లైన్‌ను కూడా ఒక ఫొటోలో బంధించారు. "ఈ భూమ్మీద మేల్కొని ఉన్నా, నిద్రిస్తున్నా మనమందరం కలిసి ఈ గ్రహంపైనే ఉన్నాం" అని నాసా ఒక ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. శుక్రవారం నాటికి వ్యోమగాములు భూమి నుంచి 1,80,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించారు. చంద్రుడి సమీప కక్ష్యకు చేరేందుకు మరో 2,40,000 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంది. సోమవారం నాటికి వీరు తమ గమ్యస్థానానికి చేరుకుంటారని అంచనా. ఈ యాత్రలో ముగ్గురు అమెరికన్లు, ఒక కెనడియన్ ఉన్నారు. వీరు చంద్రుడిపై దిగకుండా, దాని చుట్టూ ప్రదక్షిణ చేసి తిరిగి భూమికి రానున్నారు. 1972లో అపోలో-17 తర్వాత చంద్రుడి వద్దకు మనుషులను తీసుకెళుతున్న తొలి యాత్ర ఇదే కావడం విశేషం. మిషన్ సజావుగా సాగుతోందని నాసా ఎక్స్‌ప్లోరేషన్ సిస్టమ్స్ లీడర్ లకీషా హాకిన్స్ తెలిపారు.

## కర్ణాటకలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.. సైనిక్ స్కూల్ ప్రారంభం..

కర్ణాటక: కర్ణాటకలోని రాయచూర్ జిల్లా సింధనూరులో ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పర్యటించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డీ కుమారస్వామి, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌లతో కలిసి ఆయన పలు అభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హోసళ్లీ క్యాంపులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవ వేడుకకు లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులతో కలిసి ఆయన సైనిక్ స్కూల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేశ్‌కు నిర్వాహకులు, స్థానిక తెలుగు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో బసవేశ్వర స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ హాస్టల్ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన లోకేశ్, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులలో ఒకరైన దివంగత డాక్టర్ దండమూడి రాధాకృష్ణ జ్ఞాపకార్థం నిర్మించిన 'డా. రాధాకృష్ణ కళాధామ' ఓపెన్ ఆడిటోరియంను వర్చువల్‌గా ప్రారంభించారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.. తెలుగు వారికి అండగా ఉంటామని భరోసా

అనంతరం సింధనూరు గంగావతి రోడ్డులోని తెలుగు సంఘం కళ్యాణమండపంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రులు కుమారస్వామి, సంజయ్ సేథ్‌లతో కలిసి మంత్రి లోకేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. "చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన క్లిష్ట సమయంలో సింధనూరు, రాయచూర్‌లోని తెలుగు ప్రజలు మాకు అండగా నిలిచారు. మీ రుణం తీర్చుకునేందుకే ఇక్కడికి వచ్చాను. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుంది" అని లోకేశ్ స్పష్టం చేశారు. అనంతరం మంత్రి లోకేశ్‌ను స్థానిక తెలుగు సంఘం నాయకులు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో విశాఖ ఎంపీ శ్రీభరత్, కర్ణాటక మంత్రులు శరణ్ ప్రకాశ్ పాటిల్, శివరాజ్ తంగడగి, ఎన్.ఎస్. బోసురాజు, సింధనూరు ఎమ్మెల్యే హంపనగౌడ బాదర్లీ, శ్రీకృష్ణదేవరాయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ బి.వెంకటరావు, సంస్థ డైరెక్టర్లు, స్థానిక తెలుగు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి హెలికాప్టర్ యాత్ర.. 9 నుంచి ప్రారంభం

హైదరాబాద్: హైదరాబాద్ నుంచి ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీశైలానికి హెలికాప్టర్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణ పర్యాటక శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. సోమశిల మీదుగా సాగే ఈ యాత్రలో కృష్ణానది, నల్లమల అడవుల అందాలను గగనతలం నుంచి వీక్షించే అద్భుత అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థతో కలిసి పర్యాటక శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కొల్లాపూర్ నియోజకవర్గాన్ని ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో భాగంగానే ఈ హెలీ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను ఈ నెల 9వ తేదీ నుంచే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. బెల్-407 మోడల్ హెలికాప్టర్‌ను ఈ యాత్ర కోసం వినియోగించనున్నారు. ఈ పర్యటన కోసం ఒకరోజు, రెండు రోజుల ప్యాకేజీలను రూపొందించినట్లు తెలుస్తోంది. ఒకరోజు ప్యాకేజీలో భాగంగా హైదరాబాద్ నుంచి ఉదయం బయలుదేరి సోమశిల, శ్రీశైలం క్షేత్రాల్లో వీఐపీ దర్శనాలు పూర్తి చేసుకుని సాయంత్రానికి తిరిగి నగరానికి చేరుకుంటారు. రెండు రోజుల ప్యాకేజీలో వసతి, భోజన సౌకర్యాలతో పాటు అన్ని ఆలయాల్లో వీఐపీ దర్శనాలు కల్పించనున్నారు. ఒక రోజు పర్యటనకు రూ. 1.10 లక్షలు, రెండు రోజుల పర్యటనకు రూ. 1.40 లక్షలుగా ధరలు నిర్ణయించారు.

# 28 జిల్లాలతో ఏపీ కొత్త మ్యాప్...!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర పటంలో మార్పులు చేసిన ప్రభుత్వం, రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు 28 జిల్లాలతో కూడిన నూతన మ్యాప్‌ను ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ అధికారికంగా విడుదల చేసింది. ఈ మ్యాప్‌లో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాలను వేరు చేస్తూ మార్కాపురం కేంద్రంగా ఒక జిల్లాను, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో పోలవరం కేంద్రంగా మరో జిల్లాను ఏర్పాటు చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు, అభివృద్ధిని వికేంద్రీకరించే లక్ష్యంతోనే ఈ పునర్విభజన చేపట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఏపీ, వైఎస్ జగన్ హయాంలో 26 జిల్లాలుగా మారింది. తాజాగా ఈ సంఖ్య 28కి చేరింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ, అధికారిక మ్యాప్‌లో అమరావతిని రాజధానిగా చేర్చడం ఈ ప్రకటనలో కీలక పరిణామం.

## అమరావతి పనుల్లో వేగం పెంచండి..

# గడువులో రాజీ లేదు

మొదటి పేజి తరువాయి

మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో ఉన్న రూ.57,821 కోట్ల విలువైన పనుల పురోగతిని ముఖ్యమంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మౌలిక వసతులతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణంపై చర్చించారు. గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన పనులను తిరిగి ప్రారంభించే క్రమంలో ఎదురైన సవాళ్లను, పెరిగిన నిర్మాణ వ్యయాన్ని అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులు అప్పగించిన తీరును అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం రాజధానిలో 20 వేల మంది కార్మికులు, నిపుణులు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... "రాజధాని నిర్మాణం అనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్ కాదు. ఈ బృహత్కార్యంలో పాలుపంచుకుంటున్న మీరంతా చరిత్రలో భాగస్వాములు అవుతున్నారు. ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉండొచ్చు, కానీ ఒక రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు" అని అన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి 'ఫ్యూచర్ సిటీ'గా నిర్మించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని క్షేత్రస్థాయిలో సాకారం చేయాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలదేనని స్పష్టం చేశారు. ప్రతి నిర్మాణ సంస్థ నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు, నెలవారీ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. ఎంత మంది కార్మికులు, ఎంత యంత్ర సామగ్రి అవసరం, ప్రస్తుతం ఎంత వాడుతున్నారనే వివరాలను ఆరా తీశారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పూర్తి చేయాల్సిన పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యత, వ్యయ నియంత్రణ, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక టెక్నాలజీ వినియోగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. పనుల పూర్తి కోసం అవసరమైతే మానవ వనరులను పెంచుకోవాలని, ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేసి ప్రారంభించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## పర్యావరణ పరిరక్షణ దిశగా అభివృద్ధి చేస్తాం

మొదటి పేజి తరువాయి

ఇతర ప్రోత్సాహకాలతోపాటు వేగంగా అనుమతులు మంజూరు చేస్తాం. ప్రపంచాన్ని మార్చగలిగే స్థాయిలో తెలంగాణలో వస్త్రోత్పత్తి పరిశ్రమ వాతావరణాన్ని నిర్మిద్దాం'అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎటెక్స్ కాన్ 2026లో భాగంగా 'రీమేజినింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ గ్లోబల్ టెక్స్‌టైల్స్'పై రూపొందించిన నివేదికను సీఎం రేవంత్ విడుదల చేశారు. సదస్సులో టెక్స్‌టైల్ రంగంలోని తాజా ధోరణులు, సాంకేతిక పరిణామాలు, అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలపై పలు సెషన్లు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. యువత, మహిళలను లక్ష్యంగా చేసుకొని సంప్రదాయ వస్త్రోత్పత్తికి ఆధునికతను జోడించి డిజైన్, కుట్టు పని తదితరాల్లో శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. ప్రపంచానికి ఔషధాలు, వ్యాక్సి న్లు అందిస్తున్న తెలంగాణలో తయారయ్యే దుస్తులను ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ధరించేలా వస్త్ర పరిశ్రమను తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.

హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో శుక్రవారం 'ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్ 2026'(ఎటెక్స్‌కాన్)ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 'శతాబ్దాలుగా కళలు, సంస్కృతి, సాంప్రదాయాల కలబోతగా తెలంగాణ వస్త్ర పరిశ్రమ నిలుస్తోంది. మన జీవన విధానంలో వస్త్ర పరిశ్రమ అంతర్భాగంగా ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచం నలుమూలల నుంచి హైదరాబాద్‌కు వచ్చే వ్యాపారులు ముత్యాలు, వస్త్రాలు కొనుగోలు చేసేవారు. పోచంపల్లి ఇక్కత్ మొదలుగద్వాల చీరలు, వరంగల్ దర్రీలు, నారాయణపేట చేనేత వరకు అనేక రకాలైన వస్త్రోత్పత్తుల్లో తెలంగాణకు ఎంతో పేరు ఉంది'అని సీఎం పేర్కొన్నారు.

# గీత దాటితే సస్పెన్షన్ తప్పదు

మొదటి పేజి తరువాయి

వివరాల్లోకి వెళితే... నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు పల్నాడు ఎస్పీ కార్యాలయంలో దాదాపు 10 గంటల పాటు బైఠాయించడం వివాదానికి కేంద్రబిందువైంది. జిల్లా పోలీస్ సెల్ న్యాయ సలహాదారుగా తాను సిఫారసు చేసిన రామినేని ప్రసాద్ పేరును ఎందుకు ఆమోదించలేదని ఎస్పీ బి.కృష్ణారావును అరవిందబాబు నిలదీశారు. ఎస్పీ వివరణ ఇచ్చినా వినకుండా, నియామక ఉత్తర్వుల కాపీ చేతికి వచ్చేవరకు కదిలేది లేదని ఎస్పీ ఛాంబర్‌లోనే కూర్చున్నారు. మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత కార్యాలయాల నుంచి ఫోన్లు వచ్చినా ఎమ్మెల్యే తన పంతం వీడకపోవడం చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. "వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ గౌరవాన్ని పణంగా పెట్టేది లేదు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే పునరాలోచన లేకుండా సస్పెండ్ చేస్తా. రాజకీయాల్లో సుదీర్ఘ కాలం ఉండాలనుకుంటున్నారా? లేక ఒక్కసారే ఎమ్మెల్యేలుగా మిగిలిపోవాలనుకుంటున్నారా? మీరే తేల్చుకోవాలి" అంటూ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తేవడం, కార్యాలయాల్లో బైఠాయించడం వంటి చర్యలు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తాయని, ఇలాంటి వాటిని భరించే ప్రసక్తే లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఉత్తరాది విద్యార్థులు తమిళం, తెలుగు నేర్చుకుంటారా?

మొదటి పేజి తరువాయి

ఇది రాజకీయ ప్రేరేపిత చర్య అని, దేశ భాషా వైవిధ్యానికి తూట్లు పొడిచే ప్రయత్నమని తీవ్రంగా ఆరోపించారు. జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా తీసుకొచ్చిన ఈ పాలసీని తమిళనాడు మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టాలిన్ ఘాటుగా స్పందించారు. "ఇది సాధారణ విద్యా సంస్కరణ కాదు. భారతీయ భాషలను ప్రోత్సహిస్తున్నామనే ముసుగులో హిందీని రుద్దేందుకు జరుగుతున్న ఆందోళనకర ప్రయత్నం. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇతర ప్రాంతీయ భాషలను పక్కనపెట్టి హిందీకి అగ్రస్థానం కల్పిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. "త్రిభాషా విధానం పేరుతో హిందీయేతర రాష్ట్రాల్లో హిందీని విస్తరించాలని చూస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు ఇది బలవంతంగా హిందీని నేర్పడమే తప్ప మరొకటి కాదు" అని స్టాలిన్ అన్నారు. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లోని విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం వంటి భాషలను తప్పనిసరిగా నేర్చుకుంటారా? అని ఆయన కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించారు. కేంద్రీయ విద్యాలయాల్లో తమిళాన్ని తప్పనిసరి చేయడంలో విఫలమైన కేంద్రం, ఇప్పుడు రాష్ట్రాలకు భాషల గురించి నీతులు చెప్పడం ద్వంద్వ నీతికి పరాకాష్ఠ అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ విధానాన్ని అమలు చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, ఆర్థిక ప్రణాళికలు ఉన్నాయా అని కూడా స్టాలిన్ ప్రశ్నించారు. ఈ విధానం వల్ల హిందీ మాట్లాడే విద్యార్థులకే ఉన్నత విద్య, ఉద్యోగాల్లో ప్రయోజనం చేకూరుతుందని, రాష్ట్రాల మధ్య అసమానతలు పెరుగుతాయని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, యానిమేషన్, గేమింగ్ వంటి ఆధునిక రంగాల్లో విద్యార్థులకు నైపుణ్యాలు అందించాల్సిన ఈ తరుణంలో, వారిపై అదనపు భాషా భారాన్ని మోపడం సరికాదని అన్నారు. రాష్ట్రాల ఆందోళనలను పట్టించుకోకపోవడం సమాఖ్య స్ఫూర్తికి, కోట్ల మంది భాషా గుర్తింపునకు జరిగిన అవమానమని స్టాలిన్ అభిప్రాయపడ్డారు.

# బీఆర్ఎస్‌దే విజయం.. క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా

ఇక్కడ బీఆర్ఎస్, సీపీఐ మైత్రితో అధికార కాంగ్రెస్ పార్టీకి చెక్ పడింది. రాష్ట్రంలో వాయిదా పడుతూ వస్తున్న ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి, ఖానాపూర్ మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల ప్రక్రియ నేడు జరిగింది. ఈ సందర్భంగా ఈ మూడు మున్సిపాలిటీల్లో శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, మధ్యాహ్నం 12:30 గంటలకు ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ క్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటిలో మున్సిపల్ చైర్ పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నిక కాగా.. వైస్ చైర్ పర్సన్‌గా సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరితను ఎన్నుకున్నారు. ఇక, క్యాతనపల్లి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ దూరంగా ఉంది. ఎట్టకేలకు క్యాతనపల్లి మున్సిపాలిటీపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పంతం నెగ్గించుకున్నారు. కాగా, క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. తీవ్ర ఉత్కంఠ నేపథ్యంలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్లుగా పొత్తు ధర్మంలో ఇద్దరు మహిళలు ఎన్నికయ్యారు.

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీఆర్ఎస్ కైవసం

తెలంగాణలో బీఆర్ఎస్‌కు మరో ఘన విజయం దక్కింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్‌గా సుదర్శన్ రెడ్డి ఎన్నికయ్యారు. వైఎస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ శ్యామలను ఎన్నుకున్నారు. ఇక, చైర్మన్ ఎన్నిక ప్రక్రియను కాంగ్రెస్ దూరంగా ఉంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వాకౌట్ చేసింది. ఇక, అంతకుముందు.. మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగిరింది. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. ఇక్కడ బీఆర్ఎస్, సీపీఐ మైత్రితో అధికార కాంగ్రెస్ పార్టీకి చెక్ పడింది. ఇదిలా ఉండగా.. ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ మౌనిక ఎన్నికయ్యారు. ఇక్కడ వైఎస్ చెర్మెన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ మహ్మద్ షోయబ్ ఎన్నికయ్యారు. రాష్ట్రంలో వాయిదా పడుతూ వస్తున్న ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి, ఖానాపూర్ మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల ప్రక్రియ నేడు జరిగింది. ఈ సందర్భంగా ఈ మూడు మున్సిపాలిటీల్లో శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, మధ్యాహ్నం 12:30 గంటలకు ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ క్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటిలో మున్సిపల్ చైర్ పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నిక కాగా.. వైస్ చైర్ పర్సన్‌గా సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరితను ఎన్నుకున్నారు.

## అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌కు ఆస్కార్: బండి సంజయ్

కరీంనగర్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌కు అబద్ధాలు చెప్పడంలో ఆస్కార్ ఇవ్వొచ్చని అన్నారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలపై చర్యలు సిద్ధమా అని బండి సంజయ్ సవాల్ విసిరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'సెంట్రల్ యూనివర్సిటీలో అరాచకం చేశారు. అలా ఇక్కడ చేయవద్దు. నెమళ్లు, పక్షులు, ఉన్నాయి పర్యావరణాన్ని రక్షించాలి. డంప్ యార్డుకు బీజేపీ వ్యతిరేకం కాదు.. ప్రజలకు దూరంగా ఉన్న దగ్గర నిర్మించాలి. హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ గురించి సీఎంకు తెలిసే మాట్లాడాడు. ఓసారి డంపింగ్ యార్డ్ నిర్మాణ స్థలాన్ని సీఎం పరిశీలించాలి లేదా నివేదిక తెప్పించుకోవాలి. లాఠీ దెబ్బలు అయినా తింటాం కానీ హుజురాబాద్‌లో డంప్ యార్డును అడ్డుకుంటాం. బీహార్, మహారాష్ట్ర, హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కారణం. కేరళంలో కూడా అదే పరిస్థితి ఉంటుంది. ఆరు గ్యారంటీలు తెలంగాణలో అమలు కావడం లేదు. నిరుద్యోగ భృతి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు డబ్బులు ఇవ్వడం లేదు. హామీలు అమలవుతున్నాయని నిరూపిస్తే నేను రాజీనామా చేస్తా లేదంటే సీఎం రాజీనామా చేయాలి. ఢిల్లీకి పోయి డబ్బు మూటలు స్పెషల్ ఫ్లైట్‌లలో ఇచ్చారు. కేరళ మీడియా వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు గురించి తెలుసుకోవాలి. ఆరు గ్యారంటీలపై చర్చకు సవాలు చేస్తున్నా.. నా సవాలుకు సీఎం సిద్ధమా?' అని ప్రశ్నించారు.

## తమిళనాడు ఎన్నికలు... మైలాపూర్ నుంచి బరిలోకి తమిళిసై సౌందరరాజన్

తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఏప్రిల్ 23న జరగనున్న ఎన్నికల కోసం 27 మందితో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళి సై సౌందరరాజన్‌కు చోటు దక్కగా, పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై పేరు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. చెన్నైలోని కీలకమైన మైలాపూర్ నియోజకవర్గం నుంచి తమిళి సై పోటీ చేయనున్నారు. పార్టీ మాజీ అధ్యక్షుడు అన్నామలై ఎన్నికల్లో పోటీ చేయడం లేదని బీజేపీ స్పష్టం చేసింది. ఈ నిర్ణయం పార్టీ అధిష్టానం తీసుకుందని తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ తెలిపారు. ఒకే నియోజకవర్గానికి పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ అభ్యర్థుల తరపున ప్రచారం చేయాలనే ఉద్దేశంతో అన్నామలై ఉన్నారని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వివరించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయనని, పార్టీ కార్యకర్తగా అందరి గెలుపు కోసం పనిచేస్తానని అన్నామలై సైతం గతంలోనే ప్రకటించారు. ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో భాగంగా బీజేపీ 27 స్థానాల్లో పోటీ చేస్తోంది. తాజా జాబితాలో కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్‌కు అవనాశి (ఎస్సీ) స్థానాన్ని, బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వానతి శ్రీనివాసన్‌కు కోయంబత్తూర్ నార్త్ స్థానాన్ని కేటాయించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ సత్తూరు నుంచి, ఇటీవలే కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన ఎస్. విజయధరణి విలవన్‌కోడ్ నుంచి బరిలో దిగుతున్నారు. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## అమరావతి ప్లాన్-బిపై జగన్ ఆలోచన ఇదే: సజ్జల

అమరావతి : రాజధానిపై తమ పార్టీకి స్పష్టమైన వైఖరి ఉందని వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అమరావతి పేరుతో చంద్రబాబు శాశ్వతంగా దోచుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అమరావతి అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయన్నారు. పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు (మావిగన్) గ్రోత్ కారిడార్‌తోనే తక్కువ ఖర్చుతో నిజమైన అభివృద్ధి సాధ్యమని సజ్జల పునరుద్ఘాటించారు. ఈ 'ప్లాన్-బీ' ఆలోచనలను గ్రామస్థాయిలోకి పార్టీ శ్రేణులు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. నిన్న ఆయన పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా రాజధాని అంశంపైనా ఇతర విషయాలపైనా దిశానిర్దేశం చేశారు. తిరుమల పవిత్రతకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. చైర్మన్‌ను తొలగించాలనే డిమాండ్‌తో ఏప్రిల్ 4న రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అలాగే, ఓటర్ల జాబితాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, పార్టీ కమిటీల నిర్మాణం పూర్తి చేయాలని సజ్జల ఆదేశించారు.

## యుద్ధం ఆగదు.. అమెరికా శాంతి ప్రతిపాదనకు ఇరాన్ తిరస్కరణ

ఢిల్లీ: అమెరికాతో 48 గంటల పాటు కాల్పుల విరమణ పాటించాలన్న ప్రతిపాదనను ఇరాన్ తిరస్కరించింది. ఈ విషయాన్ని రాతపూర్వకంగా కాకుండా, దాడులను మరింత తీవ్రతరం చేయడం ద్వారా స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ శుక్రవారం ఒక కథనాన్ని ప్రచురించింది. ఒక స్నేహపూర్వక దేశం ద్వారా గురువారం అమెరికా ఈ ప్రతిపాదనను ఇరాన్‌కు పంపినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇటీవల కువైట్‌లోని బుబియాన్ దీవిలో ఉన్న అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ దాడి చేయడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా కాల్పుల విరమణ కోసం దౌత్యపరమైన ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయడం వల్లే అమెరికా బలగాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అందుకే ఈ ప్రతిపాదన చేసినట్లు ఫార్స్ ఏజెన్సీ విశ్లేషించింది. మరోవైపు, ఇరాన్ తన దాడులను కొనసాగిస్తోంది. హర్మూజ్ జలసంధి సమీపంలో అమెరికాకు చెందిన ఏ-10 "వార్తాగ్" యుద్ధ విమానాన్ని తమ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని ఇరాన్ సైన్యం ధ్రువీకరించింది. అంతకుముందు, ఒక ఎఫ్-35 ఫైటర్ జెట్‌ను కూడా నేలకూల్చినట్లు ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటించింది. కూలిపోయిన విమానం పైలట్ కోసం గాలిస్తుండగా, అమెరికాకు చెందిన బ్లాక్ హాక్ హెలికాప్టర్‌ను కూడా ఇరాన్ గగనతలంలో ధ్వంసం చేసినట్లు మెహర్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఈ క్రమంలో, శత్రు పైలట్లను గుర్తించడంలో అధికారులకు సహాయం చేయాలని స్థానిక గవర్నర్ యదొల్లా రహ్మానీ ప్రజలను కోరారు.

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి.. సీఎం రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు చెందిన గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని, ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఆయన ఆరోపించారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. "పట్టపగలే అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు బీహార్ గ్యాంగ్‌లను తలపిస్తోంది. ప్రజాప్రతినిధుల కార్యాలయాలపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్టా, లేనట్టా?" అని ప్రశ్నించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిందా? అని నిలదీశారు. "ఒకవైపు 'హేట్ స్పీచ్ బిల్' పేరుతో ప్రతిపక్షాల నోరు నొక్కుతూ, మరోవైపు తమ గూండాలతో దాడులు చేయించడమేనా ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం పేరుతో గూండా రాజ్యాన్ని అమలు చేస్తారా?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటూ, ఇక్కడి పాలనను గాలికొదిలేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. కాంగ్రెస్ అణచివేతలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని తెలిపారు. క్యాంపు కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆగకపోతే ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

## ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి అమరావతి పనులు పూర్తికావాల్సిందే: చంద్రబాబు

అమరావతి: అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్ర స్థాయిలో అమలు చేసి చూపించాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవడంతోపాటు నాణ్యతతో నిర్మాణాలు ఉండాలని ఆయన తేల్చిచెప్పారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారు సంస్థల ప్రతినిధులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో రూ. 57,821 కోట్ల విలువైన పనులు సాగుతున్నాయి. 20వేల మంది కార్మికులు, నిపుణులు పనులు చేస్తున్నారు. ఏ నిర్మాణ సంస్థ ఎంతమేర పనులు చేసింది? లక్ష్యాన్ని ఎంతమేర చేరుకున్నారన్న విషయంలో పనుల వారీగా సీఎం సమీక్షించారు. ఎంతమంది కార్మికులు పని చేయాలి? ఎంత మంది చేస్తున్నారు? మెషినరీ ఎంత ఉపయోగిస్తున్నారు? అనే విషయంపై సీఎం చర్చించారు. వారం, నెల టార్గెట్ పెట్టుకొని పనులు పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలం వచ్చేలోగా పూర్తి చేయాల్సిన పనులపై తాము పెట్టుకున్న లక్ష్యాలను అధికారులు సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్టు వర్క్‌గా చూడొద్దని, ఇప్పుడు పనులు చేస్తున్న వారంతా.. చరిత్రలో భాగస్వాములవుతున్నట్లేనని చెప్పారు. నిర్మాణ సంస్థలుగా ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారని, కానీ, రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదన్నారు. రాజధానిని అద్భుతంగా వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రాజధాని ప్రతిష్ఠ పెంచేలా.. ఏమైనా ఆలోచనలు వస్తే.. వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి.. నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందేనని.. ఈ విషయంలో ఏమాత్రం రాజీ ఉండబోదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# మలుపు తిరిగిన మున్సిపల్ రాజకీయం కాంగ్రెస్ ఖాతాలోకి ఖానాపూర్ బల్దియా?

క్యాతన్పల్లిలో ఉత్కంఠ






నిర్మల్ జిల్లా ప్రతినిధి . ఏప్రిల్ 4. (లోకల్ గైడ్):పురపాలక సంఘాల ఎన్నికలు పూర్తయి రాష్ట్ర వ్యాప్తంగా పాలన సాగిస్తుండగా... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి రెండు పురపాలక సంఘాల చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు వాయిదా పడుతూ వచ్చాయి. ఎట్టకేలకు రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పెండింగ్ లో ఉన్న నిర్మల్ జిల్లా ఖానాపూర్, మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి పురపాలక సంఘాల చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు నేడు జరగనున్నాయి ఈ మేరకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

### కాంగ్రెస్ ఖాతాలోకి ఖానాపూర్...

మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ పురపాలక సంఘం అధికార కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకి చేరేలా కనిపిస్తున్నది. ఈ మేరకు రాజకీయ సమీ కరణలు పూర్తిగా మారినట్లు స్పష్టం అవుతున్నది. వాస్తవానికి అధికార కాంగ్రెస్ పార్టీకి ఆ మున్సిపాలిటీలో మూడు కౌన్సిలర్ స్థానాలు మాత్రమే దక్కగా... ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి సహకారంతో బలం నాలుగు కు చేరింది. బిజెపి నాలుగు స్థానాల్లో భారత్ రాష్ట్ర సమితి నాలుగు స్థానాల్లో గెలిచింది. అధికార పార్టీని నిలువరించేందుకు బీజేపీ బీఆర్ఎస్ ఒకటయ్యి చైర్మన్, వైస్ చైర్మన్ కైవసం చేసుకునేదిశగా పావులు కదుపాయి. అయితే తాజాగా కారు పార్టీకి చెందిన మైస పోశవ్వ అనే కౌన్సిలర్ కిడ్నాప్ కు గురైందని ఆ పార్టీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజా పరిణామాలను బట్టి ఆ కౌన్సిలర్ అధికార పార్టీకి మద్దతు తెలిపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తున్నది. గులాబీ పార్టీకి చెందిన మరో కౌన్సిలర్ కూడా పరోక్షంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపేందుకు అంగీక రించినట్లు సమాచారం. ఈ లెక్కన మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్నం. చిన్నం సత్యనారాయణఏ రాజురా సత్యం మరోసారి మున్సిపల్ చైర్మన్ గా గెలిచేందుకు మార్గం సుగమం అయినట్లు చెబుతున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సాకారంతో సత్యం చక్రం తిప్పి ఆ పదవి లో కూర్చునేందుకు అన్ని రకాల ప్లాన్ వేసినట్లు సమాచారం. ఒకవేళ పెద్ద ఎత్తున బిజెపి టిఆర్ఎస్ పార్టీలో ఒక సయోధ్యకు వస్తే మినహా ఖానాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి అధికారంలోకి రావడం ఖాయంగా కనిపిస్తుంది. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి మున్సిపల్ ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు మంత్రి వివేక్ తీవ్రంగా

# చివరి క్షణాల్లో కూడా అండగా సేవా భారతి సేవకు ప్రజల ప్రశంసలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 5 .(లోకల్ గైడ్)నల్గొండలో మానవత్వం మళ్లీ ప్రాణం పోసుకుంది. సమాజంలో ఎవరూ లేని ఒక వృద్ధుడికి చివరి సంస్కారాలు చేయడానికి ముందుకు రావడం ద్వారా సేవా భావం ఏమిటో సేవా భారతి నల్గొండ మరోసారి నిరూపించింది.నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రాజశేఖర్ అనే వృద్ధుడు మరణించగా, ఆయనకు కుటుంబ సభ్యులు లేకపోవడంతో మృతదేహం అనాథలా మిగిలిపోయింది. ఈ విషయం తెలిసిన వెంటనే స్పందించిన సేవా భారతి సభ్యులు, సేవా భారతి అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని స్మశాన వాటికకు తరలించి, సంప్రదాయ పద్ధతిలో దహన సంస్కారాలు నిర్వహించారు.సమాజంలో ప్రతి మనిషి పట్ల బాధ్యతతో, కరుణతో ముందుకు వస్తూ సేవా భారతి చేస్తున్న ఈ సేవలను స్థానిక ప్రజలు హృదయపూర్వకంగా కొనియాడారు. మరణించిన వ్యక్తికి గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు చేయడం కూడా ఒక గొప్ప సేవ" అని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సేవా భారతి జిల్లా అధ్యక్షులు శిరీష్ గారు, వంజర స్వామి, యోగి, భీమనపల్లి శ్రీకాంత్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సేవే పరమో ధర్మః అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న సేవా భారతి, సమాజానికి ఒక ఆదర్శంగా నిలుస్తోంది.

# వంగూరి వాచకం -నవరత్నాలు

1. పట్టు విడుపులతో
సంసారమే ఓ నందనవనం
పట్టింపులతో
సంసారమే ఓ అశోకవనం .

2.కళ్ళతో చూసేందుకు
అరచేత బంధిస్తాం
వేళ్ళతో కొట్టేందుకు
మనసుతో స్పందిస్తాం .

3.మౌనం వీడి
మాటలు కలుపు
మనసు మురిసి
మమతలు నిలుపు .

4.గతమంటూ గందరగోళమేల
ఘనమైనది మన వర్తమానం
మనసు నిలిపి చూడవేల
మనకు అదే విలువైన బహుమానం .

5.గురిపెట్టి బలహీనతలకు
వేస్తారు సైబర్ ట్రాప్
పసిగట్టి పడకపోతే జాగ్రత్తలు
చూస్తావు బ్యాలెన్స్ నిల్ .

6.మసాలాలు ఎక్కువైతే
నషాళానికి సందేశం
కలాపాలు మితిమీరితే
విలాసాలకు సంకేతం .

7.లెక్క చూసి లక్షణంగా
మోతాదుకు తగ్గట్లుగానే మెక్కరా
ఎక్కువైనా తక్కువైనా
ముప్పు కలిగించు చక్కెర.

8. కోతి చేష్టలు అంటూ
వేలాకోళం చేస్తావేల
జాతి లక్షణాలు నీవైనా
విడివడి మనగలవా.

9.మానవ జీవితం
ఆశించేది మార్పు
మంచి విషయ
పుస్తకం అది నేర్పు.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్



# ఎమ్మెల్యే గారు అటెన్షన్ ప్లీజ్ !

## కావడిగుండ్ల బస్సు - మూణ్ణాళ్ల ముచ్చటేనా?

## సెలవు వస్తే ఆర్టీసీకి కూడా సెలవేనా?

## ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి - ప్రయాణికులను గాలికొదిలేశారు!

## అశ్వారావుపేట ఏజెన్సీ పల్లెల్లో రవాణా రోదన!




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతో ఆర్భాటంగా, ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కావడిగుండ్ల బస్సు సర్వీసు ప్రస్తుతం ఉంటే ఊరు, పోతే అడవి అన్న చందంగా తయారైంది. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చొరవతో పునరుద్ధరించబడిన ఈ సర్వీసు, ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యం తో గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.అశ్వారావుపేట నుంచి ఊట్లపల్లి, వేదాంతపురం, రామన్నగూడెం, రాజన్నగూడెం, పూచికపాడు, కన్నాయిగూడెం మీదుగా కావడిగుండ్ల వరకు సాగే ఈ బస్సు ప్రయాణం వేలాది మంది గిరిజన బిడ్డలకు జీవనరేఖ వంటిది. బస్సు ప్రారంభమైన కొత్తలో ప్రజలు పాలాభిషేకాలు చేసి హర్షం వ్యక్తం చేశారు. కానీ ఆ సంతోషం ఎంతో కాలం నిలవలేదు. ప్రస్తుతం బస్సు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు రద్దవుతుందో తెలియక ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్‌లలో పడిగాపులు కాస్తున్నారు.

### పండుగ వస్తే బస్సు క్యాన్సిల్!

సాధారణంగా పండుగలు, సెలవు దినాల్లో ప్రజల రద్దీ దృష్ట్యా అదనపు బస్సులు నడపాల్సింది పోయి, ఉన్న ఒక్క సర్వీసును కూడా రద్దు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం వచ్చినా, శ్రీరామనవమి వంటి పండుగలు వచ్చినా కావడిగుండ్ల బస్సుకు సెలవు ప్రకటిస్తున్నారు. దీనిపై ఆర్టీసీ అధికారులను ప్రశ్నిస్తే, పై నుంచి ఆర్డర్స్ వచ్చాయి. ఈ రోజు బస్సు క్యాన్సిల్ అంటూ చల్లగా సమాధానం చెబుతుండటం గమనార్హం. గత వారంలో ఏకంగా నాలుగు రోజులు సర్వీసు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

### మహాలక్ష్మి పథకం ఉన్నా మౌలిక వసతులు సున్నా!

రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం (మహాలక్ష్మి పథకం) అమలులో ఉన్నప్పటికీ, అసలు బస్సే రాని గ్రామాల్లో ఆ పథకం ఎవరికి ఉపయోగం? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గాండ్లగూడెం - చెన్నాపురం తారు రోడ్డు కలగానే మిగిలిపోయింది. జిల్లా కేంద్రానికి వెళ్లడానికి కనీసం అశ్వారావుపేట నుండి వినాయకపురం మీదుగా పాల్వంచకు నేరుగా బస్సు సౌకర్యం లేదు. నియోజకవర్గంలోని పండువారిగూడెం, అనంతారం, బచ్చువారిగూడెం, గుమ్మడవల్లి వంటి అనేక గ్రామాలకు ఇప్పటికీ బస్సు మొఖం చూడని పరిస్థితి ఉంది

### .పాలకుల చిత్తశుద్ధి ఎక్కడ?

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పాలకులు విస్మరించారని, అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఏజెన్సీ రోడ్ల పరిస్థితి మారలేదని విమర్శలు వస్తున్నాయి. కేవలం ఓట్ల కోసమే పథకాలు తప్ప, ప్రజల కష్టాలను తీర్చే చిత్తశుద్ధి అధికారుల్లో గానీ, పాలకుల్లో గానీ కరువైందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అశ్వారావుపేట - కావడిగుండ్ల బస్సు సర్వీసును నిరంతరాయంగా, క్రమం తప్పకుండా నడపాలని, అలాగే మండలంలోని మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని, ఇప్పటికైనా నిద్రాణంలో ఉన్న అధికార యంత్రాంగం మేల్కోకపోతే ఆందోళనలు తప్పవని ఏజెన్సీ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షునిగా రేఖలభిక్షం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 5. (లోకల్ గైడ్).తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షునిగా కట్టంగూరు మండలానికి చెందిన రేఖల బిక్షం నియామితులయ్యారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస రావు, జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్ ల చేతుల మీదుగా రేఖల బిక్షం నియామకం పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమ కారులకు న్యాయం జరిగే వరకు ఉద్యమించాలని కోరారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఉద్యమకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వల్కి వెంకటేశం, రాంబాబు యాదవ్, గంజి రాజేందర్, లెక్చరర్స్ మహేందర్, సుధాకర్, ధనుంజయ, గంజి వెంకన్న, ఎ.సత్తి తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు ప్రగాఢ సానుభూతి వ్యక్తం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 04:నంగునూర్ మండలం నర్మేట గ్రామంతో పాటు సిద్దిపేట ప్రాంతంలో ఇటీవల మరణించిన పలువురు కుటుంబాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నర్మేట గ్రామానికి చెందిన విద్యార్థి విభాగం నాయకుడు అప్పాల శేఖర్ నాన్నమ్మ మృతి చెందగా,



మాజీ వార్డ్ సభ్యుడు బాబు తల్లి మరణం పట్ల, అలాగే విద్యుత్ షాక్‌తో మరణించిన పొన్నాల శ్రీనివాస్ రెడ్డి కుటుంబాలను ఆయన పరామర్శించారు.అలాగే, నర్మేట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కూతురు రాజిరెడ్డి తల్లి మృతి చెందగా ఆమె మృతదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఇదే క్రమంలో సిద్దిపేట చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు చిర్లంచ జనార్ధన్ తమ్ముడు సత్యం మరణం పట్ల వారి కుటుంబాన్ని పరామర్శించారు.అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకుడు గుండు భూపేష్ తల్లి మృతి చెందగా ఆమె మృతదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).తెలంగాణ సాయిధ పోరాట తొలి అమరుడు కామ్రేడ దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆర్జాల బావి గ్రామ సర్కిల్లో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసి అమరుడైన కామ్రేడ్ కొమురయ్య చిరస్మరణీయుడు . వరంగల్ జిల్లా దేవరుప్పల మండలం కడవెండి గ్రామంలో దొరలా దేశ్ముకుల అరాచకాలకు అకృత్యాలకు వ్యతిరేకంగా నిలబడి విసునూరు దేశముఖ రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ చేసే దుర్మార్గాల ను ఎదుర్కొని వారి తుపాకీ గుళ్లకు అమరుడైన దొడ్డి కొమరయ్య గారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాల్సిందిగా నల్గొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్ బి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బి సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్ పి టి సి శబ రయ్య, వంగూరు నారాయణ యాదవ్, గుండు వెంకటేశ్వర్లు కర్నాటి విజయకుమార్ సుక్కర్బోయిన పరమేష్ యాదవ్ కోటేష్ యాదవ్ కుంటి గొర్ల లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధికి సర్పంచ్ టోనీ కృషి ఫలితం

-కోటి రూపాయల నిధులు

-యావత్ మండల ప్రజలు హర్షం వ్యక్తం

-ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 04 : సింగరేణి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ ( టోనీ ) కృషి , పట్టుదల ఫలితంగానే " మినీ స్టేడియం " నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరయ్యాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు . యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సర్పంచ్ టోనీ చేసిన పట్టుదల , అధికారులతో సమన్వయం , క్రీడల అభివృద్ధిపై చూపిన ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమని గ్రామ ప్రజలు కొనియాడారు .గ్రామ యువతకు మెరుగైన క్రీడా వేదిక అందించాలన్న సర్పంచ్ టోనీ సంకల్పం సాకారం కావడం పట్ల గ్రామ ప్రజలు, యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయన నాయకత్వాన్ని ప్రశంసించారు.

# శ్రీ రామ్ నగర్ డివిజన్‌లో బలరాం యాదవ్ పోటీకి సన్నద్ధం..సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు

-సేవే లక్ష్యంగా ముందుకు బలరాం యాదవ్, సైబరాబాద్ మున్సిపల్ ఎన్నికలలో పోటీకి సిద్ధం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో రాబోయే ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో శ్రీ రామ్ నగర్ డివిజన్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ క్రమంలో ప్రముఖ బిల్డర్, బీసీ నాయకుడు బలరాం యాదవ్ పోటీకి సిద్ధమవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. బలరాం యాదవ్ సామాజిక సేవల ద్వారా ప్రజలలో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ముఖ్యంగా కరోనా కాలంలో అనేక మంది పేద ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ద్వారా ఆయన సేవాభావాన్ని చాటుకున్నారు. అదేవిధంగా వినాయక చవితి సందర్భంగా మంటపాలకు అన్నదానం గురించి బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం, ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధితులకు ఆర్థిక సహాయం అందించడం వంటి కార్యక్రమాలు ప్రజలలో ఆయనకు మంచి పేరు తెచ్చాయి. స్థానిక ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సేవా కార్యక్రమాలను కొనసాగించడం వల్ల బలరాం యాదవ్‌కు విస్తృత మద్దతు లభించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. బీసీ వర్గానికి చెందిన నాయకుడిగా, స్థానికంగా బలమైన నెట్‌వర్క్ కలిగి ఉండటం ఆయనకు ఎన్నికలలో అదనపు బలం అవుతుందని భావిస్తున్నారు. సేవా దృక్పథంతో ముందుకు వస్తున్న బలరాం యాదవ్ అభ్యర్థిత్వం శ్రీ రామ్ నగర్ డివిజన్ ఎన్నికలలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

## చందానగర్ పోస్టాఫీసు నూతన కార్యాలయంను ప్రారంభించిన

-ప్రముఖ బిల్డర్ యూత్ కాంగ్రెస్ ఐకాను..మిరియాల పీతం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ లోని పోస్టాఫీసు శనివారం నూతన ప్రాంగణానికి మారి ప్రారంభమైంది. ఇప్పటివరకు పాత ప్రదేశంలో సేవలందించిన ఈ పోస్టాఫీసు, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా కొత్త లోకేషన్‌లో ఏర్పాటు చేశారు. కొత్త కార్యాలయం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బిఐ) రోడ్‌లో సాయి దీప హాస్పిటల్ ఎదురుగా హుడా కాలనీ, చందానగర్‌లో ప్రారంభించబడింది. ఈ ప్రదేశం ప్రజలకు సులభంగా చేరుకునే విధంగా ఉండటం ప్రత్యేకత. ఈ కార్యక్రమానికి పోస్టాఫీసు మేనేజర్ వెంకట్ అధ్యక్షత వహించగా కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త మిరియాల ప్రీతమ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ సందర్భంగా మిరియాల ప్రీతమ్ కొబ్బరికాయ కొట్టి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, పోస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోస్టాఫీసును సౌకర్యవంతమైన ప్రదేశానికి మార్చడం అభినందనీయం. సేవింగ్స్ పథకాలు, మనీ ట్రాన్స్ ఫర్ వంటి సేవలు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరం. ప్రభుత్వ సేవలు ప్రతి ఒక్కరికీ సులభంగా అందేలా చేయడం మనందరి బాధ్యత అని తెలిపారు. కొత్త ప్రాంగణంలో పోస్టల్ సేవలతో పాటు సేవింగ్స్ స్కీమ్స్, మనీ ట్రాన్స ఫర్,ఆధార్ సేవలు కూడా అందుబాటులో ఉండనున్నాయి. ముఖ్యంగా గ్రామీణ, మధ్యతరగతి ప్రజలకు ఈ సేవలు ఆర్థికంగా మేలు చేయనున్నాయి. చందానగర్ పోస్టాఫీసు నూతన ప్రాంగణంలో ప్రారంభం కావడం స్థానికులకు శుభపరిణామంగా ప్రజలు భావిస్తున్నారు.

## రన్ ఫర్ జీసస్ ర్యాలీలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో

-కలిసి పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు..మాద్రి పృథ్వీరాజ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు పట్టణంలోని మైత్రి మైదానంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా పఠాన్ చేరు నియోజకవర్గ క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో "రన్ ఫర్ జీసస్" ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ నాయకులు, ఏండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ..ప్రభువైన యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవా భావాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. గుడ్ ఫ్రైడే ఆయన చేసిన త్యాగాన్ని స్మరించుకునే పవిత్రమైన అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవ భావనలు పెంపొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్, సీనియర్ నాయకులు మధుసూదన్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, నర్రా భిక్షపతి, వెంకటేష్, ప్రసాద్, డేవిడ్, నరేష్, జీవన్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రైస్తవ సోదర సోదరీమణులు, యువత ఎండిఆర్ యువసేన, తదితరులు, పాల్గొన్నారు.

## నల్లగండ్ల డైమండ్ హిల్స్ అసోసియేషన్ సభ్యుల మర్యాదపూర్వక భేటీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నల్లగండ్ల డైమండ్ హిల్స్ అసోసియేషన్ సభ్యులు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సమస్యలు, కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సేవలపై చర్చించారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి అంశాలపై అసోసియేషన్ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అభ్యర్థనలను శ్రద్ధగా విన్న రవి యాదవ్ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగి, ప్రాంత అభివృద్ధి కోసం పరస్పర సహకారం అవసరమని ఇరు పక్షాలు అభిప్రాయపడ్డాయి. ఈ కార్యక్రమంలో ఏం.శ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 119 లధిదారులకు 44 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసిన కూచాడి శ్రీహరిరావు గారు



నిర్మల్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4.(లోకల్ గైడ్): నిర్మల్ నియోజకవర్గంలో పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ (జవీ=ఖీ) చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో 119 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.44 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడం తన ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని అర్హులైన వారికి చేరేలా కృషి చేస్తున్నామని అన్నారు. సీఎంఆర్ఎఫ్ సహాయం వల్ల అత్యవసర సమయంలో ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సహాయం అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు తోడుగా నిలిచిన ప్రభుత్వానికి మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన గ్రామపంచాయతీ వివో బిల్డింగ్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



నిర్మల్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4. ( లోకల్ గైడ్):ఈ రోజు భైంసా మండలంలోని హంపోలి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, వివో బిల్డింగ్, వివో షెడ్ నిర్మాణాలకు ముధోల్ ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ గారు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం నర్సాపూర్-జి మండలంలోని న్యూ డోంగర్ గావ్ మరియు ఓల్డ్ డోంగర్ గావ్ గ్రామాల్లో మహిళా సమైక్య సంఘ భవనాల నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివన్నగూడెంలక్ష్మణపురం రిజర్వాయర్లను వెంటనే పూర్తి చేసి కాలువల ద్వారా రైతాంగానికి నీటిని అందించాలి.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 4.( లోకల్ గైడ్).శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ద్వారా డిండి ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు, తాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న లక్ష్మణపురం, శివన్నగూడెం రిజర్వాయర్లు నత్తనడకన సాగుతున్నాయని, వాటి ద్వారా నీటి సరఫరాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున విమర్శించారు.శనివారం సిపిఎం మర్రిగూడ మండల కమిటీ సమావేశం నీలకంఠం రాములు అధ్యక్షతన మర్రిగూడ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు నాగార్జున మాట్లాడుతూ గత పాలకులు రిజర్వాయర్లు నిర్మించినప్పటికీ, వాటికి నీరు అందించేందుకు అవసరమైన కాలువలు, నీటి కేటాయింపులు, డీపీఆర్ ఆమోదంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం, మోసం ప్రదర్శిస్తోందని విమర్శించారు.మునుగోడు ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉండి, అనేక మంది వికలాంగులుగా మారడమే కాకుండా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం సమస్య పరిష్కారంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతాంగ సమస్యలపై మాట్లాడుతూ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేసి ప్రతి గింజను కొనుగోలు చేయాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్‌ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కనీస కూలీ రేట్లు అమలు చేయడం లేదని, మండుతున్న ఎండల్లో పని చేస్తున్న కూలీలకు గిట్టుబాటు కావడం లేదని తెలిపారు. వేసవికాలంలో అదనపు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏప్రిల్, మే నెలల్లో గ్రామ గ్రామాన ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పర్యటనలు చేపడతామని తెలిపారు. రోడ్లు , ఇతర మౌలిక సదుపాయాల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు.మునుగోడు ఎమ్మెల్యే ఎన్నికల హామీలకే పరిమితమై, వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రజలతో కలిసి ప్రభుత్వంపై పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, దామెర లక్ష్మి, పగిళ్ల రామచంద్రం, గడగోటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గట్ల మల్యాల పీహెచ్‌సీ ను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 04:నంగునూర్ మండలం గట్ల మల్యాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి హరీష్ రావు ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోజుకు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారో, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలిస్తూ, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.డాక్టర్లు



సకాలంలో అందుబాటులో ఉండాలని, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ముఖ్యంగా వాగు అవతలి గ్రామాల ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించడమే దీని ప్రధాన ఉద్దేశమని చెప్పారు.రోజువారీ పేషెంట్ల వివరాల రిజిస్టర్‌ను పరిశీలించిన ఆయన, అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. బ్లడ్ శాంపిల్స్‌ను వెంటనే డయాగ్నోస్టిక్ కేంద్రాలకు పంపించి, ఒక రోజులోనే రిపోర్టులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలని, తలెత్తిన సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పరిష్కారం చూపించాలని ఆదేశించారు.పేద ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి.....

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

లోకల్ గైడ్ : ఖమ్మం:ఉదయం 9-00 గంటలకు ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలల అలంకరణఉదయం 10-30 గంటలకు అంబేద్కర్ భవన్ లో జయంతి కార్యక్రమంలిఖమ్మం, నేడు (ఆదివారం) జిల్లా కేంద్రంలో నిర్వహించు స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉదయం 9-00 గంటలకు పూల మాల అలంకరణ, ఉదయం 10-30 గంటలకు ఇల్లందు క్రాస్ రోడ్డు వద్దనున్న అంబేద్కర్ భవన్ లో నిర్వహించు డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం లో పాల్గొన్న శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి గారు



లోకల్ గైడ్ : ఖమ్మం: ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 31 వ వార్డు కి చెందిన దండి రామారావు దంపతులకి ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర



రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి గారు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి నూతన వస్త్రాలు బహుకరించి అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నమ్మి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ప్రజల ఆశలు నెరవేరుస్తూ సామాన్య ప్రజల సొంతింటి కలలు నెరవేరుస్తుంది అని దానికి ఈ గృహప్రవేశమే ఉదాహరణ అని అన్నారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోకబత్తిన అనితలి గారు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి, భూక్యా సురేష్ నాయక్, పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్.పి.చారీ,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి సురేష్, పొన్నేకంటి నరసింహ రావు, ఏపూరి తరుణ్,కల్లెం శేషి రెడ్డి,భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణరక్షణలో ట్రామా మెడిసిన్ కీలకం.. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

-అత్యవసర వైద్యంలో నైపుణ్యం ప్రాణాలను కాపాడుతుంది



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పెరుగుతున్న ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ట్రామా మెడిసిన్‌కు అధిక ప్రాధాన్యం ఉందని శివ ప్రతాప్ శుక్ల తెలిపారు. గచ్చిబౌలిలోని మెడికవర్ హాస్పిటల్ లో సక్టెం ఫౌండేషన్, మెడికవర్ హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వహించిన "ట్రామా, కాన్ఫ్లిక్ట్ మెడిసిన్" జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రాణాపాయ పరిస్థితులలో వైద్యుల సత్వర నిర్ణయాలు, సాంకేతిక నైపుణ్యం ప్రాణాలను రక్షించడంలో కీలకమని పేర్కొన్నారు. హైదరాబాద్ తక్కువ ఖర్చుతో సూపర్-స్పెషాలిటీ వైద్య సేవల కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలిపారు.ట్రామా, కాన్ఫ్లిక్ట్ మెడిసిన్ రంగాలలో నిపుణులను తీర్చిదిద్దడం, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ సదస్సు లక్ష్యమని చెప్పారు. యువ వైద్యులు సమాజ రక్షకులుగా సేవాభావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, సక్టం, మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అసంక్రమిక వ్యాధుల నిర్ధారణ శిబిరాలు పకడ్బందీగా నిర్వహించాలి: డాక్టర్ ధనరాజ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అసంక్రమిక వ్యాధుల నిర్ధారణ శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సింగన్నగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న నిర్ధారణ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో



రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి అసంక్రమిక వ్యాధుల గుర్తింపు కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ శిబిరాల్లో వ్యాధుల నిర్ధారణతో పాటు అవసరమైన చికిత్సను కూడా అందిస్తున్నామని చెప్పారు. ప్రజలు సమయానికి మందులు వాడకపోతే వ్యాధి తీవ్రత పెరిగి గుండె సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. జీవన శైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని సూచించారు.ప్లాస్టిక్ వాడకం, పరిశుభ్రత లోపం, కలుషిత ఆహారం, పర్యావరణ కాలుష్యం, మద్యపానం, ధూమపానం వంటి కారణాల వల్ల నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు.అదేవిధంగా 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ కోసం హ్రూ౦ వ్యాక్సిన్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆసుపత్రుల్లో అందిస్తున్నామని చెప్పారు. ఈ వ్యాక్సిన్‌పై అపోహలు పెట్టుకోకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఇప్పించాలని సూచించారు.తదనంతరం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తూ, డ్యూ లిస్ట్ ప్రకారం 100 శాతం టీకాలు ఇవ్వాలని, వివరాలను ఖ-ఔ×చీ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు పూర్తీ



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 4(లోకల్ గైడ్)ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఎప్పటినుంచో వాయిదా పడుతూ వచ్చిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు శనివారం తెరపడింది. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన సమయానికి మొత్తం 24 మంది మున్సిపల్ కౌన్సిలర్లు కార్యాలయానికి హాజరయ్యారు. ఎక్స్-ఆఫీషియో ఓటు హక్కుతో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా పాల్గొన్నారు.ఎన్నికల ప్రారంభానికి ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎన్నికల అధికారులతో వాగ్వాదానికి దిగారు. కోర్టులో మూడు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోలేదని, ఎన్నికలు పారదర్శకంగా జరగడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేతో పాటు పది మంది కౌన్సిలర్లు ఎన్నికలను బహిష్కరిస్తూ వాకౌట్ చేశారు.అయితే, బిఆర్ఎస్ పార్టీకి మెజారిటీ కోరం ఉండటంతో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. రిటర్నింగ్ అధికారి కృష్ణారెడ్డి సూచనల మేరకు సుదర్శన్ రెడ్డి పేరును ప్రతిపాదించగా, 14 మంది సభ్యులు మద్దతు తెలపడంతో ఆయనను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వైస్ చైర్మన్ పదవికి ముత్యాల శ్యామల ఆమెకు కూడా 14 ఓట్లు లభించాయి. దీంతో ఆమెను వైస్ చైర్మన్‌గా ప్రకటించారు. ఇచ్చిన హామీ ప్రకారం బిఆర్ఎస్ పార్టీ వైస్ చైర్మన్ పదవిని బీజేపీకి కేటాయించడం విశేషం.ఎన్నికల అనంతరం మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్న బిఆర్ఎస్ నాయకులుమాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తదితరులు.

## బావోజీ ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట ఏప్రిల్ 4:(లోకల్ గైడ్)నారాయణపేట జిల్లా కొత్త పల్లి మండలంలోని తిమ్మా రెడ్డి పల్లి లో గత మూడు రోజులుగా కొనసాగుతున్న శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు ( బావోజి) జాతర బ్రహ్మోత్స వాలకు శనివారం జిల్లా కలె క్టర్ ప్రతీక్ జైన్ పాల్గొని బావోజీ నీ దర్శించుకున్నారు. బ్రహ్మోత్స వాల పర్యవేక్షణ అధికారి,ఆర్డీవో రామచందర్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్ కు గౌరవ పూర్వక స్వాగతం పలికారు. అనంతరం గురు లోక్ మాసంద్ ప్రభును, పక్కనే ఉన్న కాళీకా దేవి మాత ను కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులు కలెక్టర్ ను ఆర్డీవో ను సన్మానించారు. కాగా జాతర ఏర్పాట్లపై కలె క్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం వరకు జాతర ఉత్సవాలు ముగు స్తాయనీ, అధికారులంతా జాతర ముగిసే వరకు దగ్గ రుండి పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే భక్తు లందరూ తిరిగి వారి వారి స్వగ్రామాలకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా చూడాలని, ట్రాఫిక్ సమ స్య లేకుండా వాహన రాక పోకలను సజావుగా కొన సాగించాలని, జాతర ముగిసే వరకు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని కలెక్టర్ పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపివో సుధాకర్ రెడ్డి, డీపీ ఆర్ వో రషీద్, తహశీల్దార్ జయరాములు, మద్దూరు, కొత్తపల్లి ఎంపీడీవోలు, సీఐ సైదులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఎమ్మెల్యే గౌరవనీయులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పర్యటన వివరాలు

సత్తుపల్లి పట్టణం, బస్టాండ్ వద్ద " రన్ ఫర్ జీసస్ " కార్యక్రమం లో పాల్గొన్న.. రాగమయి దయానంద్




సత్తుపల్లి:లోకల్ గైడ్ : సత్తుపల్లి పట్టణం లో ఆర్టీవో ఆఫీస్ ను మరియు పరిసర ప్రభుత్వ భవనలాను స్వయంగా పరిశీలించిన.. ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సత్తుపల్లి మండలం, రుద్రాక్షపల్లి పంచాయతీ లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన... రాగమయి దయానంద్ రుద్రాక్షపల్లి గ్రామం లో 12 లక్షలు రూపాయలు తో నూతన అంగన్వాడీ భవనం ప్రారంభించిన.రాగమయి దయానంద్, రుద్రాక్షపల్లి గ్రామం లో 24 లక్షలు రూపాయలు తో సీసీ రోడ్లు ప్రారంభించిన ....శ్రీ ఎమ్మెల్యే రుద్రాక్షపల్లి గ్రామం లో అంగోతు శ్రీను మరియు లావుడ్య శివ ఇరువురి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన .. ఎమ్మెల్యే రాగమయి దయానంద్ .

## సైబరాబాద్ ఎన్నికలలో కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న మిరియాల ప్రీతం

-సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన యువ నాయకుడు ప్రీతం ముందుకు

-చందానగర్, పక్కా డివిజన్ ల ఏదో ఒక డివిజన్ నుండి పోటీకి సిద్ధమవుతున్న మిరియాల ప్రీతం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి పరిధిలో రాజకీయంగా చురుకైన యువ నాయకుడిగా గుర్తింపు పొందుతున్న మిరియాల ప్రీతం, రాబోయే సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. చందానగర్ లేదా సమీపంలోని ఏదైనా డివిజన్ నుండి టికెట్ ఆశిస్తున్నట్లు ఆయన వర్గాలు వెల్లడించాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మిరియాల రాఘవరావు కుమారుడైన ప్రీతం, రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజల మధ్య సేవా కార్యక్రమాల ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మిరియాల ట్రస్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, బీద విద్యార్థులకు విద్యా సహాయం అందించడం, సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం వంటి పనులు చేశారు. ఇటీవల రంజాన్ పండుగ సందర్భంగా అవసరమైన వారికి రంజాన్ కిట్లు పంపిణీ చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఇదే కాకుండా పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో అనుబంధాన్ని పెంపొందించుకున్నారు. ప్రస్తుతం యువతలో మంచి గుర్తింపు పొందిన మిరియాల ప్రీతం, రాబోయే ఎన్నికలలో కార్పొరేటర్‌గా ప్రజల ముందుకు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పార్టీ టికెట్ కేటాయింపులో ఆయనకు అవకాశాలు ఉన్నాయని స్థానిక రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మిరియాల ప్రీతం వంటి యువ నాయకులు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలలో బలం పెంచుకోవడం, స్థానిక స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకురా వచ్చు. కుటుంబ రాజకీయ నేపథ్యంతో పాటు వ్యక్తిగత సేవా కార్యక్రమాలు కూడా ఆయనకు టికెట్ అవకాశాలను పెంచే అంశాలుగా కనిపిస్తున్నాయి రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## హిందూ ధర్మమే ప్రపంచానికి దిక్సూచి వి ఎచ్ పి ప్రాంత బౌద్ధిక్ ప్రముఖ్ కూర జయదేవ్



నారాయణపేట ఏప్రిల్ 4: (లోకల్ గైడ్:సృష్టిలో ఎన్ని యుగాలు మారినా ఎన్ని తరాలు మారినా హిందూ ధర్మం ప్రపంచానికి దిక్సూచిగా ఉంటుందని విశ్వహిందూ పరిషత్ ప్రాంత బౌద్ధిక్ ప్రముఖ్ కూర జయదేవ్ అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రం లో జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయ న ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడుతూ నేడు ఏఐ టెక్నా లజీ ప్రపంచాన్ని నడి పిస్తు న్నప్పటికీ సృష్టికి మూలం హిందూ ధర్మమేనని పేర్కొ న్నారు. వేద కాలం నుంచి ప్రపంచంలోని జీవ రాశికి హిందూ ధర్మమే మార్గ దర్శ మన్నారు. అందులో భాగంగానే భవిష్యత్తులో జరగబోయే కాలమానిని కూడా క్షణము, నిమిషము, దినము, వారము, నెల, సంవత్సరము, అన్నింటిని లెక్క కట్టి కాలమానిని రూపొందించే శక్తి ఒక్క ధర్మా చార్యులకు మాత్రమే ఉందని అన్నారు. శుభము ఆశుభ ము అన్నింటి వివరాలు చెప్ప గల సామర్థ్యం సనాతన హిందూ ధర్మానిదేనని అన్నారు.ధర్మచార్యుల మార్గద ర్శనంతోనే సృష్టి మనుగడ సాగిస్తుందని చెప్పారు. నేటి యువత సన్మార్గంలో నడిచి జీవితాన్ని సాఫల్యం చేసుకో వాలన్నారు. ధర్మాచార్యుల మార్గదర్శనం మనిషి జీవన మనుగడకు ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ



నారాయణపేట ఏప్రిల్ 4: (లోకల్ గైడ్: మరికల్ మండలం తీలేరు గ్రామంలో శనివారం డిసిసి అధ్యక్షుడు కే.ప్రశాంత్ రెడ్డి పలువురికి సీఎం రిలీఫ్ చెక్కుల ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవతమ్మ జిల్లా నాయకులు సూర్య మోహన్ ,మాజీ ఎంపిటిసి ఆంజనేయులు ,మాజీ ఉపసర్పంచ్ బజరప్ప, మరికల్ మండల అధ్యక్షుడు వీరన్న ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా మాజీ సర్పంచ్ రేవతమ్మ గ ఎన్నికల హామీ6 మేరకు ఒక నిరుపేద కుటుంబానికి గ్యాస్ సిలిండర్ అందజేశారు.

## డ్రైనేజీని శుబ్రం చేసిన మున్సిపల్ సిబ్బంది



నారాయణపేట ఏప్రిల్ 4 (లోకల్ గైడ్:నారాయణపేట మున్సి పాలిటీ లోని 8వవార్డులో ఎంతోకాలంగా శుభ్రం చేయకుండా ఉండిపోయిన మెయిన్ రోడ్డులోని మురికి కాలువను శనివారం మున్సి పల్ శానిటరీ సిబ్బంది శుభ్రం చేశారు. ఇందుకు గాను 8వ వార్డు కౌన్సిలర్ సత్యమ్మ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్ధన్ లక్ష్మణ్ మున్సి పల్ కమిషనర్ నర్సయ్య,శానిటరీ ఇన్ స్పెక్టర్ నరేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొల్ల లక్ష్మణ్, కురువ మనోజ్ జరాగ్ రాముతదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి ఆవిష్కరణలకు బలమైన పునాది

-తెలంగాణలో ఏటిఎల్ సార్థి, మెంటర్ ఇండియా అకాడమీ ప్రారంభం,

-ఆవిష్కరణలను బలోపేతం చేయడంలో ఎటిఎల్ సార్థి కీలకం..గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పాఠశాలల నుంచి స్టార్టప్‌ల దిశగా ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఆటల్ ఇన్నోవేషన్ మిషన్ ఆధ్వర్యంలో ఎన్ఐటిఐ ఆయోగ్ రూపొందించిన తెలంగాణ తొలి ఎటీఎల్ సార్థి & మెంటర్ ఇండియా అకాడమీ ను వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా హాజరయ్యారు. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలోని 379 అటల్ టింకరింగ్ ల్యాబ్‌లకు (ఎటీఎల్ఎస్) ఈ అకాడమీ ద్వారా మార్గదర్శకత్వం, మెంటారింగ్ అందించనున్నారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ..పాఠశాలలలో ఆవిష్కరణల బలోపేతానికి ఈ కార్యక్రమం కీలకమన్నారు. విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి సమస్యలకు పరిష్కారాలు కనుగొనేలా ఇది దోహదపడుతుందని తెలిపారు. భవిష్యత్‌కు సిద్ధమైన యువతను తీర్చిదిద్దడంలో ఎఐఎమ్ ముఖ్యపాత్ర పోషిస్తోంది" అన్నారు. రాష్ట్ర నోడల్ సంస్థగా వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ను నియమించారు. క్లస్టర్లుగా విభజించిన ఎటీఎల్ఎస్ కు సాంకేతిక సహాయం, ఉపాధ్యాయ శిక్షణ, స్టార్టప్ మద్దతు అందించనుంది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్ మాట్లాడుతూ..యువత సామర్థ్య వినియోగమే గ్లోబల్ ఇన్నోవేషన్‌లో భారత్ స్థాయిని నిర్ణయిస్తుందని చెప్పారు. ఎఐఎమ్ మిషన్ డైరెక్టర్ దీపక్ బగ్లా మాట్లాడుతూ..చిన్న వయసు నుంచే ఆవిష్కరణ సంస్కృతి పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఈ అకాడమీ ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, ఆవిష్కరణ అవకాశాలు లభిస్తాయి. ప్రభుత్వం-విద్యాసంస్థలు-పరిశ్రమల భాగస్వామ్యంతో భవిష్యత్ పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడం లక్ష్యంగా కార్యక్రమం కొనసాగనుంది.

## రసాయన శాస్త్రంలో నాగులంచ భుజంగరావుకు పీహెచ్.డీ.



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి భుజంగరావు నాగులంచ పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించారు. "ఆర్‌పీ-హెచ్‌పీఎల్‌సీ, ఎల్‌సీ-ఎంఎస్, క్యూబీడీ విధానాల ద్వారా ఔషధ మోతాదు రూపాలలో జన్యు విష మలినాలు, ఐసోమర్లు, విఘటన ఉత్పత్తుల అంచనా, స్థిరత్వ సూచిక పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణ అనే అంశంపై సిద్ధాంత వ్యాసం సమర్పించారు. ఈ పరిశోధనకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వి. కోటేశ్వరరావు మార్గదర్శనం వహించారు. ఔషధాలలోని మలినాలను కచ్చితంగా గుర్తించేందుకు హెచ్‌పీఎల్‌సీ, ఎల్‌సీ-ఎంఎస్, ఎల్‌సీ-ఎంఎస్/ఎంఎస్ సాంకేతికతలతో పాటు విశ్లేషణాత్మక రూపకల్పన ద్వారా నాణ్యత (ఏక్యూబీడీ), ప్రయోగాల రూపకల్పన (డీఓఈ) విధానాలను వినియోగించినట్టు తెలిపారు. బలోక్సావిర్ మార్బాక్సిల్, గ్లిపిజైడ్, క్లోర్ జోక్సాజోన్, అబ్రోసిటినిబ్, సెర్ట్రాలిన్ వంటి ఔషధాలలో సూక్ష్మ స్థాయి జన్యు విష మలినాలను గుర్తించే విధానాలపై ఈ అధ్యయనం దృష్టి సారించింది. దీని ద్వారా ఔషధ నాణ్యత, భద్రత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. భుజంగరావు సాధనపై గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ప్రిన్సిపాల్ డా.ఎం.రెజా, విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.


## ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో జిల్లా కారాగారంలో ప్రత్యేక వైద్య శిబిరం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4 .(లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఆదేశాల మేరకు జిల్లా కారాగారంలో ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం ఇండియన్ మెడికల్ అసోసియేషన్, నీలగిరి బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో, జిల్లా కారాగారం పర్యవేక్షణ అధికారి కూన ఆనందరావు అధ్యక్షతన, కారాగార వైద్య అధికారి డాక్టర్ సట్టు కిరణ్ కుమార్ సారథ్యంలో జరిగింది. ఈ శిబిరంలో ఖైదీలకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు.ఈ సందర్భంగా జనరల్ ఫిజీషియన్, ఆప్తల్మాలజిస్ట్ (కంటి వైద్యులు), మానసిక వైద్యులు, ఈ ఎన్ టి నిపుణులు, ఎముకల వైద్యులు (ఆర్థోపెడిక్ వైద్యులు), స్త్రీల వైద్య నిపుణులు (గైనకాలజిస్టులు) ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే అవసరమైన వారికి రక్త పరీక్షలు కూడా నిర్వహించబడినవి.ఈ వైద్య శిబిరంలో డా. సుబ్బారావు (మానసిక వైద్యుడు), డా. వి. వినోద్ కుమార్ ( ఈ ఎన్ టి నిపుణుడు), డా. పుల్లారావు (కంటి వైద్యుడు), డా. రమేష్ (క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ & ఫిజీషియన్), డా. శంకర్ (ఫిజీషియన్), డా. విశ్వజ్యోతి (స్త్రీల వైద్య నిపుణులు), డా. రామచంద్ర (ఆర్థోపెడిక్ వైద్యుడు), డా. జి. ప్రవీణ్ (జనరల్ సర్జన్), డా. భరద్వాజ్ (డెంటల్ సర్జన్), డా. వంశీ (డెంటల్ సర్జన్), డా. శ్రీవాస్తవ (ఫిజీషియన్) పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా కారాగారం జైలర్ శ్రీ బాలకృష్ణ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, సమన్వయంతో కీలక పాత్ర పోషించారు. కార్యక్రమంలో డిప్యూటీ జైలర్లు వెంకట్ రెడ్డి, సుబ్బరాజు, మెడికల్ సిబ్బంది సీతారామ్, లింగయ్య, అలాగే పోలీసు సిబ్బంది సైదులు, గిరిబాబు, సురేష్, రాంబాబు, కర్ణాకర్, శ్రావణ్, జయప్రకాష్ రెడ్డి, గణేశ్, శ్రీకాంత్ కోటి తదితరులు పాల్గొన్నారు.ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## మియాపూర్‌లో వీధి దీపాల కొరత, హెచ్‌ఎంటి నుంచి జెపి నగర్ వరకు ప్రమాదకర పరిస్థితులు

-వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిప్యూటీ కమిషనర్‌కు బీజేపీ నాయకుల వినతి




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ సర్కిల్ పరిధిలోని హెచ్‌ఎంటి నుంచి జెపి నగర్ వరకు ఉన్న ప్రధాన రహదారిలో వీధి దీపాల కొరత కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారతీయ జనతా పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాత్రి సమయంలో చీకటి ఎక్కువగా ఉండటంతో పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, భద్రతా సమస్యలు కూడా పెరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. అందువల్ల, అవసరమైన ప్రదేశాలలో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు పనిచేయని దీపాలను తక్షణమే మరమ్మతులు చేయించాలని కోరారు. అలాగే ప్రధాన కూడళ్ల వద్ద హైమాస్ట్ దీపాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు కోరుతూ ఈ వినతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉమ్మడి మియాపూర్ డివిజన్ తరపున ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, జాజార శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి, శేరిలింగంపల్లిలో నత్త నడకన

-మున్సిపల్ పనులపై వినూత్న నిరసన..మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా, మౌలిక వసతుల అభివృద్ధి పనులు సక్రమంగా పూర్తి కావడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు ప్రారంభించి మధ్యలోనే తవ్వి వదిలేయడం వల్ల బస్తీలలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నా యని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి ప్రాంతంలో నత్త నడకన సాగుతున్న మున్సిపల్ పనులను నిరసిస్తూ స్థానికులు వినూత్న నిరసన చేపట్టారు. రోడ్లు చెదిరిపోవడం, డ్రైనేజీ పనులు పూర్తికాకపోవడం, దుమ్ము-మురికి సమస్యలు పెరగడం వంటి అంశాలను వారు ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ..పార్టీలు మారినా మా బస్తీల పరిస్థితి మాత్రం మారడం లేదు. పనులు మొదలు పెట్టి వదిలేయడం వల్ల మాకు ఇబ్బందులు మరింత పెరిగాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల డిమాండ్ మేరకు పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి, ప్రాథమిక సౌకర్యాలను అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ..శేరిలింగంపల్లి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో మున్సిపల్ పనులు ఆలస్యం కావడం ప్రజల అసంతృప్తికి దారి తీస్తోంది. పనుల ప్రణాళిక, అమలు మధ్య సమన్వయం లోపించడం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వంటి కారణాలు ఈ పరిస్థితికి దారితీస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని పనులను వేగవంతం చేయకపోతే ప్రజల అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉందని స్పష్టం అవుతోంది.

## ఏప్రిల్ 19న తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష.... జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని

ఖమ్మం, ఏప్రిల్ - 04:లోకల్ గైడ్ :2026-27 విద్యా సంవత్సరానికి తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతి ప్రవేశాలు, 7 నుండి 10వ తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ను ఏప్రిల్ 19న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.6వ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుండి 10వ తరగతుల పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఇటువంటి పుకార్లు గమనించినట్లయితే వెంటనే జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, జిల్లా విద్యాశాఖాధికారికి సమాచారం అందించాలని తెలిపారు.టీజీ మోడల్ స్కూల్ కారేపల్లి, జెడ్పీఎస్ఎస్ కారేపల్లి, టీజీ మోడల్ స్కూల్ టేకులపల్లి కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారిణి వెల్లడించారు.

## గజ్వేల్ కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించిన మాజీ మంత్రి పువ్వాడ



లోకల్ గైడ్: ఖమ్మం:దాడులతో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందన్న మాజీ మంత్రి పువ్వాడగజ్వేల్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వంలోని పార్టీ నేతలు రాజకీయ స్వార్థప్రయోజనాల కోసం దాడులు చేయడం సరికాదన్నారు. ఈ తరహా దాడులు, విధ్వంసాలతో ప్రజలను ప్రతిపక్ష పార్టీలని భయభ్రాంతులకు గురిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. భయపెట్టి దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ఆరోపించారు.

## ఇన్ఫినిటీ ఫిన్ కార్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో భోసి ఉన్నత పాఠశాలకు 1,5 లక్షల విలువగల ఐఎఫ్ పి ప్యానెల్ విరాళం.



నిర్మల్ : లోకల్ గైడ్:ఇన్ఫినిటీ ఫిన్ కార్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తానూర్ మండలంలోని భోసి ఉన్నత పాఠశాలకు 1,5 లక్షల విలువగల ఐఎఫ్ పి ప్యానలను విరాళంగా ఇచ్చారు.ఈ నేపథ్యంలో ఇన్ఫినిటీ ఫిన్ కార్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వారు భోసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి రాజశేఖర్ అధ్యక్షతన శనివారం విద్యాభివృద్ధి మిషన్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విరాళంతో తరగతి గదిలో ఏర్పాటు చేసిన ఐ ఎఫ్ పి పానెల్ ను ఆ సంస్థ అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సంస్థ రీజినల్ మేనేజర్ సోమ రామరెడ్డి,ఏరియా మేనేజర్ కర్జల్ దేవీదాస్, మాట్లాడుతూ,ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడం, ఆధునిక సాంకేతిక వనరులను అందించడం వారికి అవసరమైన సహాయం చేయడం ప్రధాన లక్ష్యమనిఈ విధమైన కార్యక్రమాల ద్వారా సమాజంలో విద్యను ప్రోత్సహిస్తూ, భవిష్యత్ తరాలకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఈ సంస్థ విద్యాభివృద్ధి మిషన్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్ ) కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని. ఇలాంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతం గననియంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. 1,5 లక్షల విలువగల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్ పి) తమ పాఠశాలకు విరాళంగా ఇచ్చినందుకు ఆ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సరోజనమ్మ, గ్రామ సర్పంచ్ పసుల సాగర నాగనాథ్, ఉప సర్పంచ్ సళ్ళ లక్ష్మణ్,విడిసి అధ్యక్షులు బాలాజీ,గ్రామ పెద్దలు రాములుసార్ , కిష్టయ్య వీరందరూ సైతం ఆ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నులు స్కేల్స్ పంపిణీ చేశారు.అలాగే పాఠశాలవిద్యార్థులందకి ఫ్రూట్ జ్యూస్ బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధికారులు రీజినల్ మేనేజర్ సోమరామారెడ్డి, ఏరియా మేనేజర్లుపెంటు ప్రఫుల్ కుమార్, కర్జల్ దేవిదాస్,బ్రాంచ్ మేనేజర్లు సోలంకే శివాజీ దాసరి నవీన్ లు క్రెడిట్ మేనేజర్ సత్యం హరి, వారి సిబ్బంది.పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు పూజ్య బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవం అందరూ ఆహ్వానితులే



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 04: రేపు సిద్దిపేట లో డా.పూజ్య బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతోత్సవాన్ని ఏప్రిల్ 05న ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10:00 గంటలకు సిద్దిపేటలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా (దీజీ= ఠ =శ్రీుఎ) వద్ద జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతుంది.ఈ సందర్భంగా డా. బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘనంగా అర్పించనున్నారు. జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు. అన్ని వర్గాల వారు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎండి హమీద్ కోరారు.

# భట్టి విక్రమార్క కుమారుడి రిసెప్షన్‌కు ఆహ్వాన పత్రికల పంపిణీ

-కారేపల్లి సర్పంచ్ టోనీ

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 04 : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతుల జ్యేష్ఠ కుమారుడు సూర్య విక్రమాదిత్య , సాక్షిల వివాహం ఇటీవల హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే . ఈ వివాహానికి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహానంతరం ఈ నెల 5వ తేదీ (ఆదివారం) ఖమ్మం లో జరగనున్న రిసెప్షన్ వేడుకకు సంబంధించి , సింగరేణి మండలంలోని అధికారులు , ముఖ్య అతిథులు , పార్టీ పెద్దలు , కార్యకర్తలకు సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) స్వయంగా ఆహ్వాన పత్రికలను ప్రతీ ఒక్కరికీ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రిసెప్షన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, మండలంలోని ప్రజా ప్రతినిధులు , నాయకులు , శ్రేయోభిలాషులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై నూతన దంపతులను ఆశీర్వదించాలని సర్పంచ్ టోనీ విజ్ఞప్తి చెయ్యడం జరిగింది.

## గుగులోత్ లక్ష్మి మరణం బాధాకరం - ఘనంగా నీవాళ్లు

-భాగ్యనగర్ తండా సర్పంచ్ హీరాలాల్




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 04 : భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన గుగులోత్ లక్ష్మి (60) అనారోగ్యం తో రాత్రి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ లక్ష్మి భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాలతో ఘనంగా నీవాళ్ళు అర్పించినాడు. లక్ష్మి అందరి తో కలవిడిగా ఉండేదని , సంస్కృతి పరంగా లంబాడా సంప్రదాయాలను గౌరవించే మంచి మనిషి లక్ష్మి అని చాలా చైతన్యవంతంగా ఉండేదని, అలాంటి మనిషి మృతి చెందడం చాలా బాధాకరం అని ఆమె పవిత్రాత్మ కు శాంతి కలగాలని కోరుకుంటూ , లక్ష్మి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరచడం జరిగింది . ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ భిక్కులాల్ , మాజీ ఎంపీటీసీ సభ్యులు బానోత్ రాంచందర్ నాయక్ , జిల్లా నాయకులు , గుగులోత్ భీముడునాయక్ , వార్డ్ సభ్యులు వాంకుడోత్ గాంధీ , జర్పలా సంధ్య , వాంకుడోత్ రాంబాబు , గ్రామ పెద్ద ఎల్ . దామ్లా , సమ్య , వారి కుటుంబ సభ్యులు , పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో కే సీ ఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దాడినీ ఖండించిన

-బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



ఖమ్మం జిల్లా, వైరా :లోకల్ లోకల్ గైడ్, ఏప్రిల్ 04 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరమావధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు . గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు . ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని సూటిగా ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి , కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చెయ్యడం జరిగింది . ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ వేదిక (సి.ఆర్.పి.ఎఫ్) జిల్లా కన్వీనర్ గా మాధగోని యాదయ్య, కార్యదర్శిగా జిల్లా శాంసన్.



నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఏప్రిల్ 4. (లోకల్ గైడ్ (నల్లగొండ పట్టణంలో ఉమ్మడి సమన్వయకర్త ఎర్ర శివరాజు, రాష్ట్ర కో. కన్వనర్ పొదిల శ్రీనివాసు ఆధ్వర్యంలో జరిగిన బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా విస్తృత స్థాయి సమావేశం లో జిల్లా నూతన కమిటి కన్వనర్ మాధగోని యాదయ్య, జిల్లా కార్యదర్శి జిల్లా శాంసన్, జిల్లాకో.కన్వనర్స్ గా మెరుగు పెద్దయ్య, కందుల మోహన్, విజయలక్ష్మి, జటవత్ రవి,గోపనబోయిన క్రిష్ణ, ఇర్గి నారాయణ, చింత స్వప్న, సహాయ కార్యదర్శి పొతేం కర్ణకర్, కోశాధికారి కొండ పూర్ణిమ,సలహాదారులుగా పగడాల నాగయ్య, కొండల్ రెడ్డి, కె జానయ్య, ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కన్వీనర్, కార్యదర్శి మాట్లాడుతూ సమాన విద్యా, న్యాయం రావాలంటే తెలంగాణ విద్యా కమిషన్ ఇచ్చిన సిఫారసులను వచ్చే విద్యా సంవత్సరం నుండే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేసారు.

# పోక్సో చట్టం పై అవగాహనా సదస్సు




నారాయణపేట ఏప్రిల్ 4:(లోకల్ గైడ్:రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలో నారాయణపేట టౌన్ గవర్నమెంట్ హై స్కూల్ లో బాల బాలికలకు చట్టా లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సద స్సుకు డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్ హాజరైయ్యా రు.పోక్సో చట్టం గురించి ఆయన మాట్లాడుతూ పోక్సో చట్టం 2012 నవంబరు 14, 2012 నుండి అమలులోకి వచ్చినదని, ఈ చట్టమును అతిక్రమిస్తే కఠిన శిక్షలు వుంటాయని తెలిపా రు.18 ఏళ్ల లోపు బాలబాలి కలపై జరిగే లైంగిక వేధింపు లను అరికట్టడానికి, బాధితు లకు సత్వర న్యాయం అందించడానికి, పిల్లల భద్రతను కాపాడటానికి రూపొందించబడిందని తెలిపారు . గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ గురించి వివరిస్తూ బాలికలను అనవసరంగా తాకడం, లైంగిక వేధింపులకు గురి చేయడం, అశ్లీల చిత్రాలు వంటి వివిధ రకాల నేరాలకు పాల్పడితే ఇందులో కఠిన శిక్షలు ఉన్నాయని, లైంగిక నేరం జరిగినట్లు తెలిస్తే, వెంటనే పోలీసులకు లేదా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి సమాచారం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని , సమాచారం దాచడం కూడా నేరమేనని, నేరం గురించి తెలిసినా, అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు లేదా స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్‌కు తెలపడం చట్టరీత్యా తప్పనిసరి అని తెలిపారు .ఈ కార్యక్రమానికి హాజరైన పారా లీగల్ వాలంటీర్ హాజమ్మ విద్యా ర్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోక్సో చట్టం గురించి తెలుసుకొని తమని తాము రక్షించుకుంటూ ఇతరులు కూడా ఈ చట్టం ద్వారా రక్షణ పొందే విధంగా ఉండాలని కోరారు . ఈ కార్యక్రమములో స్కూల్ బి హెడ్ మాస్టర్ దత్తు రావు, స్కూల్ బోధన, బోధనేతర సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## మెనూ ప్రకారం భోజనం అందించాలి: ఏం ఏ రషీద్



నారాయణపేట ఏప్రిల్ 4:(లోకల్ గైడ్)విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎంఏ రషీద్ తెలి పారు. శనివారం నారాయ ణపేటబి1 బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆకస్మిక తనికి నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉద యకాల ప్రార్థనలు పాల్గొని వంటగదిని పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం పారిశు ధ్యం మరుగుదొడ్లను పరిశీ లించి ఎప్పటికప్పుడు పరి శు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పదవ తరగతి విద్యా ర్థులతో మాట్లాడి పరీక్షలు బాగా రాయాలని విద్యా ర్థులకు తెలిపారు. అనం తరం సిబ్బందితో సమావే శమై మాట్లాడారు.

## పదోన్నతి ఉత్సాహంతో పాటు బాధ్యత పెంచు తుంది: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఏప్రిల్ 4:(లోకల్ గైడ్)ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలు అందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవం, మర్యాదలు మరింత పెరుగు తాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.నర్వ పోలీస్ స్టేషన్‌లో ఏ ఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న మన్యం ఎస్సై గా పదోన్నతి పొందా రు. శనివారం ఆయన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ను ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ తన చేతుల మీదుగా పదోన్నతి పొందిన మన్యం కు రెండు స్టార్లు అలంకరించి అభినంద నలు తెలిపారు.ఈ సందర్భం గా పదోన్నతి పొందిన మన్యం కి తాత్కాలికంగా రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయడం జరిగింది.అనంతరం ఎస్పీ మాట్లా డుతూ పదోన్నతి అనేది కేవలం ఉత్సాహానికే కాదు, మరింత బాధ్యతను కూడా తీసుకువస్తుందని చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధి తులకు భరోసా, నమ్మకం కలిగించే విధంగా పని చేయా లని, ముఖ్యంగా నిరు పేద ప్రజలకు పోలీసులు అండగా నిలవాలని సూచించారు.

# గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ

నారాయణపేట ఏప్రిల్ 4(లోకల్ గైడ్):గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ ఆధ్వ ర్యంలో గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తోపాటు ఉద్యోగ అవకాశా లు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని నారాయణపేట జిల్లా అధికారి యం. చత్రు ఒక ప్రకటనలో తెలిపారు. భారత్ పెట్రోలియం కార్పొరే షన్ లిమిటెడ్ వారి సమ న్వయం, కేరళ రాష్ట్రంలోని కొచ్చి, నందు గల నైపుణ్య శిక్షణాభివృద్ధి సంస్థ లో మే 2026 లో ప్రారంభమయ్యే తదుపరి బ్యాచ్ కోసం తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన యువతకు 25 సీట్లు కేటాయించబడినవనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ రాష్ట్రా నికి చెందిన అర్హులైన గిరిజన నిరుద్యోగ యువతీ యువ కుల నుండి దరఖాస్తులు కోరడం జరుగుతుందనీ తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తు లను పూర్తి చేసి ఈ నెల 10లోపు సమర్పించాలనీ తెలిపారు.ఇందులో ఇండస్ట్రి యల్ ఎలక్ట్రిషియన్ (ఆయిల్ ,గ్యాస్),ఇండస్ట్రియల్ వెల్డర్ (ఆయిల్ గ్యాస్),ప్రాసెస్ ఇన్స్టుమెం టేషన్ టెక్నీషియన్,ఫిట్టర్ ఫ్యాబ్రికేషన్,టెక్నీషియన్ ఎలక్ట్రానిక్, మాన్యు ఫ్యాక్చరింగ్ కోర్సులు ఉన్నాయని అన్నారు.శిక్షణ వ్యవధి 6 నెలలు ఉంటుందని, టెక్నికల్ డిప్లొమా పూర్తిచేసినవారు, ఫైనల్ ఇయర్ విద్యార్థులు, ఐ టి ఐ ఉత్తీర్ణత సాదించిన వారు25 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి 2 సంవత్సరాల సడలింపు ఉందని అన్నారు.శిక్షణలో ఉచిత వసతి , భోజనం, లెర్నింగ్ మెటీరి యల్స్, యూనిఫామ్, సేఫ్టీ షూస్ అందిస్తున్నట్లు తెలిపారు.శిక్షణ అనంతరం నేషనల్ కౌన్సిల్ ఫర్ వోకేషన ల్ మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికేట్ ప్రదానం చేసి ఉపాధి అవకాశం కల్పించబడు తుందని తెలిపారు.ఈ సువ ర్ణావకాశాన్ని వినియోగించు కావాలని జిల్లా కోరారు.

# కున్సీ లో ఉచిత దంత వైద్య శిభిరం



నారాయణపేట ఏప్రిల్ 4(లోకల్ గైడ్):క్రిష్ణ మండలం కున్సీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిభిరం విజయవంతం అయింది.డాక్టర్ సోంనాథ రెడ్డి దంత వైద్యులు ఆధ్వర్యంలో వారి వైద్య బృందం చేత ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మంట్లాడిన గ్రామ సర్పంచ్ ఎం. సురేష్, ఉపసర్పంచ్ యు.రాము బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన కన్న తల్లి దండ్రులను సొంత ఉరిని మర్చిపోరాదనే మాట ఏదైతే ఉందొ అదే స్పూర్తితో డాక్టర్ సోంనాథ్ రెడ్డి సొంత గ్రామ నికి సేవా చేయాలి, గ్రామ విద్యార్థులకు ప్రజలకు మంచి ఆరోగ్యం ఇవ్వాలనే లక్షంతో ఈ ఉచిత శిబిరం నిర్వహించ రాని అన్నారు.ఆరోగ్యమే మహా భాగ్యం అని వారిని ఆదర్శశీగా తీసుకొని విద్యా ర్థులు మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాల ని అన్నారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పుర ప్రము ఖులు విశ్రాంత ఉపాధ్యా యులు డి రాంచందర్ మాస్టర్, సుభాష్ గౌడ సోంశేఖర్ గౌడ్, శరణు గౌడ్, వెంకటరెడ్డి గౌడ నాగిరెడ్డి గౌడ, పి చిన్న శరణుగౌడ, జనార్దన్ ఉమ్మడి పాఠశాలల ఉపాధ్యాయ ప్రధానోపా ధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు గ్రామ యువ కులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు బాసట



లోకల్ గైడ్: ఖమ్మం :-మద్దులపల్లి మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభంఖమ్మం : రైతులు పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనితతో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శుభకార్యక్రమలకు హాజరుఅలాగే కూసుమంచి మండలం లోక్య తండా గ్రామంలో జరిగిన పలు వివాహ వేడుకలకు తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో లబ్ధిదారుడు దండి రామారావు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేదార్‌నాథ్ మంచు కొండల్లో సిద్దిపేట వారి అన్నదాన సేవ హరీష్ రావు ప్రశంస



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 04:మంచు కొండల్లో సైతం సిద్దిపేట అన్నదాన సేవలు అమోఘంగా కొనసాగుతున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి హరీష్ రావు అన్నారు.శనివారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేదార్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమానికి సంబంధించిన యాత్ర కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. అలాగే కేదార్‌నాథ్‌కు పంపించనున్న ఆహార పదార్థాల వాహనాన్ని కూడా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మానవ సేవే మాధవ సేవ” అనే భావంతో కేదార్‌నాథ్‌కు వచ్చే భక్తులకు అన్నదానం చేయడం ఎంతో గొప్ప సేవ అని పేర్కొన్నారు. ఎముకలు కొరికే చలిలో కూడా సేవా కార్యక్రమాలను కొనసాగించడం ప్రశంసనీయమని అన్నారు.ఈ నెల 22వ తేదీ నుండి ప్రారంభమయ్యే కేదార్‌నాథ్ యాత్ర సందర్భంగా యాత్రికులకు అన్నప్రసాదం అందించేందుకు సిద్దిపేట అన్నదాన సేవా సమితి ఏర్పాట్లు చేసింది. కేదారేశ్వరుని సన్నిధిలో ఇది ఆరో సారి నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమం కావడం విశేషం.ఈ సేవా కార్యక్రమం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షిస్తూ, ఇందులో పాల్గొంటున్న అందరినీ ఆయన అభినందించారు.

## శేరిలింగంపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం సందర్శించిన..కొమిరిశెట్టి సాయిబాబా

గౌలిదొడ్డి గ్రామంలో వైద్య శిబిరం నిర్వాహకులకు అభినందనలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల డివిజన్ లో గల గౌలిదొడ్డి గ్రామంలోని కేశవనగర్ గ్రౌండ్‌లో ఆర్ఎల్వై వస్తాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మెడికల్ క్యాంపును సందర్శించి, నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు రాగం జంగయ్య యాదవ్, రాగం హరి శంకర్ యాదవ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంజమ్మ, దారుగుపల్లి నరేష్, రమేష్ గౌడ్, షామ్లెట్ శ్రీనివాస్, భిక్షపతి, పరమేష్, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి, నారాయణ, నవాజ్, బాలమణి, మాధవి, సురేష్, స్థానికులు, తదితరులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లగొండ డి హాండ్స్ ఇండియా ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్ బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డు గ్రహీత.



(లోకల్ గైడ్)తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ 2025 ఉత్తమ ఫోటోజర్నలిస్టుల అవార్డు ప్రధాన కార్యక్రమం ఆదివారం హైదరాబాద్, నాంపల్లి, తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో జరగనుందిభారత మాజీ ఉప రాష్ట్రపతి ఏం. వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథి తెలంగాణ మీడియా అకాడమీ కె. శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ అతిథిగా మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక గౌరవ అతిథుల చేతుల మీదుగా నల్గొండ ది హాన్స్ ఇండియా ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్. బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డు అందుకోనున్నారు

# వలస కార్మిక చట్టం అమలు చేయాలి.

రైస్ ఇండస్ట్రీలో సర్వే-సీఐటీయూ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 (లోకల్ గైడ్)జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాల నుండి వలసలు వచ్చి పరిశ్రమలు నడవడానికి ఉపయోగపడుతున్న వలస కార్మికుల రక్షణ చేపట్టవలసిన బాధ్యత యాజమాన్యాలపై ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య అన్నారు.శనివారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కనగల్లు మండలం కురంపల్లి మహావీర్ రైస్ ఇండస్ట్రీ, పర్వతగిరి వెంకట సాయి రైస్ ఇండస్ట్రీ లలో పనిచేస్తున్న కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ వలస కార్మికులు దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఎలాంటి నష్టపరిహారాలు పొందలేకపోతున్నారని అన్నారు. రైస్ మిల్లులో హమాలీ పనులు, మిల్లు డ్రైవర్లుగా బీహార్ ,ఉత్తరప్రదేశ్ ,నేపాల్ లాంటి దేశం నుండి కూడా తెలంగాణకు వచ్చి పనులు చేస్తున్నారని ప్రభుత్వం వలస కార్మికుల చట్టం పగడ్బందీగా అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. లేబర్ అధికారులు వలస కార్మికుల సంఖ్య సేకరించాలని డిమాండ్ చేశారు ఈ రెండు రైస్ మిల్లులో అమాలి కార్మికులకు వసతి గృహాలు నిర్మించారని బాత్రూం మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ సర్వేలో సీఐటీయూ కనగాల మండల కన్వీనర్ నేలకొండరాసి లింగయ్య ,హమాలీ యూనియన్ నాయకులు బురకల నరసింహ కాడింగ్ బిక్షం, సూరజ్ పటేల్ సంతోష్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), నాంపల్లి, హైదరాబాద్ తొలి కాన్వొకేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), నాంపల్లి, హైదరాబాద్ తొలి కాన్వొకేషన్ వేడుకలుబషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్‌లో అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించబడ్డాయి. మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు విశిష్ట అతిథుల సమక్షంలో ఘనంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ గారు, గౌరవ అతిథులు మరియు ఇతర ప్రముఖులు సభను శోభాయమానంగా మార్చారు. వారి ప్రసంగాలు విద్యార్థులకు ప్రేరణనిచ్చి, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు మార్గదర్శకంగా నిలిచాయి.ఈ సందర్భంగా మొత్తం 362 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయబడగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. పట్టభద్రుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఎంతో గంభీరంగా, క్రమశిక్షణతో జరిగింది.వేదిక అలంకరణ, సౌండ్ సిస్టమ్, లైటింగ్, డిజిటల్ డిస్‌ప్లేలు వంటి అన్ని ఏర్పాట్లు అత్యుత్తమంగా ఉండటంతో కార్యక్రమం నిరాటంకంగా సాగింది. ముందస్తుగా రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రతి అంశం సమయపాలనతో నిర్వహించబడింది. రిజిస్ట్రేషన్, సీటింగ్, సర్టిఫికెట్ల పంపిణీ, భద్రత వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం కార్యక్రమ విజయానికి ప్రధాన కారణమైంది.ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ మాట్లాడుతూ, “మా కళాశాల తొలి కాన్వొకేషన్‌ను



విజయవంతంగా నిర్వహించడం చాలా గర్వకారణం. ఇది విద్యార్థుల కృషికి తగిన గౌరవాన్ని అందించిన వేడుకగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు” అని తెలిపారు.పరీక్షల నియంత్రణాధికారి డా. రావిరాల నరేష్ మాట్లాడుతూ, “అన్ని విద్యా పరమైన ఏర్పాట్లు ముందస్తుగా సమగ్రంగా చేయడం వల్ల కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా జరిగింది. ప్రతి విద్యార్థికి సరైన విధంగా సర్టిఫికెట్లు అందజేయగలిగాం. ఇది మా బృందం సమిష్టి కృషి ఫలితం” అని వివరించారు.విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రవేశ ద్వారాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, స్నాక్ బాక్సుల పంపిణీ, సీటింగ్ ఏర్పాట్లు అన్నీ సక్రమంగానిర్వహించబడ్డాయి.మొత్తానికి, ఈ తొలి కాన్వొకేషన్ వేడుక కళాశాల చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచి, సంస్థ ప్రతిష్టను మరింతగా పెంచింది. విద్యార్థుల విజయోత్సాహంతో నిండిన ఈ వేడుక అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది

## యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా శాంతి ఉద్యమాల్లో అందరూ భాగస్వాములు కావాలి.

ఏఐపిఎస్ఓ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే.వి.ఎల్.

ఈనెల 7న నల్లగొండలో యుద్ధానికి వ్యతిరేక ర్యాలీకి పిలుపు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4. (లోకల్ గైడ్). అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ, ప్రజల్లో శాంతి చైతన్యం పెంపొందించేందుకు జరుగుతున్న శాంతి ఉద్యమాల్లో అందరూ భాగస్వాములు కావాలని ఏఐపిఎస్ఓ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే.వి.ఎల్ పిలుపునిచ్చారు. అఖిల భారత శాంతి సంఘీభావ సంస్థ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం పట్టణంలోని పి ఆర్ టి యు భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కే.వి.ఎల్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధ వాతావరణం మానవాళికి తీవ్ర ముప్పుగా మారుతోందన్నారు. యుద్ధాల వల్ల సాధారణ ప్రజలే అత్యధికంగా నష్టపోతున్నారని, దేశాల మధ్య శాంతి, సహకారం అత్యవసరమని పేర్కొన్నారు.అమెరికాఇజ్రాయెల్ వలసాధిపత్య ధోరణి ప్రపంచ శాంతికి ప్రమాదంగా మారిందని ఆయన అన్నారు. ఈ రెండు దేశాల దుందుడుకు విధానాలు ప్రపంచాన్ని కల్లోలంలోకి నెట్టుతున్నాయని, ఇది కేవలం సంఘర్షణ మాత్రమే కాదని, ఒక మారణహోమంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట ఇరాక్ (2003), తరువాత వెనిజులా, ప్రస్తుతం ఇరాన్‌పై అమెరికా ఆధిపత్య వైఖరితో దాడులు కొనసాగుతున్నాయని విమర్శించారు. వనరుల కోసం ప్రారంభమైన ఈ యుద్ధాలు ఇప్పుడు నూతన వలసవాద భావజాలంతో నడిచే జాత్యహంకార దాడులుగా మారాయని, వారి లక్ష్యం ఆధిపత్యం తప్ప మరొకటి కాదని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ, యుద్ధాల ప్రభావంతో పెట్రోల్, గ్యాస్ మాత్రమే కాకుండా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సాధారణ ప్రజల రోజువారీ జీవితం దుర్భరంగా మారుతోందన్నారు. ఇప్పటికే ట్రంప్ విధించిన ఏకపక్ష సుంకాల ప్రభావంతో దెబ్బతిన్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరో ఆర్థిక మాంద్యం ముంగిట్లో ఉందని తెలిపారు.సీనియర్ నాయకుడు మల్లేపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ, యుద్ధానికి వ్యతిరేకంగా ఈనెల 7న నల్లగొండలో నిర్వహించనున్న శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు అనంతుల శంకరయ్య, కట్ట వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య, గుర్రం వెంకట్ రెడ్డి, పశాల శౌరయ్య, కోమటిరెడ్డి ప్రద్యుమ్న రెడ్డి, ముండ్ల ముత్యాలు, షరీఫుద్దీన్, పాణెం వెంకట్రావు, ఉప్పునూతల యాదగిరి, కర్నాటి వెంకటేష్, చలం పాండురంగారావు, గుండా లింగారెడ్డి, నిమ్మల భీమర్జున్ రెడ్డి, పి. బ్రహ్మాచారి, తెలగమల్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్వహించబోతున్న విజయోత్సవాలలో నిరసన తెలియజేస్తాం.

బీజేపీ రాష్ట్ర నాయకులు గోలి ప్రభాకర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4. (లోకల్ గైడ్).తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోతున్న విజయోత్సవాలలో నిరసన తెలియ చేస్తాం అని బీజేపీ రాష్ట్ర నాయకులు తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోలి ప్రభాకర్ డిమాండ్ చేసారు. తెలంగాణ దివ్యాంగులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మ్యానిపెస్టో లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసేలా ప్రభుత్వం పైన పోరాటం చేసేందుకు ఏర్పాటైనా మ్యానిపెస్టో సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం ఉదయం హైదరాబాద్ చైతన్యపురి మాధవరెడ్డి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన వివిధ వికలాంగుల సంఘాల సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు టీవీహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోలి ప్రభాకర్ మాట్లాడారు .ఈ సందర్భంగా ఈ నెల ప్రభుత్వం 22 న ప్రభుత్వం నిర్వహించబోతున్న విజయోత్సవ కార్యక్రమాలలో దివ్యాంగులు నిరసనలు తెలియచేయాలనీ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు లిఅధికారం లోకి వచ్చిన వెంటనే పింఛను మొత్తాన్ని 6 వేలకు పెంచి ఇస్తామని ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తామని బ్యాకలాగ్ పోస్టులు బర్తీ చేస్తామని వికలాంగుల అందరికి ఇండ్లు, ఉపాధి వంటి ఎన్నో హామీలు మ్యానిపిస్టో లో చేర్చి అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగులను పట్టించుకోవడం లేదని విమర్శించారు అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్న ఇంకా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టకపోవడం వల్ల వికలాంగుల హామీల సాధనకై ప్రభుత్వం పైన వత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ మ్యానిపిస్టో సాధన సమితి ఏర్పడింది తదుపరి కార్యాచరణ రూపొందించుటకొరకు శనివారం జరిగిన సమావేశంలో గోలి ప్రభాకర్ పాల్గొని మాట్లాడి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని అన్నారు.ఈ సమావేశం చెరుకు నాగభూషణం అధ్యక్షతన జరగగా వంశరాజ్ రామ్ చందర్ కొల్లి నాగేశ్వర్ రావు ఆంజనేయులు గౌడ్ మల్లేష్ యాదవ్ కోలా రాజ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో పిర్యాదుకు సత్వరమే పరిష్కారం

-సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 04 : అభివృద్ధి పదం లో ముందుకు వెళ్తున్న కారేపల్లి మండలం గాదెపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్, పాలకవర్గం. ఇటీవల నిర్వహించిన గ్రామ సభలో స్థానిక ఆంజనేయస్వామి ఆలయ పూజారి బోర్ మోటర్ పనిచెయ్యడం లేదని సభ ముఖంగా పంచాయతీ అధికారులకు పిర్యాదు చెయ్యడం జరిగింది.వెంటనే స్పందించిన సర్పంచ్ రంజిత్ కుమార్ ఆంజనేయ స్వామి ఆలయంలోనీ బోర్ కు సిబ్బంది తో మరమ్మతులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు సర్పంచ్ కు అభినందనలు తెలిపినారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జయప్రదం చేయండి - డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేష్.



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): నేడు ఆరాంఘర్ చౌరస్తా లో జరిగే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, దళిత బహుజన సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేష్ కోరారు. బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ సమావేశాన్ని శనివారం ప్రేమావతి పేటలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగా నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అరాంఘర్ చౌరస్తాలో ఆదివారం (ఏప్రిల్ 5వ తేదీ న నిర్వహించే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చెవిలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, ప్రభుత్వ చిప్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, దళిత సేన అధ్యక్షులు జేబీ రాజు, మాజీ శాసనమండలి చైర్మన్ కే స్వామి గౌడ్, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, ప్రముఖులకు ఆహ్వాన పత్రికలను అందజేశామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఎన్ నరసింహ, ప్రధాన కార్యదర్శి మంగళవారం శ్రీనివాస్, కోశాధికారి పలుగు చెరువు మహేందర్, ఉప కోశాధికారి ఎడ్లకాడి చంద్రశేఖర్, జయంతి ఉత్సవాలు వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్దాస్, ఎం ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు వనం నరసింహ మాదిగ, ఉత్సవ కమిటీ సభ్యులు పంపాల రాజు, ఎడ్ల కాడి సూర్యం, గుడిసె యాదయ్య, లలిత్ వర్రీ, కే హరినాథ్, గొంతు సురేష్, మంత్రి చంద్రశేఖర్, పచ్చ నర్సింగ్ రావు, గోల్కొండ రాజు, కే నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిలను మర్యాదపూర్వకంగా కలసిన హుస్నాబాద్ బార్ అసోసియేషన్..



హుస్నాబాద్, ఏప్రిల్ 4, లోకల్ గైడ్: సిద్ధిపేట జిల్లా కేంద్రంలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్‌కు ఇటీవలే ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు శనివారం జిల్లా జడ్జిలు సాయిరామదేవి , జయప్రసాద్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ముఖ్యంగా వారు, హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అభివృద్ధికి సంబంధించిన అంశాలను జడ్జిల దృష్టికి తీసుకుని వెళ్లారు. న్యాయవాదులకు ఆధునిక సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో బార్ అసోసియేషన్‌లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. డిజిటల్ లైబ్రరీ ద్వారా తాజా న్యాయ సమాచారాన్ని, తీర్పులను, చట్టపరమైన పుస్తకాలను సులభంగా అందుబాటులోకి తీసుకురావచ్చని, ఇది యువ న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా న్యాయవాదుల పనితీరును మెరుగు పరచ డానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి, కోర్టు పరిసరాల్లో సౌకర్యాల విస్తరణ వంటి అంశాలపై చర్చించారు.తీసుకెళ్లారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జిలు సాయిరామదేవి , జయ ప్రసాద్ లు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన కార్య వర్గ సభ్యులకు హార్దికశుభాకాంక్షలు తెలియజేశా రు. న్యాయవ్యవస్థ పట్ల తమ పూర్తి సహకారం ఉంటుందని వారు తెలిపారు. తమకు అందజేసిన వినతులను సానుకూలంగా పరిశీలిస్తామని జడ్జిలుహామీ ఇచ్చారని వారు తెలిపారు.ఈ భేటీ ద్వారా న్యాయవాదులు న్యాయ వ్యవస్థ మధ్య సమన్వయం మరింత బలపడుతుందని బార్ అసోసియేషన్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.జడ్జిలను కలిసిన వారిలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిని మల్లేశం, ఉపాధ్య క్షుడు బాకం సంపత్, సభ్య లు కన్నోజు రామకృష్ణ, బోయిని సదన్, కొంకట శ్రీనివాస్, జే. కిరణ్ కుమార్, దీకొండ ప్రవీణ్ కుమార్, బండ సంధ్యారాణి, సబ్బని శ్రీదేవి, ఉప్పరపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిలను మర్యాదపూర్వకంగా కలసిన హుస్నాబాద్ బార్ అసోసియేషన్..



హుస్నాబాద్, ఏప్రిల్ 4, లోకల్ గైడ్: సిద్ధిపేట జిల్లా కేంద్రంలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్‌కు ఇటీవలే ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు శనివారం జిల్లా జడ్జిలు సాయిరామదేవి , జయప్రసాద్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ముఖ్యంగా వారు, హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అభివృద్ధికి సంబంధించిన అంశాలను జడ్జిల దృష్టికి తీసుకుని వెళ్లారు. న్యాయవాదులకు ఆధునిక సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో బార్ అసోసియేషన్‌లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. డిజిటల్ లైబ్రరీ ద్వారా తాజా న్యాయ సమాచారాన్ని, తీర్పులను, చట్టపరమైన పుస్తకాలను సులభంగా అందుబాటులోకి తీసుకురావచ్చని, ఇది యువ న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా న్యాయవాదుల పనితీరును మెరుగు పరచ డానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి, కోర్టు పరిసరాల్లో సౌకర్యాల విస్తరణ వంటి అంశాలపై చర్చించారు.తీసుకెళ్లారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జిలు సాయిరామదేవి , జయ ప్రసాద్ లు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన కార్య వర్గ సభ్యులకు హార్దికశుభాకాంక్షలు తెలియజేశా రు. న్యాయవ్యవస్థ పట్ల తమ పూర్తి సహకారం ఉంటుందని వారు తెలిపారు. తమకు అందజేసిన వినతులను సానుకూలంగా పరిశీలిస్తామని జడ్జిలుహామీ ఇచ్చారని వారు తెలిపారు.ఈ భేటీ ద్వారా న్యాయవాదులు న్యాయ వ్యవస్థ మధ్య సమన్వయం మరింత బలపడుతుందని బార్ అసోసియేషన్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.జడ్జిలను కలిసిన వారిలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిని మల్లేశం, ఉపాధ్య క్షుడు బాకం సంపత్, సభ్య లు కన్నోజు రామకృష్ణ, బోయిని సదన్, కొంకట శ్రీనివాస్, జే. కిరణ్ కుమార్, దీకొండ ప్రవీణ్ కుమార్, బండ సంధ్యారాణి, సబ్బని శ్రీదేవి, ఉప్పరపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 4 .(లోకల్ గైడ్).తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి గిరిజన సంక్షేమం దివ్యాంగులు వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ సాధికారిక శాఖ మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలోఓయూ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వలిగొండ శ్రీనివాస్ కట్టెల శివకుమార్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవం నిర్వహణ

అందరూ ఆహ్వానితులే జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



లోకల్ గైడ్/ సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా ఈనెల 5వ తేదీ (ఆదివారం) ఉదయం 9.00 గంటలకు ఆర్ & బి కార్యాలయం పక్కన గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పుష్పమాలంకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని నటరాజ్ థియేటర్ పక్కన, కల్వకుంట రోడ్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, బడుగు బలహీన వర్గాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.౹19:02, 04/04/20266 +91 6281 634 764: ఈరోజు వ్యవసాయ మార్కెట్ కమిటీ ' లోకల్ గైడ్ ' ఖమ్మం' మద్దులపల్లి మార్కెట్ యార్డ్ నందు మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎదులాపురం వారి ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ాావీజ మద్దులపల్లి మార్కెట్ యార్డ్ నందు ఈరోజు చైర్మన్ శ్రీయుత బైరు హరినాథ్ బాబు గారు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఐమీా అలీం గారు,ఐజూ గంగాధర్ గారు,ఐవీ మార్క్ ఫెడ్ సునీత గారు,ాూా మరియు సొసైటీ ఐఱూ, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మరియు రైతులు ప్రజా ప్రతినిధులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్మనీలో ఉద్యోగావకాశాలు యువతకు స్వర్ణావకాశం

లోకల్ గైడ్ /సంగారెడ్డి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖ పరిధి లో పనిచేస్తున్న తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టి ఓ ఎం సి ఓ ఎం) రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ ద్వారా రాష్ట్రానికి చెందిన అర్హత కలిగిన, నైపుణ్యంతో కూడిన మరియు అర్ధ నైపుణ్య కార్మికులకు విదేశీ ఉద్యోగావకాశాలు కల్పించడానికి నియామక డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లుజిల్లా ఉపాధి అధికారి, నిర్మల శనివారం నాడు తెలిపారు. టామ్ కామ్ గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరీ, జపాన్, పోలాండ్, గ్రీస్, రొమేనియా, యుఎఈ, సౌదీ అరేబియా, యుకే తదితర దేశాల్లో ప్రభుత్వ మరియు ప్రైవేట్ నమోదిత సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పరచుకుందనీ తెలిపారు.ప్రస్తుతం జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగాలకు అవకాశాలు ఉన్నాయనీ, ఎలక్ట్రిషియన్ ట్రేడ్‌లో అర్హతతో పాటు కనీసం 2 సంవత్సరాల అనుభవం కలిగిన, 19 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఆసక్తి అర్హత గల అభ్యర్థులు తమ నవీకరించిన బయోడేటాను ఇమెయిల్ చిరునామాలకు, వెబ్ సైట్ లో పంపవచ్చనీ తెలిపారు. మరిన్ని వివరాలకు9440049520 / 9440052081 లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. టి ఓ ఎం సి ఓ ఎం ఆధ్వర్యంలో ఈనెల 7న గవర్నమెంట్ ఐటీఐ కాలేజ్, పటాంచేరు ,బీరంగూడ కమాన్ సమీపంలో గలఅడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జిల్లాకు చెందిన అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ ( టి ఓ ఎస్ ఎస్ ) పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

అడిషనల్ కలెక్టర్ పాండు



లోకల్ గైడ్ /సంగారెడ్డి: సంగారెడ్డి, జిల్లాలో ఏప్రిల్/మే 2026లో నిర్వహించనున్న ఎస్ఎస్‌సి మరియు ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ (టాూ) పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపట్టాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పాండు ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన ఆయన ఛాంబర్‌లో ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత, మెడికల్ కిట్ వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ బృందాల నియామకం, పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణపై సంబంధిత శాఖలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లు అనుమతించకూడదని ఆదేశించారు.ఎస్ఎస్‌సి మరియు ఇంటర్మీడియట్ (టాూ) పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 20 నుండి 27 వరకు నిర్వహించబడతాయనీ, ప్రతిరోజూ రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని,జిల్లాలో మొత్తం 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని ,అందులో ఎస్ఎస్‌సి పరీక్షలకు 10 కేంద్రాలు, ఇంటర్మీడియట్ పరీక్షలకు 18 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి తెలిపారు. ఎస్ఎస్‌సి పరీక్షలకు 2,692 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ పరీక్షలకు 5,065 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు.ఈ సమావేశంలో విద్య, పోలీస్, పోస్టల్, టీజీఆర్టీసీ, వైద్య ఆరోగ్య, ట్రాన్స్‌కో, ఆర్డబ్ల్యూఎస్, ఇంటర్మీడియట్ మరియు రవాణా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తంగేలపల్లిలో శ్రీ నంధీశ్వర, ధ్వజస్తంభ ప్రతిస్థాపన మహోత్సవాలు

ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలోని తంగెలపల్లి గ్రామంలో శివాలయంలో శ్రీ నందీశ్వర ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవాల్లో భాగంగా జరుగుతున్న పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయాలలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన అత్యంత పవిత్రమైనదని,ఇది ఆలయ నిర్మాణంలో వెన్నెముక వంటిదని దైవశక్తిని ఆలయంలోకి ఆకర్షించి, భక్తులకు దైవదర్శనం ముందు సూచనగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఉమెంతాల సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,విశ్వనాధ్ పూర్ సర్పంచ్ శ్రీలత రాములు,ఉత్తరాస్ పల్లి సర్పంచ్ నందు,ఉపసర్పంచ్ హలీం బాయ్,మాజీ సర్పంచులు బాల్ రాజ్,గోపాల్ నాయక్,వెంకటేష్,జనార్దన్ గౌడ్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు జగదీష్ శ్రీశైలంగౌడ్,రవీందర్ గౌడ్,నర్సిములు,పెర్మల్ రెడ్డి, పులిందర్ రెడ్డి,నగేష్ ప్రవీణ్,హన్మంత్,యాదయ్య, వెంకటేష్,క్రిష్ణ బండి శేఖర్,కొత్త బాల్ రాజ్,చెంద్రయ్య,శ్రీను,శ్రీకాంత్ గౌడ్, యాదగిరి,సిహెచ్ రాము,బాగల్ల రాములు, కబీర్ దాస్,గణేష్ నగేష్,క్రిష్ణ,ప్రశాంత్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ వినియోగానికి పనికిరాని, పాడైన చక్కెర వేలం.... పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత

ఖమ్మం, ఏప్రిల్ -04:లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ ద్వారా జిల్లాలో మానవ వినియోగానికి పనికిరాని, పాడైపోయిన చక్కెర కోసం వేలం పాట నిర్వహిస్తున్నట్లు పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 23.842 మెట్రిక్ టన్నుల చక్కెర వేలం వేయనున్నట్లు, ఖమ్మం అర్బన్, నేలకొండపల్లి, వైరా, ఎన్కూరు, సత్తుపల్లి ఎం.ఎల్.ఎస్. పాయింట్లలో వేలం పాట నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఖమ్మం అర్బన్‌లో 0.538 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 8న, నేలకొండపల్లిలో 5.013 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 9న, ఎన్కూరులో 0.067 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 10న ఉదయం 11.00 గంటలకు, అలాగే వైరాలో 12.523 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 9న, సత్తుపల్లిలో 5.701 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 10న సాయంత్రం 4 గంటలకు వేలం నిర్వహించ బడతాయని తెలిపారు.తెలంగాణలోని డిస్టిల్లరీ యూనిట్ల నుండి టన్నులు ప్రాతిపదికన వేలం రేట్లు ఆహ్వానించబడతాయని, వేలం విజేత అన్ని ఎత్తే, శుభ్రపరిచే ఖర్చులను భరించాల్సి ఉంటుందని ఆ ప్రకటనలో తెలిపారు.

# సియంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**తంగేలపల్లి గ్రామంలో లబ్ధిదారులకు మండల నాయకుల చేత చెక్కులు అందజేత**



( లోకల్ గైడ్ షాద్ నగర్) ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలోని సోమారంపాడ్ గ్రామానికి చెందిన బోల యాదయ్య,శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన మేడిపల్లి నవీన్,గంగన్నగూడ గ్రామానికి చెందిన నరసింహారెడ్డి, కొందుర్గ్ గ్రామానికి చెందిన గుండమల్ల జగదీశ్వర్ గౌడ్,అయోధ్యపూర్ తాండ గ్రామానికి చెందిన కేతావత్ సక్రి,వెంకిర్యాల్ గ్రామానికి చెందిన మోత్కూరి చంద్రయ్య,టేకులపల్లి గ్రామానికి చెందిన పత్తి నవీన్ తదితరులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్థానిక మండల మరియు ఆయాగ్రామాల నాయకుల చేతుల మీదుగా తంగెలపల్లి గ్రామంలో లబ్ధిదారులకు అందింప చేశారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఉమెంతాల సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,విశ్వనాధ్ పూర్ సర్పంచ్ శ్రీలత రాములు,ఉత్తరాస్ పల్లి సర్పంచ్ నందు,ఉపసర్పంచ్ హలీం బాయ్,మాజీ సర్పంచులు బాల్ రాజ్,గోపాల్ నాయక్,వెంకటేష్,జనార్దన్ గౌడ్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు జగదీష్ శ్రీశైలంగౌడ్,రవీందర్ గౌడ్,నర్సిములు,పెర్మల్ రెడ్డి, పులిందర్ రెడ్డి,నగేష్ ప్రవీణ్,హన్మంత్,యాదయ్య, వెంకటేష్,క్రిష్ణ బండి శేఖర్,కొత్త బాల్ రాజ్,చెంద్రయ్య,శ్రీను,శ్రీకాంత్ గౌడ్, యాదగిరి,సిహెచ్ రాము,బాగల్ల రాములు, కబీర్ దాస్,గణేష్ నగేష్,క్రిష్ణ,ప్రశాంత్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



లోకల్ గైడ్/ సంగారెడ్డి :సంగారెడ్డి నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలు, ముఖ్యంగా రైతుల సమస్యలపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ని కలిసి పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన కోరారు.ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధాన అంశాలు c టి జి ఐ ఐ సి కు భూముల కేటాయింపు ప్రక్రియ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. భూములు కోల్పోవడం వల్ల వారి జీవనోపాధి దెబ్బతింటోందని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేస్తూ, ప్రస్తుతం అదే భూములను టి జి ఐ ఐ సి పేరుతో ఎస్సీ, ఎస్టి , బీసీ వర్గాల నుంచి తీసుకుంటు న్నారని ఆరోపించారు.c కొంతమంది వ్యక్తులకు అనుకూలంగా భూముల కేటాయింపులు జరుగు తున్నాయని పేర్కొన్నారు.ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో గ్రామాల అభివృద్ధి, అవసరాల కోసం భూములు లేకపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇసుక మాఫియా విచ్చలవిడిగా కొనసాగుతుందని, దీనిని నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శిస్తూ, వెంటనే కట్టడి చేయాలని కోరారు . అదనంగా,చిమ్నాపూర్ గ్రామ ప్రజల భూ సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు.సైదాపూర్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.కంది మండలం బేగంపేట గ్రామంలో వాటర్ ట్యాంక్ ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, అక్రమాలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు తెలిపారు.

## ఏప్రిల్ 9 నుంచి 24 వరకు

# 'ప్రధాన్ మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్'



**- గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీయడమే ప్రధాన లక్ష్యం**

**- యం.పి డి.కె అరుణ.**

మహబూబ్ నగర్ మార్చ్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్‌నగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో ఏప్రిల్ 9 నుంచి 24 వరకు నిర్వహించనున్న 'ప్రధాన్ మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్' ద్వారా గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని మహబూబ్‌నగర్ యం. పి డి. కె అరుణ పేర్కొన్నారు.ఈ క్రీడా మహోత్సవానికి సంబంధించి శనివారం మహబూబ్‌నగర్‌లోని ఐ.డి ఓ.సి కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండల, అసెంబ్లీ స్థాయి ఇన్‌చార్జులు, జిల్లా విద్యా శాఖ అధికారులు, యువజన క్రీడాశాఖ అధికారులు, పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు సమన్వయంతో పని చేసి ఈ క్రీడ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం ఏప్రిల్ 9న నారాయణపేటలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి జట్లు ఏప్రిల్ 6లోపు ఆఫ్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 9 నుంచి 15 వరకు మండల స్థాయి పోటీలు, ఏప్రిల్ 15 నుంచి 20 వరకు అసెంబ్లీ స్థాయి పోటీలు, ఏప్రిల్ 21 మరియు 22 తేదీల్లో పార్లమెంటరీ స్థాయి పోటీలు నిర్వహించబడతాయని చెప్పారు.ఏప్రిల్ 23న పరుగు పందాలు నిర్వహించబడతాయని, ఏప్రిల్ 24న బహుమతుల ప్రదానోత్సవం మరియు ముగింపు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఆ రోజున తెలంగాణ గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.ఈ క్రీడా మహోత్సవంలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, క్రికెట్ అనే నాలుగు ప్రధాన క్రీడలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి మండలంలో ప్రతి క్రీడకు ఒక కోఆర్డినేటర్ చొప్పున నలుగురిని నియమించి పోటీల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.క్రీడా వేదికల వద్ద సరైన మైదానాలు, గ్రౌండ్ మార్కింగ్, నీడ కోసం టెంట్లు, తాగునీటి సదుపాయం, అలాగే గాయాల నివారణకు తగిన వైద్య సదుపాయాలు మరియు ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోటీలు సజావుగా సాగేందుకు పోలీసు భద్రతను కూడా కల్పించాలని సూచించారు.యువత శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని, డ్రగ్స్ వంటి చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని ఎంపీ పేర్కొన్నారు. మొబైల్ ఫోన్‌లకు అలవాటు పడిన పిల్లలకు కూడా ఇది మంచి అవకాశమని, తమ ప్రతిభను చాటుకునే వేదికగా ఉపయోగించుకోవాలని యువతను పిలుపునిచ్చారు.మండల ఇన్‌చార్జులు నమోదు చేసుకున్న జట్లకు క్రీడా కిట్లు పంపిణీ చేసి, పీఈటీలతో సమన్వయం చేసుకుని పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ క్రీడలలో పురుషులతో పాటు స్త్రీలు, బాలికలకు కూడా ప్రాముఖ్యత ఇచ్చి వారిని క్రీడలలో పాల్గొనేవిధంగా ప్రోత్సహించాలని యం.పి. డి.కె అరుణ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మహబూబ్‌నగర్ జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, నారాయణపేట జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేష్, జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, వనపర్తి జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ మల్లికార్జున్, పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లు, మండల స్థాయి ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి ఖండన

**ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కాంగ్రెస్ దౌర్జన్యం బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్**



చర్ల : లోకల్ గైడ్ :ప్రతిపక్ష నాయకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన పిరికిపంద దాడిని చర్ల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన అని చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ 9 సంవత్సరాల పరిపాలనలో ఎప్పుడూ కూలగొట్టడాలు, దౌర్జన్యాలకు పాల్పడలేదని, ప్రజాస్వామ్య పద్ధతిలోనే పాలన సాగించిందని తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడి క్యాంపు కార్యాలయంపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా లేదా అనే సందేహం కలుగుతోందన్నారు. దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు అడ్డుకోకపోవడం విచారకరమని పేర్కొన్నారు.ఇప్పటికే గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ప్రకటించిన 6 గ్యారంటీలను అమలు చేయకపోవడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం, బీద ప్రజల ఇళ్లను కూల్చివేయడం వంటి చర్యలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తమ తీర్పు చెబుతారని దొడ్డి తాతారావు స్పష్టం చేశారు.

# శంషాబాద్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేత



శంషాబాద్, ఏప్రిల్ 4; ( లోకల్ గైడ్);శంషాబాద్ లో అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి ఉక్కు పాదం ఆపింది. శంషాబాద్ -రాల్లగూడ రోడ్డు విస్తరణలో భాగంగా శనివారము రోడ్డుకిరిపక్కల ఆక్రమణలు అధికారులు తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు నాక్రమిస్తూ వేసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ



సందర్భంగా చేసుకుంది. స్థానిక భవనాలు యజమానులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా అధికారులు ససేమిరా ఒప్పుకోలేదు. పోలీస్, జిహెచ్ఎంసి, ట్రాఫిక్ పోలీస్, ఇతర శాఖల అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. శరవేగంగా రోడ్డు విస్తరణపనులు పూర్తి చేసినందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఇదిలా ఉండగా అధికారులు కూల్చివేసే భవన నిర్మాణాలలో మిగులు భవనాలకు నష్టం కలగకుండా చూడాలని శంషాబాద్ సర్కిల్ జోనల్ కమిషనర్ చంద్రకళను కలిసి స్థానిక నేతల విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



మహబూబ్ నగర్ మార్చి 4 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ ల తో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఓటర్ల మ్యాపింగ్, బూత్ స్థాయి అధికారుల శిక్షణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించాలని, బూత్ స్థాయి అధికారులు మ్యాపింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జరిగేలా కృషి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణ అందించాలని, బూత్ స్థాయి ఏజెంట్లకు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు శిక్షణ సంబంధిత మెటీరియల్ అందజేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉండకుండా చూసుకోవాలని, ఎక్కడైనా ఖాళీలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులను నియమించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని తెలిపారు.మహబూబ్ నగర్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ,ఆర్.డి. ఓ నవీన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరాంఘర్ చౌరస్తాలో పుట్ పాత్ ఆక్రమణ తొలగింపు



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): ఆరాంఘర్ చౌరస్తా నుంచి మెహిది పట్నం వైపువెళ్లే మార్గంలో వెలసిన పుట్ పాత్ ఆక్రమణలను జీ హెచ్ ఎం సి అధికారులు జేసిబిల సహాయంతో శనివారం తొలగించారు. పిస్తా హౌస్ నుంచి పీవీఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ వే ర్యాంప్ వరకు పుట్ పాత్ అక్రమణల వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఈ ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. ప్రధానంగా నగరం నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వీ ఐ పీ లు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రధానంగా ఆరాంఘర్ చౌరస్తా లోని పిస్తా హౌస్ ముందు వాహనాల అక్రమ పార్కింగ్, పుట్ పాత్ అక్రమణాల వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్య తీవ్ర మౌతుంది. ఈ సమస్యపై ప్రజలనుంచి అనేక ఫిర్యాదులు అధికారులకు వెళ్ళాడంతో జీహెచ్ ఎం సి, ట్రాఫిక్, ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయంతో ఈ ఆక్రమణలను కూల్చివేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ఆడబిడ్డలకు కానుకగా అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ



'లోకల్ గైడ్' ఖమ్మం' కార్యక్రమాన్ని నేడు అనగా డివిజన్ లో కవిరాజ్ నగర్ రోడ్ నెంబర్ 15 లో సాయిబాబా గుడి దగ్గర మన డివిజన్ కార్పొరేటర్ సరిపూడి రమాదేవి సతీష్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరిపూడి రమాదేవి సతీష్ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమాకిని కట్టుబడి ఉంది అని, ఆర్థికంగా బలహీనవర్గాల మహిళలకు తెలంగాణ ప్రభుత్వం మద్దతు ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర పద్మజ రెడ్డి సారధి రమేష్ గారు తతిదరులు పాల్గొన్నారు.

# బీసీల లెక్కలు తేల్చాల్సిందే - మాజీ ఎంపీ హనునంత రావు

**బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**"జన గణన సెన్సెస్" పై మాజిగూడ ప్రెస్ క్లబ్ లో రాజకీయ పార్టీలు కుల సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



( లోకల్ గైడ్ షాద్ నగర్) కేంద్ర ప్రభుత్వం చేపట్టదలచిన డిజిటల్ సెన్సెస్ ప్రక్రియపై మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంత రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో కుల గణన నిర్వహించే సమయంలో కేవలం ఎస్సీ, ఎస్టీల వివరాలు మాత్రమే సేకరిస్తూ ఓబీసీలను విస్మరించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఓబీసీలు కూడా దారిద్ర్యరేఖకు దిగువన మగ్గుతున్నారని, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులతో కూడిన వివరాలను సేకరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. కేవలం హిందువుల ఓట్లతో గెలవాలని చూస్తున్న బీజేపీకి, ఓబీ ప్రయోజనాలు పట్టవా అని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు మాట్లాడుతూ.. బీసీ లు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ఫలాలు అందాలంటే రాజ్యంగ బద్దంగా రిజర్వేషన్ సాధించాల్సిన అవసరం ఉండాలని పేర్కొన్నారు. అన్ని బిసి సంఘాలు సంఘటితంగా పని చేస్తేనే మన హక్కులను సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ హనుమంతరావు,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవి,ఇతర బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన సర్వేలో ఆదివాసుల కోసం ప్రత్యేక 'రీజియన్ కాలమ్' ఏర్పాటు చేయాలి

**గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం డిమాండ్**



చర్ల : లోకల్ గైడ్ :దేశవ్యాప్తంగా 2027లో జరగనున్న జనగణన సర్వేలో ఆదివాసుల కోసం ప్రత్యేక 'రీజియన్ కాలమ్' ఏర్పాటు చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న సుమారు రూ 10 కోట్ల మంది ఆదివాసుల ప్రత్యేక సంప్రదాయాలు, ఆచారాలను గుర్తించి, వారిని ప్రత్యేకంగా నమోదు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశం సీనియర్ నాయకులు వాసం ముసలయ్య అధ్యక్షతన నిర్వహించారు. చర్ల మండలంలోని తుడుం దెబ్బ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన 78 సంవత్సరాలు గడిచినా ఆదివాసుల సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఆదివాసులపై దాడులు, హత్యలు, దురాగతాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. 2027 జనగణనకు ముందు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసుల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలను సమగ్రంగా అధ్యయనం చేయాలని పాయం సత్యనారాయణ సూచించారు. ఆ నివేదిక ఆధారంగా జనగణనలో ప్రత్యేక రీజియన్ కాలమ్‌ను ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాటి రామకృష్ణ, పూనెం వరప్రసాద్, కలాం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీ కారుకే... చైర్ పర్సన్ గా గొడిసెల సంధ్యారాణి......

**వైస్ చైర్ పర్సన్ గా మిట్టపల్లి సరిత...**



మంచిర్యాల జిల్లా లోకల్ గైడ్ :క్యాతనపల్లి చైర్ పర్సన్ గా గొడిసల సంధ్యారాణి,వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత (సిపిఐ)లు ఎన్నికయ్యారు. క్యాతనపల్లి మున్సిపాలిటీపై బిఆర్ఎస్,సిపిఐ కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు.ఎది ఏమైనా బాల్క సుమన్ తన పట్టు నిలుపుకున్నాడు. కాగా క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ ఎన్నికల ఓటింగుకు కాంగ్రెస్ కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో బిఆర్ఎస్ సిపిఐ అభ్యర్థులు చైర్ పర్సన్,వైస్ చైర్మన్ ల ఎంపిక సులువు అయింది.క్యాతనపల్లి ఎన్నికల నిర్వహణకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్వయంగా రంగంలోకి దిగి తన పర్యవేక్షణలో డిసిపి ఎ భాస్కర్, ఏసీపీలు కిరణ్ కుమార్ ప్రకాష్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిఐలు,ఎస్ఐలు సిబ్బంది ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు



# పాప భారమును తొలగించిన లోక రక్షకుడు ఏసుక్రీస్తు మానవాళికి నిత్య రాజ్యమును సిద్ధం చేసిన యేసుక్రీస్తు

**కల్లూరులో ఘనంగా రన్ ఫర్ జీసస్**


**ప్రేమ, క్షమాపణల సందేశంతో మార్మోగిన పట్టణం**

**గుడ్ ఫ్రైడే ఈస్టర్ సందర్భంగా ప్రత్యేకమైన ప్రార్థనలు**




కల్లూరు,:లోకల్ గైడ్ :మానవాళి పాప వారము తొలగించి నిత్య రాజ్యాన్ని అనుగ్రహించుట కొరకు లోక రక్షకుడిగా ఏసుక్రీస్తు ప్రభువు ఈ లోకానికి మానవ రూపం ధరించుకొని వచ్చాడని అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోష్ కుమార్ అన్నారు. శనివారం కల్లూరు మున్సిపాలిటీలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఎఐసిసి మండల కమిటీ అధ్యక్షులు రెవరెండ్ తేళ్ల ఎబినేజర్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు ప్రేమ, శాంతి, క్షమాపణల సందేశాన్ని ప్రజల్లో విస్తరించాలనే ఉద్దేశంతో ఈ రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు రెవరెండ్ నిర్మల్ కుమార్ ప్రార్థనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఎన్ఎస్పి క్రాస్ రోడ్డు నుండి నూతన బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించగా, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్టణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు.ముఖ్య అతిథుల చేత రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోష్ కుమార్, ఆర్‌సీఎం చర్చ్ ఫాదర్ రెవరెండ్ సురేష్, సిఎస్ఐ చర్చ్ పాస్టర్ రెవరెండ్ భాస్కరరావు హాజరై రిబ్బన్ కట్ చేసి ర్యాలీని ప్రారంభించారు. వారు ర్యాలీలో పాల్గొని ప్రజలను ఉత్సాహపరిచారు.యేసు సందేశం ప్రపంచానికి మార్గదర్శకం అని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు యేసుక్రీస్తు ప్రభువు నరవతారీగా లోకానికి వచ్చాకే ప్రేమ, క్షమాపణల అసలైన అర్థం మానవాళికి తెలిసిందని తెలిపారు. యేసు ప్రభువు బోధనలు ప్రపంచానికి శాంతి, సమాధానాన్ని అందించాయని పేర్కొన్నారు. ఆయన జననం, సిలువపై మరణం, పునరుత్థానం ద్వారా మానవాళికి నిత్య రక్షణ, నిత్యజీవం, నిత్య రాజ్యాన్ని సిద్ధం చేశారని వివరించారు.యేసు క్రీస్తు పాపభారాన్ని తొలగించేందుకు లోకరక్షకుడిగా ఈ లోకానికి వచ్చాడని, మానవాళికి సమాధానం చూపించేందుకు సమాధానకర్తగా జన్మించాడని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడిస్తే సమాజంలో శాంతి, సౌభాగ్యం నెలకొంటుందని పేర్కొన్నారు.గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పర్వదినాల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేశ క్షేమం, శాంతి, భద్రత, సౌభాగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమం కల్లూరులో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ ఏసుక్రీస్తు సందేశాన్ని ప్రజలలో విస్తరించిన ఒక విశేష కార్యక్రమం గా నిలిచింది.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి దేవిడ్ రాజు, మండల అధ్యక్షులు రెవరెండ్ ఎబినేజర్, నియోజకవర్గ అధ్యక్షులు పీడీ దాసు, కన్వీనర్ కెనడి రాజు, గౌరవ సలహాదారులు బ్రదర్ టి. సంజీవరావు, ఎఐసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాళ్ల దయాకర్, వైస్ ప్రెసిడెంట్ జాన్ పరంజ్యోతి, సుందర్ రాజు, ప్రధాన కార్యదర్శి రాయల తిమోతి, కోశాధికారి గౌడిపేరు జీవన్ కుమార్, మండల నాయకులు మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆదూరి రాజశేఖర్, ప్రచార కార్యదర్శి థామస్, బాల సుందరం, షాలెం దాసన్న, భాస్కర్, సత్తుపల్లి మండల అధ్యక్షులు రవి, తల్లాడ, వైరా మండలాల నాయకులు, యూత్ నాయకులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పోలీస్ సేవలు సిద్దిపేటలో 'ఆన్‌సైట్ ప్రారంభం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 04: సిద్దిపేట లో ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా మరియు పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో సిద్దిపేట పోలీసులు 'ఆన్‌సైట్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, వారు ఉన్న ప్రదేశంలోనే ఖీ×= నమోదు చేసే సౌకర్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. హత్యాయత్నం, అత్యాచార ప్రయత్నం, దోపిడీ/చోరీ, మహిళలు మరియు చిన్నారులపై నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ/ఎస్టీ కేసులు, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి కేసుల్లో ఈ సేవ అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాధితుల నివాసం, ఆసుపత్రి, రక్షణ ప్రదేశం లేదా సంఘటన చోటుచేసుకున్న ప్రాంతంలోనే పోలీస్ అధికారులు ఖీ×= నమోదు చేస్తారని వివరించారు. దీంతో ఆధారాల సేకరణ వేగవంతమవడంతో పాటు, నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ విధానం ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు, మహిళలు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. సమయం ఆదా కావడంతో పాటు బాధితులకు తక్షణ సహాయం అందుతుందని చెప్పారు. ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, 'ఆన్‌సైట్ ద్వారా పోలీసులు మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తారని, ఇది ప్రజల నమ్మకాన్ని పెంచే కీలక నిర్ణయమని తెలిపారు. సిద్దిపేట పోలీసులు ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా మరిన్ని వినూత్న సేవలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నారని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ పేర్కొన్నారు

# తిరుమలగిరి సాగర్ మండలంలో పెండింగులో ఉన్న ఫారెస్ట్ భూములకు త్వరితగతిన డి - ఫామ్ పట్టాలు ఇవ్వాలి.

నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4. (లోకల్ గైడ్) నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమల గిరి సాగర్ మండలంలో పెండింగ్ లో ఉన్న ఫారెస్టు భూములకు త్వరితగతిన డి -ఫామ్ పట్టాలు ఇవ్వాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి కోరారు. శనివారం నాగార్జునసాగర్ లోని విజయ విహార్ లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో తిరుమలగిరి సాగర్ మండలంలో పెండింగ్ భూముల సమస్యలపై నిర్వహించిన సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడుతూ టీ సాగర్ మండలంలో దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా అటవీ భూములు సాగు చేసుకుంటున్న పేద రైతులకు డి- ఫామ్ పట్టాలు ఇవ్వాలని, అసైన్మెంట్ భూముల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫారెస్ట్ భూములకు డి-ఫామ్ పట్టాలిచ్చే ప్రక్రియ కొనసాగుతున్నదని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూముల పై ప్రస్తుతం ఉన్న వారిని గుర్తించేందుకు ప్రత్యేకంగా నాలుగు బృందాలు ఏర్పాటు చేశామని గ్రామ స్థాయిలో సర్వే నిర్వహించి, గ్రామ సభల ద్వారా ధృవీకరణ చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 12,000 ఎకరాల భూమి సర్వే పూర్తయిందన్నారు. సర్వే నంబర్ల ఆధారంగా రికార్డులు సిద్ధం చేస్తున్నామని వివరించారు. రైతుబంధు వంటి పథకాలు దుర్వినియోగం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించడంలో చొరవ తీసుకోవడం జరిగిందని చెప్పారు. ఫారెస్టు భూములకు సంబంధించి రెవెన్యూ అధికారులు, సిబ్బంది త్వరితగతిన వెరిఫికేషన్ పూర్తి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,,తిరుమలగిరి సాగర్ తహసిల్దార్ అనిల్ తదితరులు ఈ సమీక్షా సమావేశంలో ఉన్నారు.

# సూపర్ ట్విన్ సిటీస్ ఉన్నత పాఠశాల

పట్టభద్రుల దినోత్సవ వేడుకలు సుందర విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు కరస్పాండెంట్ డా. ఎంశ్రీ చంద్రమోహన్




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 04( లోకల్ గైడ్ ప్రతినిధి)శనివారం నాడు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోసూపర్ ట్విన్ సిటీస్ ఉన్నత పాఠశాలపట్టభద్రుల దినోత్సవ వేడుకలు కస్పాండెంట్ ప్రిన్సిపాల్ డా. ఎం చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాలేరు వెంకటేష్ అంబర్పేట నియోజకవర్గం ఎమ్మెల్యే మరియుబి. ప్రతాప్ కుమార్ ,ఏ.ఎస్.పి. నిఘా ఆఫీసర్ నల్గొండ డిస్టిక్ ఎస్. శ్రవణ్ కుమార్ ,న్యూ ఎరా జూనియర్ కాలేజ్ డైరెక్టర్ మహమ్మద్ రావుఫుద్దీన్ , రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఎం శశికళ కరస్పాండెంట్ డాక్టర్ ఎం చంద్రమోహన్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు సభికులను ఆనంద పులకింతలను చేసింది బెస్ట్ పర్ఫామెన్స్ ప్రదర్శన చేసిన విద్యార్థినిలకు బహుమతులు ముఖ్య అతిధులు చేతుల మీదుగా ప్రధానం చేశారు ఈ సభలో పాల్గొన్న విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ వేడుకలు ప్రతి సంవత్సరం జరుపుకోవడం వలన విద్యార్థులలో నూతన ఉత్సాహం వెల్లువిరుస్తుందని మానసిక ఉల్లాసం పెరుగుతుందని వారు పాఠశాల కరస్పాండెంట్ చంద్రమోహన్ కి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం,బెల్లంపల్లి,కాసిపేట,తాండూరు మండలాల నాయకులు కార్యకర్తలకు బెల్లంపల్లి పట్టణంలో మండల ప్రశిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మంచిర్యాల జిల్లా ఇంచార్జి కన్నెబోయిన ఓదెలు అతిధులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం బిజెపి మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతు పరమ పూజ మోహన్ భగవత్ తెలిపిన పంచ పరివర్తన గురించి కార్యకర్తలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. సమాజంలో మన జీవన శైలి గురించి దేశ పౌరిని బాధ్యతలు కుటుంబంలో మన బాధ్యత కార్యకర్తలకు వివరించారు. ఈ శిబిరంలో మాజీ శాశనసభ్యులు అమరాజుల శ్రీదేవి,కొయ్యల హేమాజీ,బిజెపి ప్రధాన కార్యదర్శి ఎనగందుల జిల్లా ఉపాధ్యక్షులు క్రిష్ణ మూర్తి,జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట క్రిష్ణ,జిల్లా కార్యదర్శులు రాచర్ల సంతోష్,వైద్య శ్రీధర్,పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి,గజెల్లి రాజ్ కుమార్,సూరం సంపత్,భరత్ పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం....



లోకల్ గైడ్ మాదాపూర్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేటలో శనివారం వాటర్ వర్క్స్ అధికారులు, స్థానికులతో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలు, కాలనీల్లో పర్యటించి డ్రైనేజీ సమస్యలు ఉన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, ఉన్న ఇబ్బందులను తెలుసుకుని వాటిని శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలం దృష్ట్యా మురుగునీరు నిలిచిపోకుండా కాల్వల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనుల నాణ్యతలో రాజీ పడకుండా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని కోరారు. అధికారుల సమన్వయంతో బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీఎం హరి శంకర్, డీజీఎం నరేందర్, నాయుడు, షాలీం, సూపర్వైజర్లు, బస్తీ వాసులు హరి, ఈశ్వర్, రాజు ముదిరాజ్, శ్రీను, యాదయ్య, కృష్ణ, అశోక్, నాగేష్, లక్ష్మణ్, సూర్య కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పిరికిపంద చర్య

తెలంగాణలో గూండాల రాజ్యం నడుస్తుంది

రాష్ట్రాన్ని పూర్తిగా గూండాల రాజ్యంగా మార్చారు

సీఎం రేవంత్ రెడ్డి పై శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పై శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిరికిపందల్లా దాడి చేసారని, తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ, రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా గూండాల రాజ్యంగా మార్చేశారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని ప్రశ్నించారు. పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ సన్నాసుల్లారా, మీ చిల్లర దాడులకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు అని హెచ్చరించారు. గ్రామ సభల్లో ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిడుతున్నారు, మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొంటామని చెప్పారు. ప్రజలే తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా వున్నారు అని ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన

రావుల చంద్రశేఖర్ రెడ్డి



వనపర్తి జిల్లా ( లోకల్ గైడ్) ఏప్రిల్ 04వనపర్తి పట్టణంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రాగి వేణు కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి శనివారం వారి నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా వేణు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనోధైర్యం కల్పిస్తూ, "మీ కుటుంబానికి నేను ఎల్లవేళలా అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, మరికుంట గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందిన చీర్ల నెంబర్ మన్యం కుటుంబాన్ని కూడా రావుల చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. వారి నివాసానికి వెళ్లి మన్యం చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో గంధం బాలపేరు, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, బండారు కృష్ణ, ఉంగ్లం తిరుమల్, సయ్యద్ జమీల్, ధర్మానాయక్, టీడీపీ గౌస్, నందిమల్ల రమేష్, సయ్యద్ ముద్దసర్, అమరేందర్, మహమ్మద్ బషీర్, కొత్తకోట బాలయ్య నాయుడు, కర్రే స్వామి, చీర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నమ్మిన బంటు, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు

బండారు మహేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి నిలిచి, పార్టీ గొంతుకగా నిలబడిన నిబద్ధత గల నాయకుడు, అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు బండారు మహేష్ గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మహేష్ ను స్వయంగా కలిసి పరామర్శించారు. మహేష్ గారి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన జాగ్రత్తలు తప్పక పాటించాలని, త్వరగా కోలుకొని తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన మహేష్ లాంటి నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. పార్టీ గొంతుకగా బండారు మహేష్ ప్రస్థానం. బండారు మహేష్ కాంగ్రెస్ పార్టీలో ఒక కీలక నేతగా గుర్తింపు పొందారు. క్రమశిక్షణ గల సైనికుడుగా కేంద్ర, రాష్ట్ర కమిటీలు ఇచ్చిన ప్రతి పిలుపును అందుకుని, పార్టీ కార్యక్రమాల్లో ఒక సైనికుడిలా ముందుండి నడిచారు. కష్టకాలంలో వెన్నుచూపని ధైర్యంతో పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అనేక ఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా నిటారుగా నిలబడి కాంగ్రెస్ వాణిని వినిపించారు. సేవాదళ్ అధ్యక్షుడిగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కృషి అనన్యసామాన్యం. బండారు మహేష్ ను పరామర్శించిన వారిలో ఎమ్మెల్యేతో పాటు ముఖ్య నాయకులు ఉన్నారు. తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, చిన్నశెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, పగడాల రాంబాబు, అంతకుముందు మాజీ మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ పాషా, బూసి పాండురంగ, షేక్ బాజీ తదితర కాంగ్రెస్ శ్రేణులు మహేష్‌ను పరామర్శించి ఆయనకు ధైర్యాన్ని నింపారు. బండారు మహేష్ అనారోగ్యానికి గురవడం నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులను కలచివేసింది. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని అనేకమంది కార్యకర్తలు, నాయకులు ఆకాంక్షిస్తున్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతంలో దోపిడి ఇద్దరు నిందితులు అరెస్ట్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 04: సిద్దిపేటలోని కేసీఆర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతంలో జరిగిన దోపిడి కేసును పోలీసులు ఛేదించారు. ఈ సంఘటన మార్చి 29, 2026 రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో జరిగింది. బల్ల సదానందం అనే వ్యక్తి కల్లు కాంపౌండ్ సమీపం నుండి తన ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా, ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అతన్ని మద్యం తాగుదామని మోసపూరితంగా తీసుకెళ్లారు. అనంతరం ఎవరూ లేని ప్రదేశంలో అతనిపై దాడి చేసి, అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్, రూ.500 నగదు మరియు కాలికి ఉన్న వెండి కడియాన్ని దోచుకుని పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు. అగుల్ల రాజు (44), సందమైన రాజు (32) అనే ఇద్దరిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి సెల్‌ఫోన్ మరియు వెండి కడియాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. ఉపేందర్ తెలిపారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటింది

ఈరోజు కి 1000 రోజులు అయ్యింది.




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి: - శేరిలింగంపల్లి నియోజకవర్గం లో కొన్ని ఏరియాలో కాంగ్రెస్ నాయకులు పనులు మొదలుపెటి, శంకుస్థాపనలు చేసి పనులు మొదలు పెట్టి, తవ్వి వదిలేసి వెళ్లిపోయారు! నువ్వు పార్టీలు మారినవ్ గాంధీ, మా బస్తీల పరిస్థితి ఎప్పుడు మారేది? శేరిలింగంపల్లిలో నత్త నడకన సాగుతున్న మునిసిపల్ పనులపై వినూత్న నిరసన తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు, అధికారం రాకముందు ఒక మాట వచ్చాక ఒక మాట,అభివృద్ధి కోసం అని చేపి పార్టీలు మారడం, మరి ఎక్కడ ఉంది మీరు చేసిన అభివృద్ధి అని ప్రశ్నిస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజలు.

# ప్రజల చేరువకు పోలీసు సేవలు సంఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసే సౌకర్యం

హత్య, అత్యాచారం, దోపిడీ లాంటి తీవ్ర నేరాల్లో తక్షణ స్పందన

జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



వనపర్తి ఏప్రిల్ 04 (లోకల్ గైడ్) ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా, పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో తీవ్ర నేరాలలో ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా పోలీసు ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ విధానాన్ని అమలు చేస్తోందని బాధితులు హత్య,అత్యాచారం,దోపిడీ, చోరీ, కిడ్నాప్,మహిళలు, చిన్నారులపై నేరాలు,రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తారని వివరించారు. సంఘటన స్థలంలోనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం ద్వారా ఆధారాలు సేకరణ వేగంగా నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందని, ఈ సేవల వల్ల ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. దీని ద్వారా సమయం ఆదా అవడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందుతుందని, ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ ద్వారా ప్రజల వద్దకే వచ్చి సేవలు అందిస్తామని ఇది ప్రజల నమ్మకాన్ని పెంచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకొని న్యాయం పొందాలని, వనపర్తి జిల్లా పోలీసు ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా మరిన్ని వినూత్న సేవలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని ఎస్పీ తెలిపారు.

# అపోలో ఆసుపత్రిలో గుండె బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా (లోకల్ గైడ్) ఏప్రిల్ 04హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో గుండె సంబంధిత శాస్త్ర చికిత్స చేయించుకున్న పెద్దమందడి మండలం ముందరితండా గ్రామానికి చెందిన వెంకటేష్ ను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారం పరామర్శించారు యువకుడైన వెంకటేష్ గుండె సంబంధిత వ్యాధితో మొదటి నుంచే ఇబ్బందులు ఎదుర్కొంటుండేవాడు. ఇటీవల అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యాడుదానితో కుటుంబ సభ్యులు హైదరాబాదులో ఉన్న అపోలో ఆసుపత్రులు చేర్పించగా వారు రాష్ట్ర చికిత్స నిర్వహించే స్టంట్ ఏర్పాటు చేశారుఈ క్రమంలో శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అపోలో ఆసుపత్రిలో గుండె బాధితుడు వెంకటేష్ ను పరామర్శించారు ఇబ్బంది లేదని ఏ సమయంలో అయినా తను అందుబాటులో ఉంటారని ఎలాంటి సహాయ సహకరణ అందిస్తారని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు

# డిసిసి అధ్యక్షుడు వెడ్మ బొజ్జు నాయకత్వంలో నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి పిసిసి చీఫ్

కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించిన రాష్ట్ర అధ్యక్షుడు :-

పార్టీ బలోపేతానికి నూతన కార్యవర్గం కృషి చేయాలి డిసిసి అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ :-



నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 4 . (లోకల్ గైడ్) : నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ లో డిసిసి అధ్యక్షులు , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అధ్యక్షతన నిర్వహించిన నిర్మల్ జిల్లా నూతన కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్. ఆయనకి ఘన స్వాగతం పలికిన జిల్లా నాయకులు, డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడి సూచన మేరకు పూర్తి స్థాయిలో జిల్లా కమిటీని ఏర్పాటు చేశాం , అన్ని వర్గాలను , సీనియర్ నాయకుల సమన్వయంతో కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది అన్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పనిచేసే ప్రతి కార్యకర్తను అధిష్ఠానం గుర్తించి తగిన బాధ్యతలు ఇస్తుంది అన్నారు. నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర నాయకత్వం సూచించిన ప్రతి కార్యక్రమాన్ని అమలు చేయడం నాయకుల బాధ్యత అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ డిసిసి అధ్యక్షులుగా యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వడం అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆలోచన అని,పార్టీ కోసం కష్టపడే నాయకుడు మీ డిసిసి అని వారి సారధ్యంలో అనేక కార్యక్రమాలు చేస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు . పార్టీ లో పదవి రావడం అంటే బాధ్యతగా భావించాలి అన్నారు. కష్టపడిన కార్యకర్తను కాంగ్రెస్ అధిష్టం గుర్తిస్తుంది , అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు . ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు సచిన జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రావు , మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ,విఠల్ రెడ్డి , రేఖా శ్యామ్ నాయక్ నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.



# తిర్యాని పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ....




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కొమురం భీం జిల్లాతిర్యాని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ నితికా పంత్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు,నమోదు చేసిన రికార్డులు,పెండింగ్ కేసుల పురోగతి,స్టేషన్ హాజరు రిజిస్టర్,స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను ఆమె నిశితంగా పరిశీలించారు. ఎస్ఐ వెంకటేష్ కు,స్టేషన్ సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బందీ ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని,గ్రామాల్లో చట్ట వ్యతిరేకచర్యలు,అసాంఘిక కార్యకలాపాలు,అక్రమ రవాణా,మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. మండల కేంద్రంలో,గ్రామాల్లో ప్రజలు వ్యాపారస్తులు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా కృషి చేయాలని అన్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడితో,ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలు,బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,శాంతి భద్రతల విషయంలో రాత్రిపూట పర్యవేక్షణ,పెట్రోలింగ్‌ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు. ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభం.



లోకల్ గైడ్/బంట్వరం:మండల కేంద్రంలో మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నూతన పనులను శనివారం గ్రామ సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం కూలీలతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచారం యాదగిరి, బీజేపీ మండల అధ్యక్షులు మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, మెటీలు, వివిధ పార్టీ నాయకులు, వార్డ్ మెంబర్ శాంత్ కుమార్, కొండిగారి నర్సింలు, సుదర్శన్, తదితరులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి ఆధ్వర్యంలో

ఎలిమినేటి మాధవరెడ్డి కమ్యూనిటీ హాల్లో వికలాంగుల అన్ని సంఘాలతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి)కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి ఆధ్వర్యంలో ఎలిమినేటి మాధవరెడ్డి కమ్యూనిటీ హాల్ లో వికలాంగుల అన్ని సంఘాలతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన వికలాంగుల పెన్షన్లు 6000 సామాజిక పెన్షన్లు 4000 తీవ్ర వైకల్యం గల దివ్యాంగుల పెన్షన్లు 15000 పెంపు, అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా ప్రభుత్వ అన్ని శాఖల సంస్థలలో వికలాంగుల రిజర్వ్ ఉద్యోగాల భర్తీ వికలాంగుల హక్కుల చట్టం కచ్చితంగా అమలు రాజకీయ రిజర్వేషన్లు తదితర హామీలు అమలు చేయనందుకు నిరసనగా మే రెండో తారీఖున అన్ని మండల స్థాయి నిరసన కార్యక్రమాలు 22 తారీఖున 119 నియోజకవర్గ స్థాయి నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునివ్వడం జరిగింది రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా శ్రీధర్ బాబు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా తెలంగాణలోని అన్ని రకాల వికలాంగుల సంక్షేమ అభివృద్ధికి అవసరమైన చర్యలు భాగంగా మేనిఫెస్టో రూపకల్పనలో వికలాంగులకు సంబంధించిన పై డిమాండ్లను చేర్చడం జరిగింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఈ అంశాల అమలుకు ప్రయత్నం చేయకపోవడం దుర్మార్గమైన చర్య భావిస్తున్నాం ప్రమాణ స్వీకారం చేసే సమయంలో ఒక మరుగుజ్జు అమ్మాయికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలో ఏ వర్గ సంక్షేమానికైనా పని చేయాలంటే ముందు వికలాంగులకు పనిచేసి మిగతా వర్గాలకు పనిచేయాలని ముందుకు సాగిన రేవంత్ రెడ్డి ఈరోజు వికలాంగుల సంక్షేమానికి ఏమాత్రం కూడా పట్టించుకోవడం బాధాకరమైన విషయం దీనిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంఘాలు సంస్థలు వ్యక్తులతో ఏర్పడిన తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి పై నిరసన కార్యక్రమాలకు చేపట్టడానికి పిలుపునివ్వడం జరిగింది అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే భవిష్యత్తులో ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉండాలని తెలంగాణ సమాజానికి పిలుపునివ్వడం జరిగింది ద్వారా జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో చెరుకు నాగభూషణం కొల్లి నాగేశ్వరరావు ఆంజనేయులు గౌడ్ చిత్రం కృష్ణ రాజ్యలక్ష్మి ధనమ్మ మాధవి మారవేణి చంద్రశేఖర్ యాదవ్ వేణు గౌడ్ మరుగుజ్జు మల్లేష్ సైదులు అశోకు వెంకటేష్ అశోక్ ముదిరాజ్ తదితరులు దివ్యంగా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# 9న మాజీ మంత్రివర్యులు తన్నీరు. హరీష్ రావు పర్యటన విజయవంతం చేద్దాం.



వనపర్తి జిల్లా (లోకల్ గైడ్) ఏప్రిల్ 04వనపర్తి జిల్లా కేంద్రంలోనిగొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన వ్యర్థం. ప్రజాధనాన్ని లూటీ చేయడానికి కాంగ్రెస్ నాయకుల ప్రయత్నం. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు. మాజీ మంత్రి తన్నీరు.హరీష్ రావు ఈనెల 9న గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన వ్యతిరేఖ అఖిలపక్ష పోరాట సమితి నాయకులు చేస్తున్న దీక్షలకు సంఘీభావం తెలపడానికి వస్తున్నారని వారి పర్యటన విజయవంతం చేయాలి అని సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.హరీష్ రావు పర్యటన కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశములో నిరంజన్ రెడ్డి రావుల.చంద్రశేఖర్ రెడ్డి తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర అత్యంత కీలకమైందని ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చి ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ప్రజా ధనాన్ని లూటీ చేయడానికి కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన ముందుకు తెచ్చారని దీన్ని వ్యతిరేకిస్తూ రైతులు 97రోజులుగా దీక్షలు చేస్తున్న పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలియజేస్తుందని అన్నారు. హరీష్ రావు పర్యటనతో రైతులకు ఖచ్చితంగా మేలు జరుగుతుందని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు,నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.మరోసారీ నిరంజన్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు.రావుల.చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎం.పి. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో హరీష్ రావు పర్యటన విజయవంతం చేద్దాం అని రావుల చంద్రశేఖరరెడ్డి పిలుపునిచ్చారు.99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక చేసేముందు ఆరు గ్యారంటీలు 11డిక్లరేషన్లు,420హామీల గూర్చి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.9తారీఖు హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలి అని విజ్ఞప్తి చేశారు.కె.సి.ఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషం.గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

## ఘనంగా భద్రకాళి ఫార్మా , సర్జికల్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రారంభం

ఎమ్మెల్యే నాయిని,డి సి సి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్04(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ నగరం ములుగు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన భద్రకాళి ఫార్మా , సర్జికల్ డిస్ట్రిబ్యూటర్స్ షాప్ ప్రారంభించిన సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డి సి సి ) అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ.. వైద్య రంగంలో సర్జికల్ పరికరాలు మరియు ఔషధాల పంపిణీకి ఈ సంస్థ ఒక ముఖ్యమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి

- క్షేత్రస్థాయిలో సిబ్బంది రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

జిల్లా పశు వైద్య అధికారి సదానందం




లోకల్ గైడ్ తెలంగాణ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :తెలంగాణ పశు సంవర్ధక శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డా. సుబ్బారాయుడు శనివారం నాడు జిల్లా ఆఫీసును మరియు గ్రామాలలో క్షేత్ర స్థాయి లో ఆకస్మిక సందర్శన చేసి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పరీక్షించారు. పశు వైద్యశాల కొత్తగడి ని సందర్శించారుజిల్లా కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది పని వేళలు పాటించాలని క్షేత్ర సిబ్బంది రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని హెచ్చరించారుఈ సందర్శన లో వికారాబాద్ జిల్లా అధికారి డా. సదానందం, ఏడి లు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీలో కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ శుక్రవారం మార్నింగ్ వరకు నిర్వహించారు.పట్టణంలోని పలు కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అమృత్ 2.0 వాటర్ ట్యాంక్ పనులను పరిశీలించి సమాధి అధికారులకు పలు సూచనలు చేశారు.పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చెయ్యాలని అధికారులను ఆదేశించారు.2027లో జరిగే పుష్కరాల్లో భాగంగా చేపట్టాల్సిన పనులను పరిశీలించారు.చెన్నూరు పట్టణ సమీపంలోని ఉత్తరవాహిని గోదావరి వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మున్సిపల్,ఇరిగేషన్,దేవాదాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.క్యాబినెట్ సమావేశంలో చెన్నూరు ఉత్తరవాహిని గోదావరి పుష్కరాలకు అధిక నిధులు మంజూరు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ని కోరినట్లు తెలిపారు.అందుకు సానుకూలంగా స్పందించిన సిఎం వెంటనే సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.చెన్నూరు ప్రాంతం టైర్ 2లో ఉండగా ఎక్కువ నిధులకోసం టైర్1కి మార్చాలని కోరరామని,వెంటనే స్పందించి చెన్నూరు ప్రాంతాన్ని టైర్ 1గా చేసి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.పుష్కరాలకు రోజు సుమారు లక్ష మంది వస్తారని అంచనా వేసినట్లు పేర్కొన్నారు.అందుకు అనుకూలంగా ప్రజల సౌకర్యార్థం రోడ్లు,టాయిలెట్స్ అన్ని రకాల సదుపాయాల కల్పనలు ప్రణాళికలు ఏర్పాటు చేసి పనులు ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు.

## కారేపల్లి రైల్వే భూసేకరణపై కలెక్టరేట్ లో సమావేశం

## -10%అయినా పెంచాలని ప్రదేయపడ్డ భూ నిర్వసితులు




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 04 : డోర్నకల్ భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్లింగ్ పనుల కోసం భూసేకరణ చేసిన భూములకు రేటు విషయంలో చర్చించేందుకు ఖమ్మం జిల్లా భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ నిర్ణయించిన రేటును స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రకటించారు. వ్యవసాయ భూమికి ఎకరానికి 19 లక్షల రూపాయలు, ఇళ్ల స్థలాలకు గజానికి రూ. 6300 చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల భూసేకరణలో చెల్లించిన రేట్లనే చెల్లిస్తామని అధికారులు పేర్కొనడంతో దానికి నిర్వాసితులు అంగీకరించలేదు. నాన్ ఏజెన్సీ విషయంలో అక్కడి భూముల ధరలను కూడా పరిగణలోకి తీసుకొని మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని బాధితులు కోరారు. 10 శాతం అయినా పెంచాలని భూ నిర్వాసితులు ప్రాధేయపడ్డారు. రెండోసారి ఏర్పాటు చేసిన సమావేశం లో కూడా పరిహారం పెంచడంలో అధికారులు నిర్ణయం తీసుకోకపోవడం తో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో మరోసారి సమావేశం ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించమని నిర్వాసితులు కోరారు. వారం రోజుల లోపలనే మరోసారి ఏర్పాటు చేసే సమావేశం నాటికి ఆలోచించుకొని నిర్ణయం తెలపాలని అధికారులు పేర్కొన్నారు.అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్కలెక్టరేట్ లో శనివారం నిర్వాసితులతో ఏర్పాటు చేసిన సమావేశానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సిద్ధమయ్యారు. కానీ అత్యవసర పనుల వల్ల కలెక్టర్, జేసీ సమావేశానికి రావడం లేదని తెలపడంతో ఎమ్మెల్యే ఫోన్లో జేసీ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి తో మాట్లాడారు. రైతులు, ఇళ్ళు కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం అందించాలని కోరారు. మరో సమావేశానికి తాను తప్పనిసరిగ్గ హాజరువుతానని అధికారులు, భూ నిర్వసితులతో చర్చించీ ఆ సమావేశంలో రేటు ఫైనల్ చేద్దామని ఎమ్మెల్యే తెలిపారు.

# ఆళ్లపల్లిలో జిల్లా కలెక్టర్ అంకిత్ పర్యటన క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి



అధికారులకు

జిల్లా కలెక్టర్ ఆదేశం

భద్రాద్రి కొత్తగూడెం, లోకల్ గైడ్ : అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచి ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. శనివారం ఆయన ఆళ్లపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇళ్లు, విద్యాసంస్థలు, ఆరోగ్య కేంద్రం, వ్యవసాయ క్షేత్రాలను స్వయంగా పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతోగు గ్రామంలో గలిగ నాగలక్ష్మి ఇంటి నిర్మాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, పనుల నాణ్యతపై ఆరా తీశారు. మండలంలో మంజూరైన ఇళ్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఆళ్లపల్లి కేజీబీవీని సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక సూచనలు చేశారు. బయాలజీలో డయాగ్రామ్స్ ప్రాక్టీస్ చేయాలని కోరారు. ఇన్వర్టర్ ఏర్పాటు ద్వారా పాఠశాల విద్యుత్ సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు. మధ్యాహ్న భోజన నాణ్యతపై నిర్లక్ష్యం వహించిన ఎంఈఓ శాంతారావుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెచ్చరికలు జారీ చేశారు. రైతు మద్దెల వెంకటేశ్వర్లు పామాయిల్ తోటను పరిశీలించి, మండలంలో నిర్దేశించిన 400 ఎకరాల లక్ష్యాన్ని త్వరగా చేరుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పీహెచ్సీలో మందుల నిల్వలు, 108 సేవలను తనిఖీ చేశారు. ఎండాకాలం దృష్ట్యా మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని, డెంగ్యూ, మలేరియా రాకుండా ఫాగింగ్ చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగదీష్వర్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీను, మండల ప్రత్యేక అధికారి లాల్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతంపై సమీక్ష

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యశాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు సమర్థవంతంగా అందాలని, ప్రైవేటు ఆసుపత్రులపై ఆధారపడకుండా ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో మరుగుదొడ్ల మరమ్మత్తులతో పాటు, పెండింగ్లో ఉన్న భవన నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా కేసులు ఎక్కువగా ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి, పరీక్షల నిర్వహణపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రైవేటు స్కానింగ్ సెంటర్లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ, పరిశుభ్రమైన వాతావరణంలో రోగులకు సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రవిబాబు మరియు వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## భూ సేకరణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్04(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ పురోగతి, భూభారతి దరఖాస్తులు, మీసేవ సర్టిఫికెట్ల జారీ తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష,హనుమకొండ జిల్లాకు సంబంధించిన వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో వివిధ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ పురోగతి, భూభారతి దరఖాస్తులు, మీసేవ సర్టిఫికెట్ల జారీ, తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గౌరవెల్లి, జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పురోగతి, భూభారతి దరఖాస్తులు, సాదా బైనామా, పెండింగ్ లో ఉన్న మీసేవ సర్టిఫికెట్లు పరిష్కారానికి తీసుకోవాల్సిన సత్వర చర్యలపై కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి ఆర్డీవోలు, జాతీయ రహదారుల శాఖ, ఆర్ అండ్ బి అధికారులతో పాటు తహసీల్దారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి ధర్మసాగర్ వేలేరు మండలాల్లో భూ సేకరణ ప్రక్రియలో భాగంగా పెగ్ మార్కింగ్ వెంటనే మొదలు పెట్టాలని సూచించారు. అదేవిధంగా రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కూడా మార్కింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన వివిధ సర్టిఫికెట్ల జారీ లో పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. అదేవిధంగా జన గణనకు సంబంధించి హౌస్ లిస్టింగ్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడంలో సహాయ సహకారాలను అందించాలని తహసీల్దారులకు సూచించారు.ఈ సందర్భంగా హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి అధికారులు, తహసీల్దారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్04(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ: రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్ హనుమకొండలోని టీజీ ఎన్పీడీసీఎల్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శనివారం మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, టీజీఆర్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, తదితరులు ఉన్నారు.

# ఓటరు జాబితా సవరణలో రాజకీయ పార్టీల సహకారం తప్పనిసరి

బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని వేగవంతం చేయాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

జిల్లాలో 61.25 శాతం ప్రక్రియ పూర్తి : కలెక్టర్ అంకిత్



భద్రాద్రికొత్తగూడెం, లోకల్ గైడ్ : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎస్ఎస్ఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు, రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఏజెంట్ల నియామకాన్ని పూర్తి చేయాలన్నారు. ఇంకా సమావేశాలు జరగని చోట వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓటరు వివరాల మ్యాపింగ్లో తప్పులు దొర్లకుండా అధికారులు సంబంధిత యాప్పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. కొత్తగూడెం ఐడీఓసీ కార్యాలయం నుంచి ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ఇప్పటికే 61.25 శాతానికి చేరుకుందని వివరించారు. మిగిలిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, జిల్లాలో ప్రక్రియ అత్యంత ఖచ్చితత్వంతో సాగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్04(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఆరోగ్య వారోత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్,ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించి సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6 వ తేదీన న ఫుడ్ సేఫ్టీ ఆహార భద్రతపై దృష్టి పెట్టి ఆహార కల్తీ వల్ల వచ్చే జబ్బుల గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. పబ్లిక్ గార్డెన్ నుండి ఐడిఓసి వరకు జుఫ్ =అస్త్రష్ట్ ఔష్రీని నిర్వహించాలన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో పనిచేసే ఫుడ్ హాండ్లర్స్ కుక్స్ కి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. స్ట్రీట్ వెండర్స్ కి గుర్తింపు పత్రం, శిక్షణ ఇవ్వాలన్నారు. 7వ తేదీన న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. 8వ తేదీ న సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా గర్భిణీల చెకప్, సి సెక్షన్, హై రిస్క్ ప్రెగ్నెన్సీ, లింగ నిర్ధారణ చట్టం గురించి వివిధ భాగస్వాముల తో ఐ డి ఓ సి లో వర్క్ షాప్ నిర్వహించాలని సూచించారు. 9వ తేదీ న ఎయిడ్స్ అవేర్నెస్ రెడ్ రన్ వాక్ ఎదీ/ఎ×ఎ హై రిస్క్ గ్రామాల్లో స్క్రీనింగ్, హెచ్ఐవి బాధిత పిల్లలకు పోషకాహార పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.10 వ తేదీ న హోమియోపతి అండ్ ఆయుష్ డే సందర్భంగా జిల్లా కేంద్రాల్లో యోగా డిమానిస్ట్రేషన్ ,హోమియోపతి మెడికల్ క్యాంపు నిర్వహించాలని పేర్కొన్నారు. 11వ తేదీన డ్రగ్ నియంత్రణ విభాగం ద్వారా ప్రజలకు మందుల వినియోగంపై అవగాహన, డ్రగ్ అబ్యూస్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలను వివిధ విభాగాల బాధ్యతలను డిఎంహెచ్ఓ వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఏసిపి నరసింహారావు, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, ఎంజీఎం ఆర్ఎంవో డాక్టర్ రఘునాథ్, డాక్టర్ మధుకర్ యాదవ్, డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మాజీ, గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ యాదవ్,, డెమో వి అశోక్ రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, ఆయుష్ డిపిఓ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువులో పూడిక తీత పనుల్లో వేగం పెంచాలి

## హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్04(లోకల్ గైడ్ న్యూస్ ):హన్మకొండ,భద్రకాళి చెరువులో జరుగుతున్న పూడిక తీత పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఇరిగేషన్, కుడా శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ భద్రకాళి చెరువులో పూడిక తీత పనుల పురోగతిని క్షేత్రస్థాయిలోసమీక్షించి, సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెరువులో మొత్తం ఏడు లక్షల డెబ్బై వేల క్యూబిక్ మీటర్ల పూడిక తీత లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు సుమారు ఒక లక్ష క్యూబిక్ మీటర్ల పూడికను తొలగించినట్లు తెలిపారు. మిగిలిన పనులను మరింత వేగంగా పూర్తి చేసి మే 15వ తేదీలోగా పూడిక తీత పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం శాయంపేటలో జరుగుతున్న భూముల సర్వే పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ భూములు అక్రమ ఆక్రమణలకు గురికాకుండా కుడా ఆధీనంలో నున్న భూములకు వెంటనే ప్రహరీ గోడలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కుడా పీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్రావు, ఇరిగేషన్ ఈఈ కిరణ్ కుమార్, డీఈ మధుసూదన్, ఏఈ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కోవాలి

- కేరళ సిఎం పినరయ్ విజయన్




తిరువనంతపురం : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరుగుతున్న ఎల్‌డిఎఫ్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కోవాలని, సత్యాన్ని ప్రచారం చేయాలని శనివారం కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ మద్దతుదారులను కోరారు. ఎన్నికల సందర్భంగా ఓటర్లతో మమేకమవ్వడం తనకు పరిమితులున్నాయని విజయన్ అన్నారు. కేరళ అభివృద్ధిలో ఓ పెద్ద ముందడుగు వేయగల దశకు చేరుకుందని ఆయన అన్నారు. పరిపాలనా పరిమితులు, నాయకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తుండగా తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేకపోయినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయనకు బదులు తన మద్దతుదారులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నందుకు వారిని ఆయన ప్రశంసించారు. శనివారం కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ధర్మదాం నియోజకవర్గంలోని కన్నూర్ పొదువాచేరిలో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కేరళ అభివృద్ధిలో పెద్ద ముందడుగు వేయగల దశకు చేరుకుంది. ప్రతి రాష్ట్రం సాధారణ అభివృద్ధితోపాటు ముందుకు సాగగలగాలి. అభ్యర్థిగా నాకు కొన్ని పరిమితులు ఎదురయ్యాయి. నేను ఎక్కువమంది ఓటర్లతో సంభాషించలేకపోయాను. నేను ఇతర నియోజకవర్గాలకు కూడా వెళ్లి ఉండాల్సింది. కానీ ప్రచారంలో పాల్గొనలేకపోయాను. ఆ విషయాన్ని మీరు అర్థం చేసుకున్నారు. దానిని మీరు ఒక పరిమితిగా భావించకుండా ఆ బాధ్యతను స్వీకరించి ప్రచారం చేశారు. ఈ సమయంలో తప్పుడు ప్రచారం వ్యాప్తి చెందుతుంది. ప్రజలకు అసలు నిజాలు తెలియజేయడంపైనే దృష్టి పెట్టాలి అని విజయన్ కోరారు.

## బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోంది : మమతా బెనర్జీ



కోల్‌కతా : ఎన్నికల సందర్భంగా పశ్చిమబెంగాల్‌లో బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోందని ఆరాష్ట్ర సిఎం మమతాబెనర్జీ వ్యాఖ్యానించారు. నేడు ఆమె మల్దాలోని మణిక్‌చక్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిజెపి చేసే ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకు లొంగిపోవద్దని ప్రజలను కోరారు. బిజెపి హింసను రెచ్చగొట్టాలని చూస్తోంది. మాల్దాలోని మోతాబరిలో చేసినట్లుగానే ప్రజలను టార్గెట్ చేసుకోవడానికి కేంద్ర సంస్థల్ని ఉపయోగిస్తోంది అని మమతా అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఇవిఎంలు, వీవీప్యాట్ యంత్రాలను కాపాడుకోవాలని ఆమె మహిళలను కోరారు. ఇక మాల్దా ఘెరావ్ ఘనటపైనా ఆమె మాట్లాడారు. 'రెండు మతతత్వ పార్టీలు న్యాయమూర్తులను ఘెరావ్ చేసి పారిపోయాయి. ఇప్పుడు ఎన్ఐఎ స్థానిక యువతను వేధిస్తోంది' అని మమతా అన్నారు. ఈ సందర్భంగా మాల్దాలో సమావేశం నిర్వహించి, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన ప్రజలతో మాట్లాడాలని అమిత్‌షాకు ఆమె సవాల్ విసిరారు.

## 28 జిల్లాలతో ఎపి కొత్త మ్యాప్ ..!




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 28 కి పెరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర పటంలో మార్పులు చేసిన ప్రభుత్వం, రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు 28 జిల్లాలతో కూడిన నూతన మ్యాప్‌ను ఎపి విపత్తు నిర్వహణ సంస్థ అధికారికంగా విడుదల చేసింది. ఈ మ్యాప్‌లో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాలను వేరు చేస్తూ మార్కాపురం కేంద్రంగా ఒక జిల్లాను, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో పోలవరం కేంద్రంగా మరో జిల్లాను ఏర్పాటు చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివఅద్ధి, పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు, అభివఅద్ధిని వికేంద్రీకరించే లక్ష్యంతోనే ఈ పునర్విభజన చేపట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఎపి, వైఎస్ జగన్ హయాంలో 26 జిల్లాలుగా మారింది. తాజాగా ఈ సంఖ్య 28 కి చేరింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ, అధికారిక మ్యాప్‌లో అమరావతిని రాజధానిగా చేర్చడం ఈ ప్రకటనలో కీలక పరిణామం.

## అమెరికా - ఇజ్రాయిల్ ఇరాన్ అణు విద్యుత్ కేంద్రంపై దాడి



టెహ్రాన్ : అమెరికా - ఇజ్రాయిల్ ఇరాన్‌పై క్షిపణి దాడికి పాల్పడింది. శనివారం దక్షిణ ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రం సమీపంలో అమెరికా - ఇజ్రాయిల్ క్షిపణి దాడికి పాల్పడింది. ఈ దాడి ఘటనలో ఒక భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఇరాన్ వార్తా సంస్థ తస్నిమ్ వెల్లడించింది. ఈ దాడి వల్ల ప్లాంట్‌లోని ప్రధాన భాగాలకు నష్టం జరగలేదు. కానీ ఈ ప్లాంట్ సహాయ భవనం దెబ్బతింది అని మీడియా వెల్లడించింది. ఈ దాడికి ముందు ఇరాన్‌లోని నైరుతి ఖుజెస్తాన్ ప్రావిన్స్‌లోని మ౦?షహర్ పెట్రో కెమికల్ జోన్లపై అమెరికా -- ఇజ్రాయిల్‌లు వైమానిక దాడికి చేయగా.. ఐదుగురు గాయలపాలయ్యారు.

# సూపర్ 'పవర్‌గేమ్'లో భారత్ డైలమా!



డామిట్, కథ అడ్డం తిరిగింది. ట్రంపూ, నెతన్యాహూ కలిసి రాసుకున్న స్క్రిప్టులో లేని సన్నివేశం ఎదురైంది. ఈ యాంటీ క్లైమాక్స్ వాళ్లు ఊహించింది కాకపోవచ్చు. వ్యూహం ప్రకారమే దాడులు జరిగిన తొలిరోజున ఇరాన్ ఆధ్యాత్మిక అధినేత అలీ ఖమేనీని హతం చేశారు. ఈ దెబ్బకు ఇరాన్ జావకారిపోయి ఉండాలి. మత పాలనను వ్యతిరేకించే ఇరాన్ ప్రజలు లక్షల సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ట్రంపు మహాశయునికి జైకొట్టి ఉండాలి. మహా అయితే నాలుగు రోజుల్లో ఇరాన్ సర్కార్‌ను పీక పట్టుకొని మోకాళ్ల మీద కూర్చోబెట్టి అవమానకరమైన షరతుల మీద సంతకం పెట్టించి ఉండాలి. ఇదీ వ్యూహం. నాలుగు రోజులు కాదు. నాలుగు వారాలు గడిచిపోయాయి. ఏమైంది? హార్మూజ్ అనే ఒక సముద్రపు ఇరుకు సందులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పీకను దొరకబుచ్చుకొని దాని కణత మీద తుపాకీ గురిపెట్టి కూర్చున్న ఇరాన్ దృశ్యం ఇప్పుడు స్పష్టంగా కనిపి స్తున్నది. నాలుగున్నర దశాబ్దాలుగా ఇరాన్ మీద ఆర్థిక ఆంక్షలను అమెరికా అమలు చేస్తున్నది. దాని చమురు అమ్మకాలను నిషేధించింది. తాజా పరిణామాలతో, చమురు నౌకల రవా ణాకు ఆటంకాలను తొలగించాలని విజ్ఞప్తి చేయడంతోపాటు ఇరాన్ కూడా అమ్ముకోవచ్చంటూ తాత్కాలిక 'అనుమతి'ని ప్రసాదించింది. ఇదేమీ ట్రంప్ 'కరుణ' కాదు, కాళ్ల బేరమని అర్థమవుతూనే ఉన్నది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా తలెత్తిన ఇంధన సంక్షోభంపై ప్రపంచ దేశాలు తనను వేలెత్తి చూపకుండా ఓ నెలరోజుల సడలింపును ఆయన ప్రకటించారు. గతంలో చాటుమాటుగా చైనాకు చమురు సరఫరా చేసి, దాన్నుంచి వస్తు--సేవలను పొందుతున్న ఇరాన్ ఇప్పుడు రైట్ రాయల్‌గా రోజుకు 140 మిలియన్ డాలర్ల విలువైన చమురు అమ్మకాలను ప్రారంభించింది. దాడుల్లో ఇరాన్‌కు జరిగిన ఆస్తి నష్టంపై స్పష్టమైన అంచనాలు ఇంకా రాలేదు గానీ, చమురు విక్రయం ద్వారా బహిరంగంగా రోజుకు సుమారు 1400 కోట్ల రూపాయలను (ఇండియన్ కరెన్సీలో) ఇరాన్ ఆర్జిస్తున్నది. అమె రికా మాత్రం చేతి చమురును బాగానే వదిలించుకుంటున్నదని ఆ దేశంలోనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటివరకు రోజుకు సగటున ఒకటిన్నర బిలియన్ డాలర్ల చొప్పున యుద్ధ జ్వాలలకు అమెరికా ఆహుతిస్తున్నదని లెక్కలు తేలుతున్నాయి. మొదటి మూడు వారాల్లో 30 బిలియన్ డాలర్లను అర్పించు కోవలసి వచ్చింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ ప్రాంతంలోని అమె రికా సైనిక స్థావరాలు భారీగా ధ్వంసమయ్యాయి. వాటి పున రుద్ధరణ పేరుతో ఇంకో 200 బిలియన్ డాలర్లను కేటాయించాలని అమెరికా కాంగ్రెస్‌ను పెంటగన్ (రక్షణ శాఖ కేంద్రం) కోరుతున్నది. పెంటగన్ అభ్యర్థనపై ప్రతిపక్ష డెమోక్రాట్లే కాదు, కొందరు పాలక రిపబ్లికన్లు కూడా దుమ్మెత్తిపోస్తున్నారు. అమెరికా ప్రజల జీవన ప్రమాణాలను ఫణంగా పెట్టి ఏం సాధించాలని ఇరాన్ యుద్ధంలో ఇంత పెద్దమొత్తంలో తగలేస్తున్నారని వారు ట్రంప్ సర్కార్‌ను నిగ్గదీస్తున్నారు. ఇప్పటికే 39 ట్రిలియన్ డాలర్ల అప్పులతో సతమతమవుతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఈ నిరర్థక యుద్ధ ఖర్చు మోయలేని భారాన్ని మోపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌పై హఠాత్తుగా ఇజ్రాయెల్‌తో కలిసి దాడులకు తెగబడటానికి స్పష్టమైన కారణాన్ని కూడా ట్రంప్ ప్రభుత్వం చెప్పలేకపోయింది. అణ్వస్త్ర బూచీ అనే అరిగిపోయిన రికార్డునే అది ఇప్పటికీ ప్లే చేస్తున్నది. ఇరాన్ అణ్వస్త్ర కార్యక్రమం ఆరోపణలపై ఇప్పటికే అంత ర్జాతీయ అణుశక్తి ఏజెన్సీ (ఏఐఈఏ) అక్కడ తనిఖీలు చేసింది. అణ్వాయుధాలను తయారుచేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తున్న దనేందుకు ఎటువంటి ఆధారాలు లభించలేదని ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ రఫేల్ గ్రాసీ స్పష్టంగా ప్రకటించారు. అయినప్పటికీ అమెరికాకు, ఇజ్రాయెల్‌కు మాత్రం ఇరాన్ అణుబూచీ కనిపి స్తూనే ఉన్నది. ఇరాన్‌ను నిర్వీర్యం చేస్తే పశ్చిమాసియాలో పెత్తనం చేసే అవకాశం ఇజ్రాయెల్‌కు లభిస్తుంది. ఇరాన్ దన్నుతో ఆ ప్రాంతంలో ప్రమాదకరంగా తయారైన టెర్రరిస్టు గ్రూపులు హెజ్బుల్లా (లెబనాన్), హూతీ (యెమెన్), హమాస్ (పాలస్తీనా)లు కూడా తోక ముడుస్తాయి. ఇదీ ఇజ్రాయెల్ ఆలోచన.

మరి అమెరికాకు ఒనగూడే ప్రయోజనం ఏమిటి? 1979లో జరిగిన ఇస్లామిక్ రివల్యూషన్‌లో పదవీ చ్యుతుడైన రాజు రెజా పహ్లవీ. ఆయన అమెరికా కీలుబొమ్మ. ఆ కాలంలో ఇరాన్ నుంచి కారుచౌకగా అమెరికా చమురు కొనుగోలు చేసేది. ఇప్పుడింకో కీలుబొమ్మను కూర్చోబెడితే మళ్లీ ఆ అవకాశం ఉండొచ్చు. కానీ, యుద్ధానికి అదేమంత పెద్ద కారణం కాదు. అమెరికా ఇంధన భద్రతకు అంత ప్రమాదమేమీ లేదు. పైగా ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న వెను జువేలా దేశం అమెరికాకు కూతవేటు దూరంలోనే ఉన్నది. దాని అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణిని కిడ్నాప్ చేసి ఆ దేశాన్ని అమెరికా తన చెప్పుచేతుల్లోకి తీసుకున్నది. వెనుజువేలా కూడా ఇరాన్‌లాగే చైనాకు మిత్రదేశం కావడం ఇక్కడ గమనార్హం. భారత్ లాగే చైనా కూడా ఇంధన భద్రత గల దేశం కాదు. పైగా దాని ఇంధనావసరాలు చాలా ఎక్కువ. వెనుజువేలా, ఇరాన్ దేశాలు అమెరికా ఆంక్షల నేపథ్యంలో మలేసియా, రష్యా వంటి దేశాల ద్వారా క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేసి చైనాకు పంపి స్తాయి. చైనాకు ప్రధాన చమురు సరఫరాదారైన రష్యా కూడా అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్నదే కావడం విశేషం. ప్రపంచ చమురు రవాణాలో ఇరవై శాతానికి పైగా సాగే హార్మూజ్ జలసంధిని యుద్ధ నేపథ్యంలో ఇరాన్ తన పూర్తి నియంత్రణలోకి తీసుకున్నది. అక్కడి నుంచి చమురు రవాణా చేసే నౌకలపై టోల్ ఫీజు వసూలు చేయాలని ఆలోచిస్తున్నట్టు ఒక లీక్‌ను ఇరాన్ వదిలింది. అంతేకాదు, ఆ ఫీజు అమెరికా డాలర్లలో కాకుండా చైనా యువాన్‌లలో వసూలు చేయాలని ఆలోచిస్తున్నట్టు కూడా వార్తలు వచ్చాయి. ఈ వార్తలు వచ్చిన మరుసటి రోజే ట్రంప్ ఐదు రోజుల దాడుల విరామాన్ని ప్రకటించాడు. దాన్ని తర్వాత ఏప్రిల్ 6 దాకా పొడిగించాడు. ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగలేదు. డాలర్‌కు సవాల్ ఎదురైతే అమెరికా తట్టుకోలేదు. అందు లోనూ డాలర్ ఆధిపత్యానికి ఊపిరిపోసిన చమురు రంగంలో పోటీ ఎదురైతే చేటుకాలం దాపురించినట్టే. యాభయ్యేళ్ల కింద చమురు ఎగుమతి చేసే గల్ఫ్ దేశాల రక్షణ బాధ్యతను అమెరికా తీసుకున్నది. ప్రతిగా చమురు కొనుగోలు చేసే దేశాలు అందుకు చెల్లించాల్సిన సొమ్మును అమెరికా డాలర్లలో చెల్లించాలి. ఇంధన అవసరాలు అన్ని దేశాలకూ ఉంటాయి కనుక డాలర్ డిమాండ్ పెరిగింది. ఇప్పుడు ఇరాన్ యుద్ధం నుంచి వెనక్కు తగ్గి అమె రికా తోక ముడిస్తే, ఇరాన్ దాడుల్లో తీవ్రంగా నష్టపోతున్న అరబ్ దేశాల రక్షణ బాధ్యత నుంచి అమెరికా వైదొలగి నట్టవుతుంది. అప్పుడు చమురు అమ్మకాన్ని డాలర్లలోనే కొనసాగించవలసిన అవసరం ఈ దేశాలకు ఉండదు. యువాన్, రూబుల్, యెన్ దేన్నయినా వాళ్లు అంగీకరించే అవకాశం ఉంటుంది. ఇటువంటి పరిణామం సంభవిస్తే అమెరికా శిరస్సు మీద నుంచి అగ్రరాజ్యం అనే కిరీటం ఊడి కిందపడ్డట్టే! విరామం తాత్కాలికమే. ఇరాన్ పూర్తిగా లొంగిపోయి, తమ అనుకూల ప్రభుత్వాన్ని అక్కడ ప్రతిష్ఠించే దాకా దాడులు చేయాలని అమెరికా తొలుత భావించింది. అలా జరగాలంటే ఇరాన్ గడ్డమీద తన సేనలను దించాల్సి ఉంటుంది. ఇరాన్ భౌగోళిక స్వరూపం దృష్ట్యా దాంతో భూతల యుద్ధం సాధ్యం కాదని రక్షణ నిపుణులు చెబుతారు. ఉత్తర దక్షిణ సరిహద్దుల్లో సహజమైన కోట గోడగా ఉన్న పర్వత శ్రేణులే ఇందుకు కారణం. మధ్యేమార్గంగా ఇరాన్ చమురు నిల్వచేసే ఖార్గ్ దీవినో, పర్షియన్ గల్ఫ్‌లో ఉన్న దీవుల్లో మరోదాన్నో ఆక్రమించాలని అమెరికా భావిస్తున్నది. ఆ దీవి ద్వారా హార్మూజ్ నుంచి చమురు కంటెయినర్లు సజావుగా వెళ్లేలా పర్యవేక్షించి యుద్ధంలో విజయం సాధించినట్లు ప్రకటించుకోవాలని భావిస్తున్నది. పర్షియన్ గల్ఫ్ దీవుల ఆక్రమణ కూడా అమెరికా -- ఇజ్రాయెల్ ఊహిస్తున్నంత సులభం కాదు. ఇరాన్ నుంచి తీవ్రమైన ప్రతిఘటననే ఎదుర్కోవలసి ఉంటుంది. నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా దీవులపైకే క్షిపణులను ప్రయోగించిన ఇరాన్ పట్టుమని పది కిలోమీటర్ల దూరం లేని దీవుల్లో అమెరికా సైన్యం దిగితే మిన్నకుంటుందా? పర్షియల్ గల్ఫ్‌లో పెనుమంటలు చెలరేగవచ్చు. దుబాయ్, అబుధాబీ, దోహా, రియాద్ నగరాల వైభవోజ్వల కాంతులు మసక బారవచ్చు. అన్నిటినీ మించి ప్రపంచ ఆర్థిక గమనం తీవ్రమైన ఒడిదుడుకులకు లోనుకావచ్చు. మన దేశం సంగతి సరేసరి. ఇరాన్ మన దేశం పట్ల కొంత ఉదారంగా ఉన్నప్పటికీ నాలుగు వారాల ఘర్షణే దేశంలో తీవ్రమైన ప్రభావాన్ని చూపెడుతున్నది. ఈ ఘర్షణ వారాల్లోంచి నెలల్లోకి మారితే తీవ్ర సంక్షో భాన్ని చవిచూడవలసి రావచ్చు. మన రాజకీయ నాయకత్వ దీక్షా దక్షతలకు, ప్రజా సమూహాల సమైక్యతకు ఇది పరీక్షా కాలం. ప్రపంచాన్ని ఆందోళనకరమైన పరిస్థితుల్లోకి నెట్టివేస్తున్న ఈ అంతర్జాతీయ పరిణామాల్లో ఒక ప్రముఖ దేశంగా, అత్యధిక జనాభా గల దేశంగా ఉన్న భారత్ పోషించవలసిన పాత్ర ఏమిటన్నది కూడా చర్చించుకోవలసిన సందర్భం. తన సూపర్ పవర్ హోదాను, తన ఆధిపత్యంలోని ఏకధ్రువ ప్రపంచ గమనాన్ని నిలబెట్టుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తున్నది. ఆర్థికంగా -- సాంకేతిక పరంగా అనూహ్యమైన ప్రగతిని సాధించిన చైనా ఈ తరహా ప్రపంచ గమనపు దిశను మార్చాలని సహజంగానే భావిస్తుంది.

## బెంగాల్ ప్రజలకు మీరంటే ఇష్టం లేదు!

### అమిత్ షా ప్రకటనపై సీఎం మమత ఎద్దేవా

### మాల్దా ఘటన ఎంఐఎం కుట్ర అంటూ ఆరోపణ

# 365 రోజులున్నా ఫలితం శూన్యం



గజోల్: అసెంబ్లీ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్‌లో 15 రోజులుపాటు ఉంటానంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రకటనపై సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో స్పందించారు. 'అమిత్ షా అన్నా, బీజేపీ అన్నా బెంగాల్ ప్రజలకు గిట్టదు. అందుకే అమిత్ షా ఇక్కడ 15 రోజులు కాదు..ఏకంగా 365 రోజులపాటు మకాం వేసినా ఎలాంటి ఫలితమూ ఉండదు'అంటూ వ్యాఖ్యానించారు. శుక్రవారం మాల్దా జిల్లా గజోల్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. మాల్దాలో సర్ దరఖాస్తుల పరిశీలనకు వెళ్లిన న్యాయాధికారులను 8 గంటలపాటు నిర్బంధంలో ఉంచిన ఘటనపై మమత స్పందిస్తూ.. బీజేపీ హైదరాబాద్ కోకిల ఈ కుట్రకు పథకం వేసిందంటూ పరోక్షంగా ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఇటీవల టీఎంసీ నుంచి వేరుపడి ఆమ్ జనతా ఉన్నయన్ పేరుతో పార్టీ పెట్టిన హుమాయూన్ కబీర్‌కు మద్దతు ప్రకటించిన ఎంఐఎం చీఫ్ ముస్లింల ఓట్లు చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన ఎంఐఎం, ఐఎస్ఎఫ్ కార్యకర్తలకు మాల్దా ఘటనలో ప్రమేయం ఉందన్నారు. ఇందులో కాంగ్రెస్ హస్తం కూడా ఉందని చెప్పారు. 'మాల్దా ఘటన బెంగాల్ పరువును మంటగలిపింది. ఈ ఘటనకు కారణం స్థానికులు కారు. వాళ్లకు ఇబ్బందులు ఉండే ఉండొచ్చు. బయటి వ్యక్తులే వారిని ఈ ఉచ్చులోకి లాగారు. హైదరాబాద్ నుంచి తమ మతానికి చెందిన కొందరిని వెంటేసుకు వచ్చిన ఒక బీజేపీ కోయిల దీని వెనుక ఉంది. పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న వారిని ఎయిర్‌పోర్టులో మా సీఐడీ బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది'అని మమత తెలిపారు. 'బెంగాల్ అంటే ఢిల్లీ మాదిరిగా కాదు. వివిధ ప్రభుత్వ సంస్థలను వాడుకుంటూ, ఓటర్లకు డబ్బు ఎరవేసి ఏదైనా చేయొచ్చని అనుకుంటే కుదరదు'అని స్పష్టం చేశారు. బీజేపీ ఓటమి ఖాయమని తనకు తెలుసునన్నారు. రాష్ట్రంలోని పోలీస్ యంత్రాంగం ఇప్పటికీ తన నియంత్రణలోనే ఉందని, ఎన్నికల కమిషన్ అధీనంలోకి వెళ్లలేదని చెప్పారు.

# తిరోగాముల పురోగమనం

మన దేశానికి గల ఘనతలు ఎన్నైనా చెప్పుకోవచ్చు; సనాతన సంప్రదాయ పరంపరను ఎంతైనా కొనియాడుకోవచ్చు. అలాగని గతవైభవ సంకీర్తనలతోనే కాలం వెళ్లబుచ్చడం ఏమాత్రం వివేకమున్న పని కాదు. వర్తమానంలో చెప్పుకోదగినది ఏదీ లేనప్పుడు; భవితవ్యం అగమ్యగోచర అయోమయంగా మారినప్పుడు బుద్ధి పనిచేయక చాలామంది తమ గత వైభవాన్ని పదే పదే చెప్పుకుంటూ తన్మయంలో మునిగిపోతుంటారు. వర్తమా నంలోని వేగాన్ని అందుకోలేక, భవితవ్యంలోని అభివృద్ధిని అంచనా వేయలేక 'గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్' అని వలపోస్తూ ఉంటారు. ఇలాంటి వారిది తిరుగులేని తిరోగమన ధోరణి. గత వైభవ స్తోత్రాలు వల్లించేవారు దాదాపు అన్ని రంగాల్లోనూ ఉంటారు కాని, పదవులకు శాశ్వతంగా దూరమైన రాజకీయ నాయకుల్లోను; తెరమరుగైపోయిన సినీ ప్రముఖుల్లోను; పాఠకులు పట్టించుకోని రచయితలు, కవులలోను; ఆధ్యాత్మిక ప్రవచన కర్తల్లోను తిరోగమనవాదులు ఎక్కువగా కనిపిస్తారు. బహిరంగ వేదికల మీద మైకులు దొరికితే వీరి వాగ్ధారకు మాత్రమే కాదు, వాగ్దాష్టీకాలకు కూడా అంతు ఉండదు. ఇటీవలి కాలంలో ఇలాంటి వాగ్దాష్టీకాల ఉదంతాలే వార్తలకెక్కుతున్నాయి; ప్రసార మాధ్యమాల కార్యక్రమాల్లో ప్రధాన చర్చాంశాలవుతున్నాయి; సామాజిక మాధ్యమాల్లో రణగొణలవు తున్నాయి. గత వైభవ గాథలను మితిమీరి ఊదరగొడుతుంటే, జనాలకు విసుగు పుడుతుంది. ఒక్కసారి చరిత్రను తరచి చూసుకుంటే, 'గతమంతా తడిసె రక్తమున/ కాకుంటే కన్నీళులతో' అని శ్రీశ్రీ ఎందుకన్నాడో ఎవరికైనా సులువుగానే బోధపడుతుంది. గతం నుంచి పాఠాలు నేర్చుకోని వర్తమానానికి భవిష్యత్తు ఉండదు. గతంతో పోల్చి చూసు కున్నప్పుడు వర్తమానం సాధించే ఎలాంటి పురోగతినైనా స్వాగతించాల్సిందే! గతంలో జరిగిన పొరపాట్లకు వర్తమానంలో జరిగే ఎలాంటి దిద్దుబాటునైనా హర్షించాల్సిందే! సమీప గతం పట్ల ఎరుక కలిగిన సామాన్య ప్రజానీకం వర్తమానంలో చోటుచేసుకునే ఎలాంటి సానుకూలతనైనా ఆమోదిస్తుంది. కాని, తిరోగాములకు వర్తమాన సానుకూలతలు ఇనుపగుగ్గిళ్లలా మింగుడుపడవు. తమ ఘనతకు ఎక్కడ భంగం వాటిల్లుతుందోననే భయంతో నోటికి పని చెబుతారు. ఏ వేదిక దొరికినా, సమయ సందర్భాలతో, ఉచితానుచితాలతో నిమిత్తం లేకుండా తమ లోలోపలి అక్కసునంతా వెళ్లగక్కుతారు. జనాభాలో తిరోగాములు ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చిన వాళ్లేమీ కాదు. పురాణకాలంలోని పురాతన రాజ్యాలలోనూ ఇలాంటి కురచబుద్ధుల



తిరోగాములు ఉండే వారు. వీళ్లు నిత్యదుఃఖితులు. ఇలాంటి వాళ్ల గురించే 'ఈర్ష్?యఘృణీ నసంతుష్టః క్రోధనో నిత్యశంకితః/ పరభాగ్యోపజీవీ చ షడతే నిత్యదుఃఖితాః' అని విదురనీతి చెబుతుంది. ఇతరుల పట్ల ఈర్ష్యపడేవారు; ఇతరులను నిష్కారణంగా అసహ్యించు కునే వారు; నిత్యం అసంతృప్తితో రగిలిపోయేవారు; ఉత్తపుణ్యానికే కోపంతో చిర్రుబుర్రు లాడేవారు; ప్రతి విషయాన్నీ అనుమానించేవారు; ఇతరుల భాగ్యంపై ఆధారపడి జీవించే పరాన్నభుక్కుల వంటివారు నిత్యం దుఃఖంతోనే కొట్టుమిట్టాడుతుంటారు. అంతటితోనే ఆగరు. తమ పరిసరాల్లోని మనుషుల సంతోషాన్ని కూడా హరించేస్తారు. సామాజిక వేదికలను అధిరోహిస్తే, యావత్ సమాజంలోని సుఖశాంతులకే భంగం కలిగిస్తారు. 'వివేక తిరోగమనే మూర్ఖత్వ పురోగమనం' అని రష్యన్ రచయిత తామెర్లాన్ కుజ్గోవ్ ఇలాంటి బాపతు తిరోగాముల గురించే వ్యాఖ్యానించాడు. సమాజానికి చేటు కలిగించే తిరోగాములను కనీసం సామాజిక వేదికలకు దూరంగా ఉంచడం మంచిది. లేకుంటే, వాళు మూర్ఖత్వ పురోగమనాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తారు. వారి కృషిని సమాజం భరించలేదు. ఇటీవలే ప్రభుత్వ బిరుదాంకితుడైన ఒక ప్రవచనకర్త ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసే మధ్యాహ్న భోజన పథకంలో పిల్లలకు పోషకాహారంగా గుడ్లు పెట్టడం మీద నోరుపారేసుకుని కలకలం రేపిన ఉదంతం ఈ కృషికి తాజా ఉదాహరణ. ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవడం పురోగామి సమాజం బాధ్యత.

